నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

శనివారం 28 జూన్ 2025 14 పేజీలు


# మోటార్ సైకిల్ దొంగతనాలకు పాల్పడిన ఆరుగురు అరెస్ట్

## - కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం ఐపీఎస్




**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ కమిషనరేట్ పరిధిలో మోటార్ సైకిల్ దొంగతనాలకు పాల్పడిన ఆరుగురు దొంగలను అరెస్ట్ చేసి, వారి నుండి మొత్తం 33 బైక్‌లను స్వాధీనం చేసుకున్నట్లు కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం ఐపీఎస్ శుక్రవారం తెలిపారు. శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సిపి మాట్లాడుతూ కరీంనగర్ టూ టౌన్ పరిధిలోని పద్మనగర్‌లో టూ టౌన్, సీసీఎస్ పోలీసులు సంయుక్తంగా శుక్రవారం ఉదయం వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా, రెండు మోటార్ సైకిళ్ళపై ట్రిపుల్ రైడింగ్ లో వెళ్తున్న ఆరుగురు వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపించారు. వారిని అదుపులోకి తీసుకుని విచారించగా, వీరు కరీంనగర్ కమీషనరేట్, సిరిసిల్ల జిల్లా పరిధిలో మొత్తం 12,27,000 రూపాయల విలువగల, 33 మోటార్ సైకిళ్లను దొంగిలించినట్లు తేలింది. ఈ దొంగతనాలకు సంబంధించి మొత్తం ఆరు పోలీస్ స్టేషన్లలో 22 కేసులు నమోదు చేసినట్లు పోలీస్ కమీషనర్ వెల్లడించారు.కరీంనగర్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ 06 కేసులలో 11 బైక్‌లు స్వాధీనం,కరీంనగర్ టూ టౌన్ పోలీస్ స్టేషన్: 08 కేసులలో 09 బైక్‌లు స్వాధీనం,కరీంనగర్ త్రీ టౌన్ పోలీస్ స్టేషన్: 01 కేసులో 01 బైక్ స్వాధీనం... కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్: 02 కేసులలో 02 బైక్‌లు స్వాధీనం...కరీంనగర్ కొత్తపల్లి పోలీస్ స్టేషన్: 03 కేసులలో 03 బైక్‌లు స్వాధీనం...రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పోలీస్ స్టేషన్: 02 కేసులలో (మిగతా 2లో)

# దసరా వరకు 'ఆర్జీ-3 డివిజన్'కు మహర్దశ

- ఓసీపీ-1లో 90 లక్షల టన్నులు.. ఓసీపీ-2లో 80 లక్షల టన్నుల బొగ్గు తీయడానికి ప్రణాళికలు
- రూ.24 కోట్లతో లద్నాపూర్- రాజాపూర్ మధ్య ఆర్&బి రోడ్డు మరలింపు
- ఓసీపీ-2 కు 88 ఎకరాలకు క్లియరెన్స్
- దసరా వరకు 'టెండర్లు' క్లియర్

**సూర్య సెంటినరీ కాలనీ**

(వివరాలు 2లో)




సూర్య దినపత్రికకు 19వ వార్షికోత్సవ శుభాకాంక్షలు




బిజెపి మండల శాఖ రామడుగు మండలం.. కరీంనగర్ జిల్లా
చొప్పదండి నియోజకవర్గం


# భైకును ఢీకొట్టిన గుర్తు తెలియని వాహనం

## - ఇద్దరు మృతి...

**సూర్య పెద్దపల్లి రూరల్**

ద్విచక్ర వాహనాన్ని గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టిన ప్రమాదంలో ఇరువురు మృతి చెందిన సంఘటన పెద్దపల్లి మండలం అప్పన్నపేట వద్ద చోటుచేసుకుంది. గోదావరిఖని పట్టణానికి చెందిన చిలుక చక్రి, సోగల శ్యామ్ హైదరాబాద్ నుండి గోదావరిఖని కి ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా అప్పన పేట వద్ద గుర్తుతెలియని వాహనం ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఇరువురు అక్కడికక్కడే మృతి చెందారు. సమాచారం అందుకున్న పెద్దపల్లి రూరల్ ఎస్సై మల్లేష్ సంఘటన స్థలాన్ని పరిశీలించారు. పోస్టుమార్టం కోసం మృతదేహాలను పెద్దపల్లి ప్రభుత్వాసుపత్రి మార్చురీ కి తరలించారు. తండ్రి సోగల రవీందర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మల్లేష్ తెలిపారు.


సూర్య దినపత్రికకు 19వ వార్షికోత్సవ శుభాకాంక్షలు




సూర్య దినపత్రికకు 19వ వార్షికోత్సవ శుభాకాంక్షలు



# దసరా వరకు ‘ఆర్జీ-3 డివిజన్’కు మహర్దశ

**- ఓసీపీ-1 లో 90 లక్షల టన్నులు.. ఓసీపీ-2 లో 80 లక్షల టన్నుల బొగ్గు తీయడానికి ప్రణాళికలు**

**- రూ.24 కోట్లతో లద్నాపూర్ - రాజాపూర్ మధ్య ఆర్&బి రోడ్డు మరలింపు**

**- ఓసీపీ-2 కు 88 ఎకరాలకు క్లియరెన్స్ - దసరా వరకు ‘టెండర్లు’ క్లియర్**

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థకు గుండెకాయలాంటి ఆర్జీ-3 డివిజన్ కు దసరా వరకు మహర్దశ పట్టనుంది. ఈ డివిజన్ లో ఓసీపీ -1, 2 ప్రాజెక్టు ఉండగా, వీటిపై సీ అండ్ ఎండి నునావత్ బలరాం నాయక్, డైరెక్టర్ లు ఎల్.వి సూర్యనారాయణ, కొప్పుల వెంకటేశ్వర్లు, డి సత్యనారాయణ రావుల ఆదేశాలతో జీఎం నరేంద్ర సుధాకర్ రావు, ప్రాజెక్టు అధికారులు జంగిలి రాజశేఖర్, చిట్టా వెంకట రమణ శర్మ లు ప్రత్యేక శ్రద్ధతో బొగ్గు ఉత్పత్తికి వివిధ రకాల ప్రణాళికలు సిద్ధం చేశారు.

**ఓసీపీ -1 లో 900 లక్షల క్యూబిక్ మీటర్ల ఓబి తీయాలి:-**

ఓసీపీ-1 జీవిత కాలం మరో 15 ఏళ్లు పెంచనున్నారు. దీని కొరకు రామగుండం కోల్ మైన్ పేరిట అనుమతులు తీసుకుంటున్నారు. పాత 10వ గని, వకీల్ పల్లి గని కింద భాగం లో 2250 లక్షల క్యూబిక్ మీటర్ల ఓబి, 525 లక్షల టన్నుల బొగ్గు నిల్వలు ఉన్నాయి. ప్రతి సంవత్సరం 150 లక్షల క్యూబిక్ మీటర్ల ఓబి, 35 లక్షల టన్నుల బొగ్గు తీయాలి. దీనికిగాను మూడు సంవత్సరాలకు ఓబి టెండర్లు పిలవ ను న్నారు. 900 లక్షల క్యూబిక్ మీటర్ల ఓబి, 90 లక్షల టన్నుల బొగ్గు తీస్తారు. దసరా వరకు టెండర్లు పూర్తి అయ్యే అవకాశం ఉంది. దీనికి ముందుగా ఆర్.సి. కోల్ మైన్ కు పబ్లిక్ హియరింగ్ ఏర్పాటు చేస్తారు.

**ఓసీపీ-2 లో 1100 లక్షల**




**క్యూబిక్ మీటర్ల ఓబి కి ప్రణాళిక:-**

ఓసీపీ-2 లో 1100 లక్షల క్యూబిక్ మీటర్ల ఓబికి ప్రణాళిక ఓసీపీ-2 కు 88 ఎకరాల భూమికి క్లియరెన్స్ వచ్చింది. మరో 10 సంవత్సరాల జీవితకాలం పెరగనుంది. 160 లక్షల టన్నుల బొగ్గు, 2వేల లక్షల క్యూబిక్ మీటర్ల ఓబి ఉంది. 4 సంవత్సరాల కాలానికి టెండర్లు పిలవనున్నారు. 1100 లక్షల క్యూబిక్ మీటర్ల ఓబి, 80 లక్షల టన్నుల బొగ్గు తీయాలని నిర్ణయించారు.

**లద్నాపూర్-రాజాపూర్ మధ్య ఆర్-బి రోడ్డు మరలింపుకు రూ.24 కోట్లు:-**

పెద్దపల్లి- మంథని ప్రధాన రహదారిలోని లద్నాపూర్-రాజాపూర్ మధ్య ఆర్-బి రోడ్డు మరలింపు కు యజమాన్యం రూ.24 కోట్లు కేటాయించింది. లద్నాపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయం నుండి-రాజాపూర్ సీ-5 కాంట్రాక్టర్ రోడ్డు వరకు 1.2 కిలోమీటర్ల దూరం తో రోడ్డును మరలించనున్నారు. ఇందులో 800 మీటర్ల రోడ్డు పర్మినెంట్ గా ఉంటుంది. రాబోయే కాలంలో రాజాపూర్ నుండి నేషనల్ గ్రీన్ హైవే రోడ్డు కింద నుంచి రోడ్డును మరలించినప్పుడు, 800 మీటర్ల రోడ్డును తొలగించనున్నారు.

**జీఎం కష్టార్జితానికి ఫలితం:-**

ఆర్జీ-3 జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకర రావు కష్టార్జితానికి త్వరలో ఫలితం దక్కబోతుంది. 17.6.2023 న ఆయన అర్జీ-3 జీఎంగా బాధ్యతలు స్వీకరించారు. అప్పటినుండి భూసేకరణకు పట్టువీడని విక్రమార్కుడు లాగా... ప్రతినిత్యం ఒక సాహసం లాగా భూసేకరణ పై దృష్టి సారించారు. రెండు సంవత్సరాలుగా ఆయన కృషి ఫలితంగా ఈ డివిజన్ బొగ్గు ఉత్పత్తి ఒక కొలిక్కి వచ్చింది. ఈయన డిసెంబర్ 31వ తేదీన పదవీ విరమణ పొందనున్నారు. ఈ సందర్భంగా ఆయన సూర్య రిపోర్టర్‌తో మాట్లాడుతూ త్వరలోనే ఈ డివిజన్ కు మహర్దశ పట్టనుందని అన్నారు. మంత్రి శ్రీధర్ బాబు, సీ అండ్ ఎండీ నునావత్ బలరాం, డైరెక్టర్ లు ఎల్.వి సూర్యనారాయణ, కొప్పుల వెంకటేశ్వర్లు, డి. సత్యనారాయణ రావుల స్ఫూర్తితో, ప్రభుత్వ రెవెన్యూ,భూసేకరణ అధికారుల, తోటి ఉద్యోగుల అధికారుల, రాజకీయ నాయకుల, యూనియన్ నాయకుల, పాత్రికేయుల, భూ నిర్వాసితుల సహకారంతో తన వంతుగా ఈ ప్రయత్నంలో విజయం సాధించానని తెలిపారు.

# ఎన్నికలపై హైకోర్టు తీర్పు కాంగ్రెస్ ప్రభుత్వానికి శరాఘాతం

**- బిజెపి మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామక్రిష్ణారెడ్డి**

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

తెలంగాణా రాష్ట్రంలో సర్పంచ్, ఎంపిటీసి, జడ్పిటీసి, స్థానిక ఎన్నికలు నిర్వహించడానికి కాంగ్రెస్ ప్రభుత్వం భయపడుతోందని, ఎన్నికలకు ముందే ఓటమి ఖరారు కావడంతో వెనకాముందాడుతోందని బిజెపి పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే, జాతీయ కౌన్సిల్ సభ్యులు గుజ్జుల రామక్రిష్ణారెడ్డి ఎద్దేవా చేశారు. శుక్రవారం ఆయన క్యాంపు కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం చేపట్టారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గుజ్జుల మాట్లాడుతూ, 30రోజుల్లో బిసి రిజర్వేషన్ల ప్రక్రియ పూర్తిచేసి, మూడునెల లోపు ఎన్నికలు నిర్వహించాలని తెలంగాణా హైకోర్టు సంచలన తీర్పునివ్వడం కాంగ్రెస్ ప్రభుత్వానికి శరాఘాతమని అభిప్రాయపడ్డారు. ఆరు గ్యారెంటీలు, 420 హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెసు వాటి అమలులో ఘోరంగా విఫలం అయ్యిందని, దీంతో ఆ పార్టీపై ప్రజల్లో



విశ్వాసం సన్నగిల్లిందన్నారు. అందుకే ఎన్నికల నిర్వహణ జరపడంలేదని ఆరోపించారు. సెంటిమెంటు పేరుతో రాష్ట్రాన్ని దోచుకున్న బిఆర్ఎస్ పార్టీకి ఓట్లు అడిగే అర్హతలేదని, బిఆర్ఎస్ పార్టీ ఒకటుందనే విషయం ప్రజలకు కనీసం గుర్తులేదని చమత్కరించారు. హైకోర్టు తీర్పుతో ఎన్నికల నిర్వహణ తప్పదని తెలిపోయిందని దీంతో హడావుడిగా 15ఎకరాలలోపు రైతులందరికీ రైతుబంధు ప్రకటించారని గుజ్జుల అన్నారు. ఇప్పటికే కాంగ్రెస్ నాయకులు గ్రామాల్లో తిరగడానికి జంకుతున్నారని, ప్రజలకు చెప్పేదేమి లేక, ప్రభుత్వం చేసేదేమి లేకపోవడంతో కాంగ్రెస్ పార్టీ రాజీనామాలు చేస్తున్నారని విమర్శించారు. బిల్లులు సకాలంలో రాక కాంట్రాక్టరులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని, సర్పంచ్ ఎన్నికలు పెడితేనే గ్రామపంచాయతిలకు నిధులిస్తామని కేంద్ర ప్రభుత్వం స్పష్టంగా తెలిపినప్పటికీ ఎన్నికలు పెట్టకపోవడం కాంగ్రెస్ పార్టీ పనికిమాలిన రాజకీయలకు నిదర్శనమన్నారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి అశోక్ రావు, నాయకులు పల్లె సదానందం, పర్శ సమ్మయ్య, వెల్లంపల్లి శ్రీనివాసరావు, అక్కెపల్లి క్రాంతికుమార్, బెజ్జంకి దిలీప్ కుమార్, జంగ చక్రధరరెడ్డి, చాతరాజు రమేష్, మౌఠం నర్సింగం, భూషనవేని శ్రీనివాస్, శిలివేరి ఓదెలు, నిర్మల, కొమిరిశెట్టి రమేష్, తూడి రవీందర్, గర్రెపల్లి నారాయణస్వామి, మొలుగూరి రాజవీరు, మోర మనోహర్, రేవెల్లి సందీప్, సమ్మి రెడ్డి, మేరుగు రవీందర్, చాతరాజు నరేష్, కుక్క వంశీక్రిష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు జీవిత అంకితం చేసిన గొప్ప వ్యక్తి బొజ్జ తారకం..

**- ఘనంగా బొజ్జ తారకం జయంతి వేడుకలు.**

**- జాతీయ మాలల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు దోసల చంద్రం**

**సూర్య గంభీరావుపేట**



సామాజిక న్యాయం కోసం నిరుపేదలకు కోసం జీవితాన్ని అంకితం చేసిన గొప్ప నాయకుడు న్యాయవాది బొజ్జ తారకం అని జాతీయ మాలల ఐక్యవేదిక రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు దోసల చంద్రం అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని దోసల గూడెం జై భీమ్ చౌరస్తా వద్ద బొజ్జ తారకం చిత్రపటానికి పూలమాలలు వేసి,కేక్ కట్ చేసి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, నిరుపేదలకు న్యాయం కోసమే కాకుండా సుప్రీంకోర్టు హైకోర్టు న్యాయవాదిగా పనిచేసే న్యాయవ్యవస్థలో నిరుపేదలకు న్యాయం కోసం పోరాడిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. బడుగు బలహీన వర్గాలకు అండగా నిలిచి న్యాయం కోసం ఎన్నో పోరాటాలు చేశాడని అన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ మాలల ఐక్యవేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిట్ల శివ శ్రీనివాస్ కుమార్ నాయకులు రెడ్డి మల్ల రాజనర్సు దోసల విజయ్ కుమార్ దోసల ఉపేంద్ర తోడేటి సుదర్శన్ ఏడ పోయిన ప్రభాకర్ బాలయ్య రాజనర్సు రామచంద్రం రఘు శంకర్ అభిలాష్ జీవన్ చంద్రం గోపాల్ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## మోటార్ సైకిల్ దొంగతనాలకు పాల్పడిన ఆరుగురు అరెస్ట్

**(మొదటి పేజి తరువాయి)**

02 బైక్‌లు స్వాధీనం... సరైన వివరాలు లేని : 05 బైక్‌లు స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన వారిలో మహబూబ్‌నగర్ జిల్లా, వెంకిచర్ల నివాసి పంతుల నవీన్ (24) ,కరీంనగర్ జిల్లా, గన్నేరువరం, చొక్కారావుపల్లె నివాసి పెంటి బాలు (24) ,సిరిసిల్ల జిల్లా, చందుర్తి, మల్యాల నివాసి పెద్ది నాగరాజు (29),ముత్తారం మంథని మండలం, కేశినపల్లి గ్రామ నివాసి చిందం సాయి ప్రసాద్ (24),కరీంనగర్ జిల్లా, గంగాధర మండలం, లింగంపల్లి గ్రామ నివాసి తోట మధు (28),సిరిసిల్ల జిల్లా, ఇల్లంతకుంట నివాసి కుంబాల సురేష్ (35) నిందితులుగా ఉన్నారు. ఈ అరెస్టులతో మోటార్ సైకిల్ దొంగతనాలకు అడ్డుకట్ట పడిందని, ప్రజలు తమ వాహనాల భద్రత పట్ల అప్రమత్తంగా ఉండాలని పోలీస్ కమీషనర్ సూచించారు. ఈ నిందితులను పట్టుకుని, దొంగిలించబడిన 33 బైకులు స్వాధీనం చేయడంలో కృషి చేసిన టౌన్ ఏసీపీ వెంకటస్వామి , టూ టౌన్ ఇన్స్పెక్టర్ సృజన్ రెడ్డి , సీసీఎస్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, కోటేశ్వర్ వన్ టౌన్, జాన్ రెడ్డి త్రీ టౌన్, ఇతర సిబ్బందిని పోలీసు కమీషనర్ రివార్డు అందజేసి ప్రత్యేకంగా అభినందించారు.

## శుక్రవారం సభలో పాల్గొన్న జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి

**సూర్య కరీంనగర్**



కరీంనగర్ రూరల్ మండలం ఎలా బోతారం గ్రామంలో జరిగిన శుక్రవారం సభకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకట రమణ ,అదనపు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సుధా, పిఓఎంసి హెచ్ డాక్టర్ సన జావేరియాతో కలిసి పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా చామనపల్లి వైద్యాధికారి డాక్టర్ మనోహర్, టీం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆరోగ్య మహిళ క్లినిక్ ను సందర్శించి రికార్డులను పరిశీలించారు. అక్కడకు వచ్చిన మహిళలతో మాట్లాడుతూ ఆరోగ్య మహిళా క్లినిక్ ను అందరూ మహిళలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అధిక రక్తపోటు, షుగర్ వ్యాధి నిర్ధారణ అయిన వారు ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఉచితంగా ఇస్తున్న మందులను వాడుకోవాలని అన్నారు. అక్కడే స్కూల్ ప్రాంగణంలో ఒక మొక్కను నాటారు. ఈ కార్యక్రమంలో అదనపు జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ సుధా, పిఓ ఎంసిహెచ్ డాక్టర్ సన జవేరియా, జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, చామనపల్లి వైద్యాధికారి డాక్టర్ మనోహర్, , సిడిపిఓ సబిత, వారి సిబ్బంది,జిల్లా అధికారులు, చామనపల్లి ప్రాథమిక ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

## నిర్మాణంలో ఉన్న ఆర్ఓబి వద్ద విరిగిన క్లస్టర్..

**- రైళ్ల రాకపోకలకు అంతరాయం..**

**- పలు స్టేషన్లలో నిలిచిపోయిన రైళ్లు**

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**





పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని కూనారం వద్ద నిర్మిస్తున్న రైల్వే ఫ్లై ఓవర్ బ్రిడ్జి ఇనుప క్లస్టర్ విరిగిపోవడంతో కాజీపేట బల్లార్షా మధ్య నడిచే పలు రైళ్లు శుక్రవారం ఉదయం నుండి ఎక్కడికక్కడే నిలిచిపోయాయి. పెద్దపల్లి కూనారం ఆర్ఓబి నిర్మాణంలో భాగంగా బ్రిడ్జికి సపోర్ట్ గా పెట్టిన ఇనుప క్లస్టర్ విరిగి కిందకు కుంగడంతో అధికారులు వెంటనే అప్రమత్తమయ్యారు. ఆ మార్గంలో నడిచే రైళ్లను నిలిపివేసి మరమ్మత్తులను చేపట్టారు. ఒకవేళ క్లస్టర్ పూర్తిగా విరిగితే రైల్వే ట్రాక్ పై పడి పెను ప్రమాదం జరిగి ఉండేది. విరిగిన క్లస్టర్ మరమ్మత్తులు అయ్యేవరకు రైళ్ల రాకపోకలను నిలిపి వేసే పరిస్థితి నెలకొనడంతో మంచిర్యాల, రామగుండం, రాఘవాపూర్, పెద్దపల్లి, కొలనూరు, జమ్మికుంట స్టేషన్లో రైళ్లను నిలిపివేయడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొన్నారు. క్లస్టర్ విరిగిన కారణంగా 15 ప్యాసింజర్, గూడ్స్ రైళ్లను రద్దు చేసినట్లు దక్షిణ మధ్య రైల్వే అధికారులు తెలిపారు. దీంతో ప్రత్యామ్నాయం మార్గాల ద్వారా ప్రయాణికులు గమ్యస్థానాలు చేరేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతూ అసహనం వ్యక్తం చేశారు. రాత్రి వరకు మరమత్తులను పూర్తిచేసి రైళ్ల రాకపోకలను పునరుద్ధరిస్తామని రైల్వే అధికారులు తెలిపారు.



నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
రాజన్నసిరిసిల్ల
శనివారం 28 జూన్ 2025


# సైబర్ నిందుతుల అరెస్ట్, రిమాండ్

- సుమారుగా 7,00,000/- రూపాయలు పెట్టుబడి పెట్టి మోసపోయిన బాధితుడు
- ఇద్దరు నిందితులను రాజస్థాన్‌లోని జైపూర్‌లో అరెస్ట్ చేసిన పోలీసులు
- వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే, ఐపీఎస్

**సూర్య చందుర్తి**

ఉత్తరప్రదేశ్ రాష్ట్రంనికి చెందిన కపిల్ శర్మ, పంకజి కౌశిక్ అనే ఇద్దరు వ్యక్తులు స్ట్రాయిన్ కం వెబ్ అప్లికేషన్ లింకు వాట్సప్‌కి పంపుతూ తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు అంటూ మోసాలకు పాల్పడుతున్నరు. అందులో బాగంగా చందుర్తి మండలం దేవుని తండా గ్రామానికి చెందిన గుగులోతు రమేష్ తండ్రి జలపతి అనే వ్యక్తి సాఫ్ట్ వేర్ ఉద్యోగం చేస్తు ప్రస్తుతం వర్క్ ఫ్రం హెూమ్ చేస్తూ ఊర్లోనే ఉంటూ తేదీ 8-12- 2024 రోజున తన మొబైల్‌కి ఆన్లైన్ ట్రేడింగ్‌లో ఇన్వెస్ట్ చేస్తే ఎక్కువ డబ్బులు వస్తాయని చెప్పి వెబ్ అప్లికేషన్ లింకు పంపగా రమేష్ మొదటగా 2500 ఇన్వెస్ట్మెంట్ చేసి మరునాడు వెబ్సైట్లో చూడగా తను ఇన్వెస్ట్



చేసిందంటే ఎక్కువ డబ్బులు కనిపించడంతో ఇది నిజమే అనుకోని విడతల వారిగా 7,32,000/- రూపాయలు ఇన్వెస్ట్మెంట్ చేయగా రెండు రోజుల తర్వాత అమౌంట్ విత్ డ్రా చేయడానికి ప్రయత్నించగా విత్ డ్రా కావడం లేదని మరొక రెండు మూడు రోజుల తర్వాత సైట్ మొత్తం క్లోజ్ కాగా రమేష్ వెంటనె నేను మోసపోయిన అని గ్రహించి చందుర్తి పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేయగా చందుర్తి ఎస్ఐ రమేష్ కేసు నమోదు చేసి విచారణలో భాగంగా చందుర్తి సి.ఐ వెంకటేశ్వర్లు కేసు దర్యాప్తు చేయగా జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే ఆదేశాల మేరకు చందుర్తి సి.ఐ వెంకటేశ్వర్లు,సైబర్ క్రైం ఎస్.ఐ జునైద్, గంగారం హెడ్ కానిస్టేబుల్, సైబర్ క్రైమ్ కానిస్టేబుల్ మహేష్‌లు సాంకేతికత ఆధారంగా రాజస్థాన్ లోని జైపూర్ నందు నింధితులను అరెస్ట్ చేసి ఈ రోజు రిమాండ్‌కి తరలించడం జరిగిదని ఎస్పీ తెలిపారు. నిందుతులను చాకచక్యంగా వ్యవహరించి సాంకేతికత ఆధారంగా రాజస్థాన్ లోని జైపూర్‌లో అరెస్ట్ చేసిన స్పెషల్ టీం చందుర్తి సి.ఐ వెంకటేశ్వర్లు, సైబర్ క్రైమ్ ఎస్.ఐ జునైద్, సిబ్బంది గంగారాం, మహేష్‌లను ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

# గర్భస్థ లింగ నిర్ధారణ పరీక్షలు చట్టరీత్యా నేరం

**- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రజిత**

**సూర్య రాజన్న సిరిసిల్ల**

గర్భిణులకు స్కానింగ్ చేసి ముందుగానే లింగ నిర్ధారణ పరీక్షలు చేయడం చట్టరీత్యా నేరమని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రజిత అన్నారు. డాక్టర్ రజిత అధ్యక్షతన పిసిపిఎన్డిటి అడ్వైజరీ కమిటీ సమావేశం శుక్రవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మాట్లాడుతూ గర్భస్థ పూర్వ పిండ, గర్భస్థ లింగ నిర్ధారణ పరీక్షలు చేయకూడదని జిల్లాలోని ఆసుపత్రులు, ప్రైవేటు స్కానింగ్ సెంటర్ల యజమానులను ఆదేశిం చారు. గర్భస్రావాలు, బ్రూణ హత్యలు నివారిం చాలని, గర్భస్థ శిశువులను కాపాడవలసిన బాధ్యత అందరిపై ఉందని



వెల్లడించారు. పిసిపిఎన్‌డిటి యాక్ట్ 1994-1996 రూల్స్ ప్రకారం నిబంధనలకు విరుద్ధంగా నడిపే స్కానింగ్ సెంటర్లను సీజ్ చేయడంతో పాటు, 50 వేల రూపాయల జనమాన, మూడు సంవత్స రాలు జైలు శిక్ష పడే అవకాశం ఉందని ఆమె హెచ్చరించారు. స్కానింగ్ సెంటర్ల నిర్వాహకులు ప్రతి గర్భిణీ స్త్రీ స్కానింగ్ వివరాలు ఫామ్ ఎఫ్ లో పొందుపరుస్తూ, వారి యొక్క వివరాలు రెండు సంవత్సరాల వరకు స్కానింగ్ సెంటర్ హార్డ్ డిస్క్‌లో నిల్వ ఉంచాలని అన్నారు. ఈ సందర్భంగా లింగనిర్ధారణ పరీక్షలపై ఫిర్యా దులు ఉంటే పిసిపిఎన్‌డిటి టోల్ ఫ్రీ ఫోన్ నెంబర్ 9440054641కు సమాచారం అందిం చాలని, సంబంధిత స్కానింగ్ సెంటర్‌లపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని ఆమె వివరిం చారు. ఈ కార్యక్రమంలో పిసిపిఎన్‌డిటి ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ అంజలి ఆల్ఫ్రెడ్,డాక్టర్ అనిత,డిపిఆర్ఓ శ్రీధర్,డాక్టర డాక్టర్ అనిత, ఎన్జీవో ప్రెసిడెంట్ చింతూజు భాస్కర్, లీగల్ అడ్వైజర్ శాంతి ప్రకాష్ శుక్ల, ఝాన్సీ లక్ష్మి, రామాంజుమ్మా, డిప్యూటీ డీఎం హెచ్వో రాజకుమార్,హెచ్ ఇ బాలయ్య, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# క్షయ వ్యాధిని నిర్మూలించెందుకే ప్రత్యేక వైద్య శిబిరాలు

**- పల్లే దావఖాన వైద్యాధికారి కట్ట రమేష్**

**సూర్య. ఇల్లంతకుంట**

గ్రామాల్లో క్షయ వ్యాధిని నిర్మూలించేందుకే ప్రత్యేక వైద్య శిబిరాలను ప్రభుత్వం ఏర్పాటు చేసిందని ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్, పల్లే దావఖాన వైద్యాధికారి కట్ట రమేష్ అన్నారు. శుక్రవారం ప్రధాన మంత్రి టీబీ ముక్తా భారత్ అభియాన్ పోగ్రాం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని గాలిపల్లి ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్/పల్లె దవాఖాన ఆధ్వర్యంలో గాలిపల్లి గ్రామ ప్రజల కొరకు గాలిపల్లి గ్రామ పంచాయతీ ఆవరణలో క్షయ వ్యాధి నిర్మూలన, సమగ్ర వ్యాధి నిర్ధారణ పరీక్షలు, బి పి, షుగర్, రక్త హీనత, సుఖవ్యాధులు, హెచ్ఐవి, పరీక్షలు నిర్వహించారు.శిభిరం ద్వారా అవగాహన కల్పించారు.96మందికి పైగా టీబి స్క్రీనింగ్,అందులో 22 మంది అనుమానితుల నుంచి స్ఫుటం శాంపిల్స్ సేకరించి ల్యాబ్‌కు



పంపడం జరిగింది. అలాగే 15 మంది లక్షణాలు ఉన్న వాళ్లని ఎక్స్‌రే గురించి సిరిసిల్ల జనరల్ హాస్పిటల్/ మెడికల్ కళాశాలకి తీసుకెళ్లడం జరిగింది. ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ కట్ట రమేష్ మాట్లాడుతూ బీపీ, షుగర్, క్యాన్సర్, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారు అలాగే పొగ త్రాగే వారు ఎక్కువగా క్షయ వ్యాధికి గురయ్యే అవకాశాలు అధికంగా ఉన్నాయన్నారు. క్షయ వ్యాధి లక్షణాలు రెండు వారాలకు మించి దగ్గు,జ్వరం,ఆకలి లేకపోవడం,రాత్రి చెమటలు పట్టడం,బరువు తగ్గడం, కఫంలో రక్తం రావడము ఉన్న వారు తేమడ పరీక్ష చేయించుకోవాల్సిందిగా సూచించారు క్షయ వ్యాధి నిర్ధారణ అయిన వారికి ఆరు నెలల పాటు ఉచితంగా పరీక్షలు, మందులు ఇస్తామన్నారు అలాగే నిక్షయా పోషణ ద్వారా వ్యాధిగ్రస్తులకు నెలకు 1000 పౌష్టికాహారం కొరకు ఇవ్వడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ టీబీ ల్యాబ్ సూపర్వైజర్ నాగరాజు, హెచ్ ఈ వో వెంకట రమణ, సూపర్వైజర్ జవహర్, శోభా రాణి, ఏ ఎన్ ఎమ్ కవిత, ఐసిటిసి ల్యాబ్ టెక్నిషియన్ ప్రకాష్,ఏఎన్ఎం కవిత, ఆశాలు,అనిత, భారతి,లక్ష్మి, సరిత,ఎస్.లక్ష్మి, అనిత, వైద్య సిబ్బంది, గ్రామస్తులు, పాల్గొన్నారు.

## రుద్రంగి ఎస్ఐగా బి. శ్రీనివాస్ బాధ్యతలు స్వీకరణ

**సూర్య రుద్రంగి**




రుద్రంగి మండల ఎస్ఐగా బి.శ్రీనివాస్ శుక్రవారం పోలీస్ స్టేషన్‌లో బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ విధులు నిర్వహించిన ఇంచార్జ్ ఎస్ఐ మోతిరాం వేములవాడ టౌన్‌కు బదిలీ కాగా వేములవాడ టౌన్‌లో ప్రొబిషనరీ ఎస్ఐగా విధులు నిర్వహించిన బి. శ్రీనివాస్ శుక్రవారం రుద్రంగిలో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్ఐ శ్రీనివాస్ మాట్లాడుతూ మండలంలో శాంతి భద్రతల పరిరక్షణ, సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. మండలంలో శాంతి భద్రతల పరిరక్షణ మండల ప్రజలు సహకరించాలని కోరారు.

## పాఠ్యపుస్తకాలు అమ్ముతున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

**- కంచర్ల రవి గౌడ్**

**సూర్య సిరిసిల్ల టౌన్**



ప్రైవేట్ పాఠశాలలో పాఠ్య పుస్తకాలను,అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేటు విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలంటూ రాజన్న సిరిసిల్ల జిల్లా డి ఈఓకు బిఆర్ఎస్ నాయకులు కంచర్ల రవి గౌడ్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలలో అధిక ఫీజులు, పాఠ్యపుస్తకాలను పాఠశాల ఆవరణలోనే ఎమ్మార్పీ రేట్ల కన్నా అధికంగా వసూలు చేస్తున్నారని దీని కారణంగా మధ్యతరగతి కుటుంబాలకు భారంగా మారుతుందని అన్నారు.పాఠశాలలో ఫీజు బోర్డును ఏర్పాటు చేయాలని, పాఠ్యపుస్తకాలను అమ్ముతున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో నాయకులు వడ్లూరి సాయి కిరణ్,షేక్ అప్రోచ్,కోడం వెంకటేష్,ఎండి అజ్జు,తిరుమలే,రాకేష్ మొగిలి,రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బీసీ నాయకుడి జన్మదిన వేడుకలు

**సూర్య చందుర్తి**



చందుర్తి మండల బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లా జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధికార ప్రతినిధి కోరుట్ల రమేష్ జన్మదిన వేడుకలను శుక్రవారం రోజునఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా రమేష్ కేక్ కట్ చేసి స్విట్లు పంపిణి చేసారు ఈ కార్యక్రమంలో చందుర్తి మండల బీసీ సంక్షేమ సంఘ నాయకులు తిప్పని శ్రీనివాస్, సతీష్‌లు మాట్లాడుతూ రాజన్న సిరిసిల్ల జిల్లా బీసీల ఐక్యతకు బీసీలను ఒకదాటిపైకి తేవడానికి కృషి చేస్తూ బీసీల బలోపేతంకాయి రమేషు మరింత ముందుకు సాగి మరెన్నో పదవులు చేపట్టాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అలాగే మండల నాయకులు పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న పీడీఎస్ బియ్యం పట్టివేత

**సూర్య గంభీరావుపేట**



ప్రభుత్వం పేదలకు పంపిణీ చేస్తున్న రేషన్ బియ్యాన్ని కొందరు అక్రమంగా ప్రజల వద్ద నుండి తక్కువ ధరకు కొనుగోలు చేసి ఎక్కువ ధరకు రైస్ మిల్లులో అమ్ముతున్న ఇద్దరు వ్యక్తులను పోలీసులు పట్టుకొని, 5 క్వింటాళ్ల పిడిఎస్ రైస్ ను స్వాధీనం చేసుకున్నారు. కామారెడ్డి జిల్లా భవానిపేట గ్రామానికి చెందిన భూక్య నరేందర్ బానోతు మోహన్ లు గంభీరావుపేట మండలంలోని ఆయా గ్రామాల్లో తిరుగుతూ ప్రజల వద్ద నుండి ద్విచక్ర వాహనంపై పిడిఎస్ రైసును తక్కువ ధరకు కొనుగోలు చేసి సంచుల్లో తీసుకొని కామారెడ్డి జిల్లాలోని రైసుమిల్లులకు తరలిస్తుండగా శుక్రవారం ముస్తఫా నగర్ శివారులో ఏఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి, పోలీస్ కానిస్టేబులులు శ్రీను, కరీంలు వారిని పట్టుకొని రెండు ద్విచక్ర వాహనాలు, ఐదు క్వింటాళ్ల పిడిఎస్ రైస్‌ను స్వాధీనం చేసుకొని ఇద్దరిపై కేసు నమోదు చేసి, రిమాండ్‌కు తరలించామని ఎస్సై రమాకాంత్ తెలిపారు.



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

జగిత్యాల

శనివారం 28 జూన్ 2025



# స్వలాభాల కోసమే పార్టీ మారారు...

**- అభివృద్ధి కోసం కాదు - కాంగ్రెస్ పార్టీకి ఎవరి సలహాలు అవసరం లేదు**

**- మౌలిక సదుపాయాలు లేకుండా డబులు బెడ్ రూం ఇండ్లు ఎలా కేటాయించారు**

**- మాజీ మంత్రి జీవన్ రెడ్డి ఘాటు వ్యాఖ్యలు**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

స్వలాభాల కోసమే పార్టీ మారారు తప్ప అభివృద్ధి కోసం కాదు అని మాజీ మంత్రి జీవన్ రెడ్డి మరోసారి ఘాటు వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం జగిత్యాల పట్టణంలోని దేవిశ్రీ గార్డెన్‌లో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సంస్థాగత బలోపేతం, స్థానిక సంస్థల ఎన్నికల సమాయుత్త సమావేశంలో ముఖ్య అతిథులుగా ఇన్చార్జులు పీసీసీ ప్రధాన కార్యదర్శి కత్తి వెంకట స్వామి, అంజన్ కుమార్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూ జగిత్యాల నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ చాలా బలంగా ఉంది అన్నారు. రాబోయే స్థానిక సంస్థాలలో జగిత్యాల నియోజక వర్గంలోని 5 మండలాలతో పాటు 2 మున్సిపాలిటీలలో కాంగ్రెస్ జెండా ఎగరవేస్తాం అన్నారు. రాష్ట్రంలో జగిత్యాల స్థానిక సంస్థలలో ఎన్నికలలో గెలుపులో ముందు ఉంటుంది అన్నారు. డబుల్ బెడ్రూం 4,000 ఇండ్లకు అసలు శ్రీకారం చుట్టింది జీవన్ రెడ్డి అన్నారు. జగిత్యాల పట్టణంలో ప్రతి పేదవాడిని ఒక ఇంటి వాడిని



చేయాలని లక్ష్యంతో 120 ఎకరాల స్థలాన్ని సేకరించి 80 ఎకరాల ప్రభుత్వ భూమిని కలుపుకొని 200 ఎకరాల భూమిని సేకరించి 4,000 మందికి 100 గజాలలో స్వంత ఇంటి నిర్మాణానికి స్థలం కేటాయించడం జరిగింది అని తెలిపారు. అదృష్టం బాగాలేదు ఓటమి చెందాను కానీ తదుపరి ఆ ఇండ్లను పూర్తి చేస్తే ఎక్కడ జీవన్ రెడ్డికి పేరు వస్తుందో అని వాటిని పక్కన పెట్టారు అని విమర్శించారు. అనంతరం డబుల్ బెడ్రూం అని శ్రీకారం చుట్టారు కానీ వాటికి మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయలేదు, నిర్మాణం పూర్తి కాకముందే మౌలిక సదుపాయాలు లేకుండానే ఇండ్లు ఎలా కేటాయించారు అని ప్రశ్నించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత డబల్ బెడ్రూంలలో మౌలిక సదుపాయాలకు నిధులు కేటాయించడం జరిగింది అన్నారు. రాష్ట్రంలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం బలంగా ఉంది కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కదిలించే సత్తా ఎవరికి లేదు అన్నారు. కాంగ్రెస్ పార్టీకి, రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి ఎవరి సలహాలు అవసరం లేదు అన్నారు. అసలు తెలంగాణలో మళ్ళీ కాంగ్రెస్ ప్రభుత్వం వస్తుంద అని అందరు అనుకున్నారు కానీ రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర మొదలు పెట్టి కర్ణాటక రాష్ట్రంతో పాటు తెలంగాణ రాష్ట్రం లో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకువచ్చిన ఘనత రాహుల్ గాంధీది అన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు రాహుల్ గాంధీ ఆలోచన విధానంతో పని చేస్తారు పార్టీ బలోపేతానికి కృషి చేస్తారు అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొత్త మోహన్, బండ శంకర్, మసర్తి రమేష్, గాజేంగి నందయ్య, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీ వల్లభ చారిటబుల్ ట్రస్ట్ ప్రారంభోత్సవం

**- ట్రస్ట్ ద్వారా నిర్వహించే సేవలను ప్రజలు వినియోగించుకోవాలి**

**- వ్యవస్థాపకులు చెరుకుపల్లి రాజేష్ బాబు**

**సూర్య కోరుట్ల రూరల్**

శ్రీ వల్లభ చారిటబుల్ ట్రస్ట్ రాష్ట్ర అధ్యక్షుడి భోగ రవికుమార్ ఆధ్వర్యంలో శ్రీ వల్లభ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు అధ్యక్షులు చెరుకుపల్లి రాజేష్ బాబు కోరుట్లలో ఆదర్శ నగర్ ఎమ్మార్వో ఆఫీస్ ఎదురు భవనంలో చారిటబుల్ ట్రస్ట్ పూజా కార్యక్రమాలతో ప్రారంభం నిర్వహించారు. అనంతరం హెూమియోపతి, ఇన్ఫర్మేషన్ వైద్యులు పలువురికి వైద్య పరీక్షలు నిర్వహించి వారికి కావాల్సిన మందులను ఉచితంగా అందజేశారు. ప్రతి శుక్రవారం రోజు హెూమియోపతి డాక్టర్ సాంబార్ అశోక్ ఉదయం తొమ్మిది గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట గంట వరకు వైద్య పరీక్షలు నిర్వహించబడతాయని నిర్వాహకులు తెలిపారు. ప్రతి సోమవారము రోజు ఆయుర్వేద డాక్టర్ బద్దం రాజేందర్ ఉదయం తొమ్మిది గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట గంట వరకు వైద్య పరీక్షలు నిర్వహిస్తారని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసు



కోవాలని, శ్రీ వల్లభాచారి ట్రబుల్ ట్రస్ట్ గురించి జిల్లా అంతట ప్రజలకు అవగాహన కల్పించాలని నిర్వాహకులు తెలిపారు. అలాగే అష్టలక్ష్మి దేవాలయంలోన పూజలు చేశారు.శ్రీ వెంకటేశ్వర ఆలయం, శ్రీ సీత రామాలయం, శ్రీ గుండు వెంకటేశ్వర స్వామి, గుళ్ళల్లో పూజలు అందరూ ట్రస్టు సభ్యులు చేశారు, ప్రజలకు ఏ సమస్యలు ఉన్నా చారిటబుల్ ట్రస్ట్ వారిని సంప్రదించగలరని అన్నారు అనంతరం లక్ష్మీ నరసింహ యోగేశ్వర ఆశ్రమంలో శ్రీ వల్లభ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు చెరుకుపల్లి రాజేష్ బాబు, రాష్ట్ర అధ్యక్షులు భోగ రవికుమార్, ట్రస్ట్ సభ్యులు చేతుల మీదుగా చీరల పంపిణీ చేశారు. ఇందులో పాల్గొన్న వారు జగిత్యాల జిల్లా అధ్యక్షుడు ముక్కా దామోదర్, ఉపాధ్యక్షులు సంపేట మల్లయ్య, కార్యదర్శి తుమ్మనపల్లి మహేష్, నియోజకవర్గ ఇన్చార్జి అడువాల ప్రభాకర్, అడువాలా స్వరూప, నియోజకవర్గ అధికార ప్రతినిధి ఆడెపు నరేష్, కార్యక్రమంలో ముందుండి నడిపిస్తున్నటువంటి డాక్టర్ ఎలక్ట్రానిక్ హెూమియోపతి సాంబార్ అశోక్, ఆయుర్వేదం డాక్టర్ బాదం రాజేందర్, తోటరాజు, ఎగుర్ల భాగ్యలక్ష్మి, సాంబార్ మహేష్, సాంబార్ సంతోష, ఎడెల్లి రాజారాం, చదుల రామన్న, గోడికే మనోహర్, అడ్డగట్ల వెంకటేశం, చందా నాగేంధర్, అల్లే రవి, గోడికె రాధా కిషన్, గోనే శ్రీహరి సచిన్ టైలర్, రాచనారపు వెంకట కృష్ణయ్య, కైరం కొండ రాజా గంగాధర్, నల్ల శంకర్, చిలువేరి నరసయ్య, జడల సమ్మయ్య, చిదురాల రాము, గుండేటి లక్ష్మీరాజం తదితరులు పాల్గొన్నారు.

## మహాలక్ష్మి- తాతమ్మ గ్రామ దేవతలకు మెక్కులుచెల్లించిన అభివృద్ధి కమిటీ

**సూర్య ఇబ్రహీంపట్నం**

జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని వేములకుర్తి గ్రామ అభివృద్ధి కమిటీ 16 కుల సంఘాల సభ్యుల అధ్వార్యంలో శుక్రవారం మహాలక్ష్మి, తాతమ్మ గ్రామ దేవతలకు మెక్కులను చెల్లించుకున్నారు. ఈసందర్భంగా గ్రామం లోని ప్రధాన రహదారులలో గంగపుత్ర సంఘం గోల్లెం వేయగా అమ్మవారి, తాతమ్మ చిర సార తదితర వస్రాలు,పుజసామగ్రిని ఎదుర్కొంటు వెళ్ళారు. పలు చోట్ల పోతరాజుల విన్యాసాలు అబురపరిచాయి. ఈ కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు గుమ్మల గంగన్న,



ఉపధ్యక్షుడు దుంపెట మహేష్, కోశాధికారి పుప్పాల అశోక్,రెటర్ సందుపట్ల వేణుగోపాల్, నాయకులు అంకతి రాజన్న, దేశేట్టి రాజ రెడ్డి, పెంట లింబద్రి,పోతరాజు శివరాజం, నాంపల్లి వెంకటాద్రి, అరె రమేష్, గుమ్మల నరేష్ అభివృద్ధి కమిటీ కార్యవర్గ సభ్యులు కల్లెడ నరేంధర్,బెజ్జరపు శ్రీనివాస్, అరె మల్లయ్య, లంక సురేష్, అక్కపెల్లి రాజేంధర్, మాలేపు రాకేష్, గోడిసెల వెంకటేష్, రెడ్డవేన రాజశేఖర్, బస రాజమల్లు,పట్నం రాములు,అల్లెపు చిన్న నర్సయ్య, ఇజాపు రాజగంగారాం పోతరాజులు ముఖేష్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయంలో కుంకుమ పూజలు

**సూర్య జగిత్యాల అర్బన్**



జగిత్యాల పట్టణంలో చింతకుంట లోని శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయంలో శ్రీ ధనలక్ష్మి సేవా సమితి అధ్వర్యంలో శుక్రవారం అమ్మవారికి కుంకుమార్చన, లలితా సహస్ర నామాల స్తోత్ర పారాయణం చేసారు.మాతలు అమ్మ వారికి ఒడి బియ్యం సమర్పించారు.కుంకుమ పూజ అనంతరం లక్కీ డిప్ ఒక్కరిని ఎంపిక చేసి వారికి అమ్మ వారి శేష వస్త్రంతో ఆలయ పూజారి ఆశీర్వచనములతో సత్కరించారు.ప్రతి శుక్రవారం అమ్మవారి ప్రసాధంగా మాతలకు సమర్పించబడతాయని మాతలు అందరు అమ్మ వారికి ఒడి బియ్యం సమర్పించగలరని కోరారు. ఈ కార్యక్రమము లో దేవాలయ ట్రస్ట్ ఫౌండర్, చైర్మన్ డాక్టర్ వడ్లగట్ట రాజన్న, అర్చకులు చిలుకముక్కు నాగరాజు, మహిళా సమితి సభ్యులు జయశ్రీ, అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

## బిసి గురుకుల పాఠశాలను తనిఖీ చేసిన అడిషనల్ కలెక్టర్

**సూర్య, రాయికల్**



మండలంలోని అల్లీపూర్ గ్రామం లో గల మహాత్మ జ్యోతి బాపూలే బిసి గురుకుల పాఠశాలను జిల్లా అడిషనల్ కలెక్టర్, మండల ప్రత్యేక అధికారి గౌతమ్ రెడ్డి తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న భోజన వసతినీ పరిశీలించి, విద్యార్థులతో సహపంక్తి భోజనం చేశారు.అనంతరం పాఠశాలలో విద్యార్థులకు వండి పెడుతున్న కూరగాయలు,సరుకులు పరిశీలించారు. పాఠశాలలో పరిశుభ్రత నియమాలు పాటించాలని సిబ్బందికి సూచించారు. అలాగే వంటగది పనులను త్వరిత గతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చిరంజీవి,ప్రిన్సిపాల్ స్వప్న, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యమైన భోజనం విద్యార్థులకు అందించాలి

**- పెగడపల్లి తహసిల్దార్ బి. రవీందర్**

**సూర్య పెగడపల్లి**



సంక్షేమ హాస్టల్లో చదువుతున్న విద్యార్థులకు శుచి శుభ్రతతో నాణ్యమైన భోజన అందించాలని పెగడపల్లి తహసిల్దార్ బి. రవీందర్ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని ఎస్సీ బాలుర సంక్షేమ హాస్టల్‌లో శుక్రవారం మధ్యాహ్న భోజనం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా హాస్టల్లోని వంటగదిని తనిఖీ చేసి, తయారు చేసిన వంట పదార్థాల నాణ్యతను పరిశీలించి, విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. నాణ్యమైన భోజనం అందిస్తున్నారా లేదా అని విద్యార్థులు అడిగి తెలుసుకున్నారు. వర్షాకాలం దృష్ట్యా సీజనల్ వ్యాధులు ప్రబలకుండా, పరిసరాల పరిశుభ్రత పాటించాలన్నారు. విద్యార్థులకు నాణ్యమైన అందించాలని, అవకతవకలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని సిబ్బందికి తహసిల్దార్ సూచించారు.

## నూతన ఎస్ఈని సన్మానించిన ఉద్యోగులు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల జిల్లా ట్రాన్స్కో ఎస్ ఈగా బాధ్యతలు చేపట్టిన బి సుదర్శన్‌ను శుక్రవారం జగిత్యాల జిల్లా ఐ ఎన్ టి యూ సి అధ్యకులు, విద్యుత్ శాఖ 327 యూనియన్ ప్రధాన కార్యదర్శి రాంజీ నాయిక్ ఆధ్వర్యంలో పలువురు ఉద్యోగులు మర్యాద పూర్వకముగా కలిసి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా జగిత్యాల డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు శంకర్, రాజమల్లు, బాలు వేణుగోపాల్ రెడ్డి, ప్రసాద్, ప్రకాశ్, ప్రమోద్,సుమన్,ఉద్యోగ సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



నేటి దినపత్రిక సూర్య

www.suryaa.com

పెద్దపల్లి

శనివారం 28 జూన్ 2025 5


# ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

**- గత పది ఏళ్లలో ఒక్క ఇల్లు మంజూరు చేయని బిఆర్ఎస్ - పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని, పదేళ్ల పాలనలో గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఏ ఒక్కరికి కూడా ఇల్లు మంజూరు చేయలేదని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత అర్హులైన ప్రతి నిరుపేదకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తున్నామని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. శుక్రవారం కాల్వ శ్రీరాంపూర్ మండలంలో పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా మండలంలోని జాఫర్ ఖాన్ పెట్,ఎదులపూర్, పెద్దరాతుపల్లి గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్లకు ముగ్గులు పోసి లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేశారు. జాఫర్ ఖాన్ పేట గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని, పెద్దరాతుపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన పల్లె దావకాన భవనంతో పాటు పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవలు చేశారు.ఈ సందర్భంగా పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట



విజయ రమణారావు మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు సొంతింటి కల నెరవేరాలని ఉద్దేశంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రూ 5 లక్షల నిధులతో ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తున్నారన్నారు.అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని. గత ప్రభుత్వం ఏ ఒక్కరికి కూడా ఇండ్లు మంజూరు చేయలేదని కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే అర్హులైన లబ్ధిదారులకు ఇంద్రమ్మ ఇల్లు మంజూరు చేసిందన్నారు. కూనారం వ్యవసాయ పరిశోధన కేంద్రం రావడానికి కృషి చేసిన గొప్ప వ్యక్తి మాజీ ఎమ్మెల్యే గీట్ల ముకుంద రెడ్డి అన్నారు. వ్యవసాయ పరిశోధన కేంద్ర అభివృద్ధికి తన వంతుగా కృషి చేస్తామన్నారు. కూనారం వ్యవసాయ పరిశోధన కేంద్రంలో అగ్రికల్చర్ బీఎస్సీ కళాశాల ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ప్రతి ఒక్కరికి సన్నబియ్యం అందిస్తుందన్నారు. మూడు నెలల సన్న బియ్యం ఒకేసారి అందిస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనన్నారు. పెద్దపల్లిలో బస్సు డిపో పూర్తయితే ప్రతి గ్రామానికి బస్సు వస్తుంది అన్నారు. చివరి ఆయకట్టు ప్రాంతాలకు సాగునీరు అందించమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్, మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి, సింగిల్ విండో చైర్మన్ చదువు రామచంద్రారెడ్డి, మాజీ జెడ్పిటిసి లంక సదయ్య, ఎంపీడీవో పూర్ణచందర్ రావు,కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు గాజన వేన సదయ్య, ఏఓ నాగార్జున,వివిధ శాఖల అధికారులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, సింగిల్ విండో డైరెక్టర్లు, మార్కెట్ డైరెక్టర్లు, కాంగ్రెస్ కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.





# గ్రంథాలయాన్ని అందరి అందుబాటుకోసం కాలేజీ గ్రౌండ్‌కు తరలించాలి

**- ప్రజా సంఘాల నాయకుల డిమాండ్**

**సూర్య మంథని**

మంథని వాగుగడ్డ సుభాష్ నగర్‌లో దూరంగా ఉన్న గ్రంథాలయాన్ని అందరి అందుబాటు కోసం మంథని కాలేజీ గ్రౌండ్‌కు తరలించాలని ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా గ్రంథాలయాన్ని సందర్శించిన వ్యవసాయ కార్మిక సంఘం, డివైఎఫ్ఐ సంఘాల నాయకులు, పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే నిరుద్యోగ పాఠకులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, మంథనిలో ఉన్న గ్రంథాలయం మూల గట్టున శిథిలావస్థలో ఉన్నదని, మంచినీటి సమస్య, మూత్రశాలలు, మరుగుదొడ్లు, లేక పాఠకులకు తీవ్రంగా ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని అన్నారు.ముఖ్యంగా పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే నిరుద్యోగులకు చదువు కోవడానికి పాఠ్య పుస్తకాలు గానీ,మెటీరియల్ గాని గ్రంథాలయంలో లేక పోవడం శోచనీయమని అన్నారు.శాశ్వత అసిస్టెంట్ లైబ్రేరియన్ లేక పోవడంతో ఇంచార్జ్‌నీ నియమించడంతో వారానికి రెండు రోజులు వచ్చి





వెళుతుండడంతో పర్యవేక్షణ లోపిస్తుంది అన్నారు. కార్యాలయం లోపల పిచ్చి మొక్కలు ఏపుగా పెరగడం వలన పాములు, విషపురుగులు, క్రిమి కీటకాలు ప్రమాదం పొంచి ఉన్నదని అన్నారు. మంథనీని విజ్ఞాన కేంద్రాలుగా మార్చాలంటే మొదట ప్రజలకు జ్ఞానాన్ని అందించే గ్రంధాలయాల ముఖచిత్రాన్ని మార్చాలని డిమాండ్ చేశారు.గ్రంథాలయాల చైర్మన్‌లను నియమిస్తారు కానీ ఖాళీ పోస్టులు మాత్రం భర్తీ చేయరా అని ప్రశ్నించారు. నిరుపేద విద్యార్థులు పోటీ పరీక్షల కొరకు మెటీరియల్ కొనుక్కునే ఆర్థిక స్తోమత లేదని గ్రంథాలయంలో అన్ని రకాల పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే విద్యార్థులకు మెటీరియల్ అందుబాటులో ఉంచాలని కోరారు. మంథని మునిసిపాలిటీగా విస్తరించడం వల్ల ఇక్కడ గ్రంధాలయం కొనసాగించడం ఏ కోశానా అనువు కాదని అన్నారు. భవిష్యత్ తరాలను దృష్టిలో ఉంచుకొని ఇక్కడున్న గ్రంధాలయాన్ని మంథని కాలేజ్ గ్రౌండ్ లోకి మార్చాలని కోరారు. కాలేజీకి, గ్రౌండ్ కు వచ్చేటువంటి వాకర్ను, సీనియర్ సిటిజన్లకు, విద్యార్థులు,నిరుద్యోగులు, యువకులు, ఇతర గ్రామాల నుండి వచ్చే ప్రజానికనికి ఇక్కడ గ్రంధాలయం ఎర్పాటు చేస్తే అందరికీ అందుబాటులో ఉంటుందని అన్నారు. ఖాళీగా ఉన్న అసిస్టెంట్ లైబ్రేరియన్ పోస్టును భర్తీ చేసి చీకటి మయంలో కొనసాగుతున్న గ్రంథాలయాన్ని కాలేజీ గ్రౌండ్‌లోకి మార్చి వెలుగులోకి తీసుకురావాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు గొర్రెంకల సురేష్, వ్యకాస జిల్లా నాయకులు బావు రవి, విరుగురాల ప్రసాద్‌లు పాల్గొన్నారు.

# సేంద్రీయ ఎరువులతో అధిక దిగుబడులు

**- వ్యవసాయ శాఖ అధికారి అలివేణి**

**సూర్య-పెద్దపల్లి రూరల్**



వ్యవసాయ సాగులో రైతులు రసాయనిక ఎరువులవాడకాన్ని తగ్గించి సేంద్రియ ఎరువులు వాడకం పెంచితే అధిక దిగుబడులతో కూడిన లాభాలుంటాయని పెద్దపల్లి మండల వ్యవసాయ శాఖ అధికారి అలివేణి అన్నారు. మండల వ్యవసాయశాఖ కార్యాలయంలో పలువురు రైతులతో శుక్రవారం సమావేశమై రసాయన ఎరువుల వల్ల నష్టాలు, సేంద్రియ ఎరువుల వల్ల కలిగే లాభాలను ప్రయోగాత్మకంగా వివరించారు. భాస్వరం, యూరియా ఎరువుల వాడకం తగ్గించాలని, అజోస్పైరిలం బ్యాక్టీరియా పొడిని వర్మీ కంపోస్ట్‌లో కలుపుకుని చల్లుకోవాలని అన్నారు. రైతులు వ్యవసాయ విస్తీర్ణ అధికారులను రైతు వేదికల వద్ద సంప్రదించి యాజమాన్య పద్ధతులు పాటించాలని సూచించారు. రైతులందరూ రైతు రిజిస్ట్రీని చేసుకోవాల్సిందిగా కోరారు.

# బాధిత కుటుంబానికి బియ్యం వితరణ

**సూర్య ఎలిగేడు**



మండలంలోని శివపల్లి గ్రామానికి చెందిన నిరుపెద కుటుంబానికి చెందిన తంద్ర భూమయ్య ఇటీవల ప్రమాద కరమైన గొంతు క్యాన్సర్ బారిన పడి మృతి చెందాడు. అయన కుటుంబానికి ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షుడు మాజీ ఎంపిటిసి సంకనపల్లి లక్ష్మన్, శివపల్లికి చెందిన పాలెపు పూర్ణ సుధాకర్ రావు మరొక 50 కెజిల బియ్యన్ని అందజేశారు. దాతలు ఎవ్వరైనా ఉంటే తోచిన సహాయం చేయాలని వారు కోరారు. వారితో రాజేశ్వర్ రావు, తాంద్ర అంజి, సుమన్, సురేష్ తదితరులు ఉన్నారు.

# వకీల్ పల్లి గనిని తనిఖీ చేసిన డిఎంఎస్ ఎలక్ట్రికల్

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఆర్జీ-2 డివిజన్ వకీల్ గనిని డీఎంఎస్ (ఎలక్ట్రి కల్) రాజ్ కుమార్, డీడీఎంఎస్ (ఎలక్ట్రికల్) కోమల్ చౌదరి సందర్శించారు. ముందుగా వారు ప్రాజెక్ట్ అధికారి కార్యాలయంలో సర్వే మ్యాప్ ద్వారా పని ప్రదేశాలను పరిశీలించారు. గని లోనికి దిగి 4 సీమ్ ఎస్ఎస్ 4 డిస్ట్రిక్‌ను తనిఖీ చేశారు. రక్షణ పరమైన చర్యలు సమర్థవంతంగా నిర్వహించాలని వారు అధికారులకు సూచించారు. వారి వెంట గని ప్రాజెక్ట్ అధికారి ఏ.నెహ్రూ, ఏరియా ఇంజనీర్ సుజన్ మెహ్రా, డీజీఎం వర్క్ షాప్ రాంరెడ్డి, గని మేనేజర్ రవి కిరణ్, గ్రూప్ ఇంజనీర్ జి.కె.రెడ్డి, ఫిట్ ఇంజనీర్ ఫణి కుమార్, గని రక్షణ అధికారి రామ్ కుమార్, సర్వేయర్ రహమత్ అలీ పాల్గొన్నారు.

# మందకృష్ణ సన్మాన సభను విజయవంతం చేయాలి

**- ఆహ్వానిస్తున్నా సొప్పదండి దుర్గ ప్రసాద్**

**సూర్య యైటింక్లైన్ కాలనీ**

ఎమ్మార్పీఎస్ ఎస్సీ వర్గీకరణ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ కేంద్ర ప్రభుత్వంచే పద్మశ్రీ అవార్డు పొందిన సందర్భాన్ని పురస్కరించుకొని సింగరేణి కార్మిక క్షేత్రమైన గోదావరిఖనిలో జులై 13న సన్మాన కార్యక్రమనికి సింగరేణి ఎస్సీ సంక్షేమం సంఘం పక్షాన ఆహ్వానించడం జరిగినది, దళిత జాతి బిడ్డలుగా మన కనీస నైతిక బాధ్యత అందులో భాగంగా సింగరేణి క్షేత్రస్థాయిలో అధికారుల నుండి ఉద్యోగుల వరకు మన జాతి వర్గీకరణ కోసం 30 సంవత్సరాల విరోచిత పోరాటం నిర్వహించి సాధించి బొగ్గు క్షేత్రం గోదావరిఖనిలో తొలిసారిగా అడుగు పెట్టబోతున్న పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఉద్యోగులుగా కనీవిని ఎరగని రీతిలో రక్త తిలకంతో అపూర్వ సన్మాన సమ్మేళనం మన జాతికే గర్వకారణం.ఈ కార్యక్రమానికి సింగరేణి అన్ని ఏరియాల నుండి మన ఉద్యోగ సోదరులందరూ కదలి వచ్చి ఈ అపురూప సన్మాన కార్యక్రమంలో భాగస్వాములై జాతి కీర్తిని చాటాలని సహృదయంగా ఆహ్వానిస్తున్నాం సొప్పదండి దుర్గ ప్రసాద్,సింగరేణి SC ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ సన్మాన సన్నాహక కార్యక్రమాల కమిటీ బొంకూరి మోహన్,మంతెన మల్లేష్, అడ్డాపురం చంద్రమౌళి.



# హెూం గార్డ్ సంక్షేమానికి ప్రత్యేక చర్యలు

## - జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే

**సూర్య రాజన్న సిరిసిల్ల**

రాజన్న సిరిసిల్ల జిల్లాలో పని చేస్తున్న హెూం గార్డుల సంక్షేమానికి అనేక చర్యలు తీసుకుంటున్నామని జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే అన్నారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో డిజిపి కార్యాలయం నుండి వచ్చిన ఉలెన్ జాకెట్స్,రెయిన్ కోట్స్‌ను ఎస్పీ హెూంగార్డులకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో విధులు నిర్వహిస్తున్న హెూమ్ గార్డ్స్ పోలీసు శాఖలో అంతర్భాగమని,పోలీసులతో పాటే నిరంతరం తమ సేవలను అందిస్తున్నారని అన్నారు.ప్రతి పోలీస్ స్టేషన్లో



పోలీసు సిబ్బందితో పాటు క్లిష్ట పరిస్థితులలో కూడా వివిధ బందోబస్తు విధుల్లో చాలా సమర్థవంతంగా విధులు నిర్వహిస్తున్నారని వెల్లడించారు. హెూమ్ గార్డ్స్ సిబ్బందికి ఎవరికైన సమస్యలు ఉంటే నేరుగా తనని సంప్రదించవచ్చని, రాష్ట్ర పోలీస్ శాఖ సిబ్బంది కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. నిరంతరం ఎండనకా,వాననకా రాత్రింబవళ్ళు కష్టపడి పని చేసే సిబ్బందికి అత్యవసర సమయాలలో ఉలెన్ జాకెట్స్ & రెయిన్ కోట్స్ ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. విధి నిర్వహణ సమయంలో అప్రమత్తంగా ఉండాలని, క్రమశిక్షణ కలిగిన పోలీస్ శాఖలో పనిచేస్తూ నిబంధనలు ఉల్లగింస్తే భవిష్యత్తులో శాఖ పరమైన ఇబ్బందులు ఎదురవుతాయని వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఐలు యాదగిరి, మధుకర్, హెూమ్ హార్డ్స్ సిబ్బంది పాల్గొన్నారు.

# రసమయి బాలకిషన్ నోరు అదుపులో పెట్టుకో

## - కవ్వంపల్లి మీద నిరాధారమైన ఆరోపణలు చేస్తే చూస్తూ ఊరుకోం

## - కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు కొరివి అరుణ్ కుమార్

**సూర్య కరీంనగర్**

ఇందిరమ్మ ఇండ్ల పైన మానకొండూరు నియోజకవర్గం అభివృద్ధి పైన రసమయి బాలకిషన్ చేసిన వ్యాఖ్యలు వెంటనే వెనక్కి తీసుకోవాలని మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవంపల్లి సత్యనారాయణకు బహిరంగ క్షమాపణ చెప్పాలని కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు కొరివి అరుణ్ కుమార్ డిమాండ్ చేశారు. స్థానిక జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రిక విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న ప్రజాపాలనలో మానకొండూరు నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక రసమయి బాలకిషన్ ఒక పిచ్చి పట్టిన వ్యక్తిలా వ్యవహరిస్తున్నారని, ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ మీద, కాంగ్రెస్ పార్టీ మీద నిరాధారమైన ఆరోపణలను చేస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతుందని ప్రతి నియోజకవరానికి మొదటి విడతగా 3500 మంజూరు చేశారని దాదాపుగా రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాలలో ముఖ్యంగా మానకొండూరు నియోజ




కవర్గంలో ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి పనులు ప్రారంభించారని, దమ్ముంటే నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇండ్లు లేని గ్రామం చూపించాలని సవాల్ విసిరారు. కవ్వంపల్లి సత్యనారాయణకి ప్రజల నుండి వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేక రసమయి బాలకిషన్ నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నారని ఆయన అన్నారు. ఆయన ఆరోపిస్తున్న దాని ప్రకారం ఎక్కడైనా లబ్ధిదారుల వద్ద డబ్బులు తీసుకొని ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసినట్టు నిరూపిస్తే రాజకీయాలనుంచి తప్పుకుంటామని లేని పక్షంలో రసమయి బాలకిషన్ బహిరంగ క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. రసమయి బాలకిషన్ దుకాణం బంద్ అయిందని మానకొండూరు నియోజకవర్గ ప్రజలు ఆయనను పట్టించుకునే పరిస్థితిలో లేరని ఒక మతిభ్రమించిన వ్యక్తిగా ఇష్టం వచ్చినట్టుగా మాట్లాడుతున్నారని ఇకమీదట ఇలాగే కొనసాగితే కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు చూస్తూ ఊరుకోరని తీవ్రంగా మండిపడ్డారు.. గతంలో సాంస్కృతిక సారథి చైర్మన్ గా తెలంగాణ కోసం గజ్జ కట్టి పాటలు పాడిన కళాకారుల దగ్గర డబ్బులు తీసుకొని ఉద్యోగాలు ఇప్పించిన చరిత్ర రసమయి బాలకిషన్దని అలాంటి వ్యక్తి కవ్వంపల్లి గారి మీద ఆరోపణలు చేయడం దయ్యాలు వేదాలు వల్లించినట్టుగా ఉందని ఆయన అన్నారు. ఇక మీదట రసమయి బాలకిషన్ మా నాయకుడు కవ్వంపల్లి సత్యనారాయణపై నిరాధారమైన ఆరోపణలు చేస్తే కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు చూస్తూ ఊరుకోరని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వెన్న రాజమల్లయ్య, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు జేరిపోతుల వాసు, జిల్లా కన్వీనర్లు హస్తపురం రమేష్, జుంజుపల్లి వివేక్, కాంగ్రెస్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మీసాల సాయిలు, దుబ్బాసి కుమార్,మెరుగు సంపత్, అంజయ్య, దావా ప్రభాకర్ ఎస్సీ సెల్ నాయకులు సముద్రాల అజయ్, ములకల కవిత, తిట్ల ఈశ్వరి, తంగేళ్ల కిరణ్, మంద మహేష్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**సూర్య మల్యాల**

మండల కేంద్రంలోని మహాలక్ష్మి ఫంక్షన్ హాల్‌లో 66 మంది లబ్ధిదారులకు శుక్రవారం చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కళ్యాణ లక్ష్మి చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆడబిడ్డకు అండగా కళ్యాణ్ లక్ష్మి చెక్కులను అందజేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ వసంత, ఎంపీడీవో స్వాతి, కాంగ్రెస్ నాయకులు దొంగ ఆనంద రెడ్డి, బత్తిని శ్రీనివాస్ గౌడ్, దారం ఆదిరెడ్డి, వెల్మ లక్ష్మారెడ్డి,



ముత్యాల రామ్ లింగారెడ్డి, తొట్ల చంద్రశేఖర్, శనిగారపు తిరుపతి, కంచర్ల లక్ష్మణా చారి, నేరెళ్ల సతీష్ రెడ్డి, తాళ్ల హరినాథ్, మ్యాక లక్ష్మణ్, ముత్యాల నరసింహా రెడ్డి, ముప్పారపు సాగర్, కోలకాని మారుతి, దూడం రామాంజనేయులు, మరాటి గంగారెడ్డి, నక్క అనిల్, కొండబత్తిని అనిల్ పాల్గొన్నారు.

# కస్తూర్బా విద్యాలయంను సందర్శించిన ఎంపీడీవో

**సూర్య రాయికల్**

రాయికల్ మండలంలోని ఉప్పుమడుగు గ్రామంలో గల కస్తూర్బా గాంధీ విద్యాలయం మండల పరిషత్ అభివృద్ధి అధికారి చిరంజీవి సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో మధ్యాహ్న భోజన కార్యక్రమాన్ని పరిశీలించి,విద్యార్థుల నుండి వివరాలు అడిగి తెలుసుకుని,విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. పాఠశాలలో పారిశుద్ధ్య పనులు పకడ్బందీగా అమలు చేయాలని, విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందే విధంగా చూడాలని నిర్వాహకులకు సూచించారు. వీరి వెంట పాఠశాల ప్రిన్సిపాల్ శోభారాణి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# వర్షాలు పడాలని గ్రామ దేవతలకు పూజలు

**సూర్య ఇబ్రహీంపట్నం**

వర్షాలు పడి పంటలు మంచిగా పండాలని కోరుతూ ఇబ్రహీంపట్నం మండలంలోని కోమటి కొండాపూర్ గ్రామంలో కుల సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం గ్రామ దేవతలకు పూజలు చేశారు. గ్రామ శివారులోని రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్న గోదావరి నుంచి గోదావరి జలాలను డప్పుల చప్పులతో ఊరేగింపుగా తీసుకువచ్చి గ్రామాల్లో ఉన్న దేవత మూర్తులకు జలాభిషేకం చేసి నైవేద్యాలను సమర్పించి మొక్కులు చెల్లించార. ఈ కార్యక్రమంలో గ్రామంలోని కుల సంఘాల పెద్ద మనుషులు,గ్రామస్తులు పాల్గొన్నారు.



# విద్యా సంస్థల్లో మౌళిక వసతులు కల్పించాలి

## - ఏఐఎస్ఎఫ్


**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ ప్రాంతంలోని విద్యాసంస్థల్లో మౌళిక వసతులు కల్పించాలని, మౌళిక వసతులు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు రామారపు వెంకటేష్ అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ హుజురాబాద్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్నం భోజనం పథకం అమలు చేయాలని, అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేటు కళాశాలల యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని అన్నారు. పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్ మెంట్, స్కాలర్ షిప్ బకాయిలను విడుదల చేయాలని అన్నారు. ఇంటర్ కళాశాలలో ఖాళీగా ఉన్న లెక్చరర్ పోస్టులు భర్తీ చేయాలని, ప్రభుత్వ జూనియర్ కళాశాలను అభివృద్ధి పరిచేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వ కళాశాలల్లో సైన్స్ విద్యార్థులకు ల్యాబ్స్, ఆధునిక టెక్నాలజీకి అనుగుణంగా కంప్యూటర్స్ లాంటి పరికరాలను అందుబాటులో ఉంచి నాణ్యమైన విద్య అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోని ప్రైవేట్ కళాశాలకు దీటుగా ప్రభుత్వ కళాశాలలు ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మండల నాయకులు రాహుల్, గణేష్, పృధ్వీ, శ్రీకాంత్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# పుష్పాలంకరణ కార్యక్రమానికి హాజరైన ప్రణవ్

**సూర్య, వీణవంక**

వీణవంక మండలం చల్లూరు గ్రామంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు గడ్డం కుమారస్వామి మనవరాలు నూతన వస్త్ర



పుష్పాలంకరణ కార్యక్రమానికి హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్ బాబు హాజరై ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఎక్కటి రఘపాల్ రెడ్డి, ఎండి సాహెబ్ హుస్సేన్, నాయకులు గంగాడి తిరుపతి రెడ్డి, నల్ల కొండల్ రెడ్డి, ఆలె మధుసూదన్, ఎల్కపల్లి లక్ష్మణ్, యూత్ కాంగ్రెస్ నాయకులు సోహెల్, సతీష్, కార్తీక్, మార్కెట్ డైరెక్టర్ నల్లగొని సతీష్, కామిడి శ్రీపతి రెడ్డి, షాబుద్దీన్, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# చల్లంగా చూడు రేణుక ఎల్లమ్మ తల్లి

## - మడిపల్లి తాటి వనంలో సాముహిక వన భోజనాలు

**సూర్య, జమ్మికుంట రూరల్**

చల్లంగా చూడు రేణుక ఎల్లమ్మ తల్లి అని జమ్మికుంట మండలం లోని మడిపల్లి గ్రామ గౌడ కుల బాంధవులు రేణుక ఎల్లమ్మ తల్లిని వేడుకున్నారు. జమ్మి



కుంట మండలంలోని మడిపల్లి గ్రామంలోని తాటి వనంలో గల రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయాన్ని గౌడ కులస్తులు కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకోని ప్రత్యేక పూజలు చేసి మొక్కులు సమర్పించారు. గ్రామంలోని గౌడ కుల బాంధవులు అందరూ కలిసి కుటుంబ సమేతంగా తాటి వనంలో సాముహిక వన భోజనాలు నిర్వహించారు. గౌడ కుల బాంధవులపైన అమ్మవార్ల దీవెనలు ఉండాలని గౌడ కులస్తుల ఇలవేల్పు కులదైవం అయిన రేణుక ఎల్లమ్మ తల్లిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు, గౌడ కులస్తులు తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ ఎరువులు విత్తనాలు అమ్మితే చర్యలు తప్పవు

## - జగిత్యాల డి ఏ ఓ వి. భాస్కర్

**సూర్య పెగడపల్లి**

నకిలీ ఎరువులు విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తప్పవని జగిత్యాల డి ఏ ఓ వి. భాస్కర్ పేర్కొన్నారు. మండల కేంద్రం లోని ఫర్టిలైజర్,



పెస్టిసైడ్ షాపులు, పెగడపల్లి, నంచర్ల సహకార సంఘాల ఎరువుల నిలువ గోడౌన్లను శుక్రవారం డిఏఓ తనిఖీలు చేశారు. సందర్భంగా షాపుల్లోని రిజిస్టార్లు, స్టాక్ నిలువలు పరిశీలించి, ఎప్పటికప్పుడు స్టాకు నిలువల రిజిస్టర్లు మెయింటైన్ చేయాలని, స్టాక్ బోర్డు సూచికలను ఏర్పాటు చేయాలన్నారు. నకిలీ విత్తనాలు ఎరువులు అమ్మినట్లయితే వారిపై కఠి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల ఏవో ఓరుగంటి శ్రీకాంత్, సహకార సంఘాల సీఈఓలు టి గోపాల్ రెడ్డి మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ భూమ్ రెడ్డికి పద్మశ్రీ ఇవ్వాలి

**- గండ్ల సంఘం జిల్లా అధ్యక్షుడు జక్కం సంపత్ కుటుంబానికి అండగా ఉంటాను**

**- తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత**

సూర్య కరీంనగర్

కరీంనగర్‌లో శుక్రవారం తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పలువురిని పరామర్శించారు. ముందుగా జాగృతి నాయకులు జాడి శ్రీనివాస్ నివాసానికి వెళ్ళారు. అక్కడ బిసి సంఘాల నాయకులతో, జాగృతి సభ్యులతో కలిసారు. అనంతరం డాక్టర్ భుంరెడ్డి ఇంటికి వెళ్ళి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం గండ్ల సంఘం జిల్లా అధ్యక్షుడు జక్కం సంపత్ ఇటీవల మంణించారు. వారి నివాసానికి వెళ్ళి వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు బిసి సంఘాల చాలా





చురుకుగా సంపత్ పాల్గొన్నారని వారి కుటుంబానికి అండగా ఉంటాను అని వారు అన్నారు. అదేవిధంగా డాక్టర్ భుంరెడ్డి నివాసం మాట్లాడుతూ తెలంగాణ లోనే మొట్టమొదటి జనరల్ సర్జన్, కరీంనగర్ కు చెందిన ప్రముఖ వైద్యులు డాక్టర్ భూంరెడ్డికి పద్మశ్రీ అవార్డు ఇవ్వాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ కల్వకుంట్ల కవిత విజ్ఞప్తి చేశారు. ఇటీవల మరణించిన డాక్టర్ భూంరెడ్డి కుటుంబ సభ్యులను కవిత శుక్రవారం కరీంనగర్‌లోని వారి నివాసంలో పరామర్శించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులు డాక్టర్ సూర్యనారాయణ రెడ్డి, డాక్టర్ సుధ, డాక్టర్ రామ, డాక్టర్ రవీందర్ రెడ్డితో కలిసి మీడియాతో మాట్లాడారు. దేశ మొదటి ప్రధాని నెహ్రూకి ఢిల్లీ ఎయిమ్స్‌లో చికిత్స చేసిన డాక్టర్ భూమ్ రెడ్డి విదేశాలకు వెళ్లే అవకాశాలు వచ్చినా వదులుకొని కరీంనగర్ వైద్య సేవలు అందించారని గుర్తు చేశారు. అందుకే ఆయనను పేదల డాక్టర్ అంటారని తెలిపారు. వైద్య రంగానికి ఎన్నో సేవలు అందించిన డాక్టర్ భూమ్ రెడ్డికి కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ అవార్డు ఇచ్చి గౌరవించుకోవాలన్నారు. వారి వెంట జగిత్యాల జిల్లా పరిషత్ మాజీ అధ్యక్షురాలు దవ వసంత, బిసి కుల సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్, జాగృతి నాయకులు జాడి శ్రీనివాస్, తానిపర్తి తిరుపతి రావు, పోన్నం అనిల్ గౌడ్, బిసి సంఘం నాయకులు వారాల శ్రీనివాస్, యాదవ సంఘం జిల్లా అధ్యక్షుడు సత్యం యాదవ్, కుమ్మరి సంఘం జిల్లా అధ్యక్షుడు కనకయ్య, గంటల రేణుకా, సత్తు సంతోష్, ఉయ్యాల విష్ణు తదితరులు ఉన్నారు.

# శుక్రవారం మహిళా సమస్యలకు పరిష్కారం

**- జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి**

సూర్య కరీంనగర్

మహిళా సమస్యలన్నింటికీ శుక్రవారం సభ ఒక పరిష్కార వేదికగా నిలుస్తుందని జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి అన్నారు. మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కరీంనగర్ రూరల్ మండల్ ఎలాబోతరం అంగన్వాడీ కేంద్రం, ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో శుక్రవారం సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి మాట్లాడుతూ మహిళల తమ సమస్యలు ఏవైనా శుక్రవారం సభలో విన్నవించుకోవచ్చని, ప్రతి మహిళా, గర్భిణీ, బాలింత శుక్రవారం సభకు తప్పక హాజరు కావాలని సూచించారు. సభలో పలు విషయాలు చర్చించుకోవడం ద్వారా మహిళల్లో మానసిక ఉత్తేజం కలుగుతుందని అన్నారు. హెల్త్, అంగన్వాడీ సిబ్బంది, ఇతర ప్రభుత్వ



అధికారులు శుక్రవారం సభకు హాజరవుతారని, దీనివల్ల సమస్యకు అప్పటికప్పుడే పరిష్కారం లభిస్తుందని అన్నారు. అంగన్వాడీ కేంద్రాలలో ప్రాథమిక విద్యతో పాటు ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా పిల్లల సృజనాత్మకతను పెంపొందించే ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రతి అంగన్వాడీ కేంద్రంలో షుగర్ బోర్డు ఏర్పాటు చేసామని, దీనివల్ల మనం తీసుకునే ఆహారంలో షుగర్ వళ్ళ వచ్చే అనారోగ్య సమస్యల గురుంచి స్పష్టంగా తెలుస్తుందని అన్నారు. జిల్లా వైద్యాధికారి వెంకటరమణ మాట్లాడుతూ ఆరోగ్య మహిళ కార్యక్రమంలో భాగంగా జిల్లాలో మహిళలందరికీ సుమారు 50 రకాల పరీక్షలు ఉచితంగా నిర్వహిస్తున్నామని, వీటిని ప్రతి మహిళా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఈ పరీక్ష అందుబాటులో ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ అర్బన్ ప్రాజెక్టు సిడిపిఓ సబితా, ఎంపీడీఓ సంజీవ్, డిప్యూటీ DMHO సుధా, MEO K. రవీందర్, MPO జగన్ మోహన్, School హెడ్ మాస్టర్ విద్యాసాగర్, APO శోభ, APM భార్గవ్, సెక్రటరీ కిరణ్, వైద్యాధికారి M. మనోహర్, icds supervisor నిర్మల, BC సతీష్, సఖి లక్ష్మి, Msk శ్రీలత గర్భిణీలు బాలింతలు కిశోర బాలికలు అంగన్వాడి టీచర్, ఆశా anms పాల్గొన్నారు.

## అప్రకటిత ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా ఉద్యమించాలి

**- సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి**

సూర్య కరీంనగర్ టౌన్



నాటి ప్రధాని ఇందిరా గాంధీ రాజకీయ ఎత్తుగడలతో దేశంలో ఎమర్జెన్సీని అమలు చేస్తే నేటి బిజెపి మోడీ ప్రభుత్వం కార్పొరేట్ల అనుకూల విధానాలు చేస్తూ దేశంలో అప్రకటిత ఎమర్జెన్సీని అమలు చేస్తున్నారని, దీనికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఉద్యమించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం రోజున ముకుందలాలు మిశ్రాభవన్లో నాటి ఎమర్జెన్సీ నేటి అప్రకటిత ఎమర్జెన్సీ మన కర్తవ్యాలు అనే అంశంపై కామ్రేడ్ కోనేటి నాగమణి అధ్యక్షతన చర్చా గోష్టి నిర్వహించారు. ఈ సందర్భంగా వాసుదేవ రెడ్డి మాట్లాడుతూ 1975 జూన్ 25 అర్ధరాత్రి ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్య దేశంగా పరిడవిల్లుతున్న భారతదే శంలో ప్రజల స్వేచ్ఛను, హక్కులను హరించి అరాచక పాలనకు తెర తీసిన చారిత్రాత్మక విషాద ఘట్టాన్ని దేశంలో ఇంకా మర్చిపోలేదని, ప్రతిపక్షాలు ప్రజాస్వామికవాదులు పౌర హక్కుల ప్రేమికులు, ప్రజా ఉద్యమకారులు వేల మందిని నిర్బంధించి జైల్లో వేశారని గుర్తు చేశారు. నాటి మోడీ ప్రభుత్వం ఎమర్జెన్సీ కాలాన్ని మరిపిస్తుందన్నారు. ఈనాటి అప్రకటిత ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా బిజెపి నియంతృత్వ నయా పాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యద ర్శి వర్గ సభ్యులు గిట్ల ముకుంద రెడ్డి, గుడికందుల సత్యం, జిల్లా కమిటీ సభ్యులు యు శ్రీనివాస్, ఎడ్ల రమేష్ జిల్లా నాయకులు జి తిరుపతి నాయక్, రోజా, బోగేష్, ఆకాష్, సన్నీ పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన సుడా చైర్మన్

సూర్య కరీంనగర్



పలు అభివృద్ధి పనులకు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. సప్త గిరి కాలనిలోని కోదండ రామాలయం పక్కన సప్తగిరి కాలని కమ్యూనిటీ భవన నిర్మాణా నికి పది లక్షలు కేటాయించి శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించారు. కిసాన్ నగర్‌లోని క్రిస్టియన్ స్మశాన వాటికకు ప్రహరీ గోడ నిర్మాణానికి పది లక్షలు మంజూరు చేసి శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ స్థానిక నాయకుల ప్రజల కోరిక మేరకు నిధులు మంజూరు చేసి అభివృద్ధి పనులు చేపడుతున్నామని రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో అభివృద్ధి ఒకవైపు సంక్షేమం ఒకవైపు కొనసాగుతోందని రాబోయే రోజుల్లో ఇంకా నిధులు వెచ్చించి ప్రజల సమస్యలు పరిష్కరిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పోరేటర్లు చాడగొండ బుచ్చిరెడ్డి, దిండిగాల మహేష్, తుమ్మల రమేష్ రెడ్డి, గౌతమ్ రావు, రామయ్య, కేశవరెడ్డి, రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్‌లో ఘనంగా బోనాల ఉత్సవాలు

సూర్య కరీంనగర్



బోనాల పండుగ తెలంగాణ రాష్ట్రానికి ప్రతీకాని, కులమతాలకు అతీతంగా జరుపుకునేటువంటి పండుగని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత, వివిఎన్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ వి.నరేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో వేడుకగా నిర్వహించినటువంటి అల్ఫోర్స్ బోనం ఉత్సవాలకు ముఖ్య అతిథిగా హాజరైనారు. ప్రారంభానికి ముందు వారు ప్రాంగణంలో జ్యోతి ప్రజ్వలన చేసి అమ్మవారికి పూజా కార్యక్రమాన్ని నిర్వహించి బోనాల పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆషాడమాసంలో జరుపుకునే బోనాల పండుగ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా చాలా గొప్పగా వేడుకగా కుటుంబ సభ్యుల మధ్యన దేదీప్యమానంగా జరుపుకుంటారని తెలిపారు. ఆల్ఫోర్స్ విద్యాసంస్థల్లో సైతం ఈ సంప్రదాయాన్ని కొనసాగించడం అమ్మవారి యొక్క ఆశీసులనే అభిప్రాయపడ్డారు. వేడుకలలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించినటువంటి పలు నృత్య ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ప్రధానంగా విద్యార్థిని ప్రదర్శించినటువంటి భవిష్యవాణి ఆలోచింపజేసింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సుడా చైర్మన్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన సురేష్ గండికోటి

సూర్య కరీంనగర్



కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కొత్త అధికార ప్రతినిధిగా నియమితులైన సురేష్ గండికోట శుక్రవారం సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, యువ నాయకుల్లో సామర్థ్యం, సుదీర్ఘ పోరాట అనుభవం ఉన్న సురేష్ గండికోట పార్టీ పటిష్టతకు తోడ్పడతారని ఆశాభావం వ్యక్తం చేశారు. సురేష్ గండికోట మాట్లాడుతూ, పార్టీ నాయకత్వం తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని, ప్రజా సమస్యలపై గతంలో అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ వైఫల్యాలను వెలుగులోకి తీసుకువచ్చే విధంగా పని చేస్తానని స్పష్టం చేశారు. జిల్లా స్థాయిలో పార్టీ వ్యవహారాల పట్ల సమగ్ర దృష్టితో, అన్ని వర్గాలనూ సమన్వయం చేసుకుంటూ ముందుకెళ్లనున్నట్లు తెలిపారు.

## హలో మాదిగ - చలో కరీంనగర్" పోస్టర్ ఆవిష్కరణ

సూర్య తిమ్మాపూర్



తిమ్మాపూర్ మండల కేంద్రంలో ఉన్న అంబేద్కర్ కమ్యూనిటీ హాల్లో మాదిగ అఫీషియల్ అండ్ ప్రొఫెషనల్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని పార్టీలో ఉన్న మాదిగ ఎమ్మెల్యేలకు తేదీ 29.06.2025 ఆదివారం ఉదయం 10.00 గంటలకు మాదిగ అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆత్మీయ సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. కావున ఇట్టి సందర్భంగా తిమ్మాపూర్ మండల సంఘ బాధ్యులు పోస్టర్ ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మాదిగ అఫీషియల్ ప్రొఫెషనల్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు ఎల్కపెల్లి సంపత్, పారునంది జలపతి, రెడ్డిగాని రాజు, అలువాల కుమార్, రాచపల్లి ప్రసాద్, కోయడ మురళి, బోయిని సంపత్, అలువాల అనిల్, మొలుగూరి సంపత్, వడ్లూరి రాజేందర్ పాల్గొన్నారు.

## దుర్గాభవానీ అమ్మవారికి నిమ్మకాయాల మాలల అలంకరణ

సూర్య కరీంనగర్



కరీంనగర్ నగునూర్‌లోని శ్రీదుర్గాభవానీ ఆల యంలో జరుగుతున్న ఆషాడమాసం శాకంబరీ ఉత్సవాలలో భాగంగా రెండవ రోజు అయిన శుక్రవారం శ్రీదుర్గాభవానీ అమ్మవారిని పుదీనా మాలలతో అలంకరించారు. అమ్మవారికి ఆలయ పూజరులు విశేష హారతులు, ప్రత్యేక పూజలను ఘనంగా నిర్వహించారు. భక్తులు అమ్మ వారిని దర్శించుకుని ఓడిబియ్యం, చీరెసారె సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ పూజల్లో ఆలయ ఫౌండర్ చైర్మన్ వంగల లక్ష్మన్, ఆలయ కమిటి సభ్యులతోపాటు భక్తులు పాల్గోన్నారు.

# కొండెక్కిన ఇసుక, కంకర ధరలు

## - మేస్త్రీలకు, కూలీలకు పెరిగిన డిమాండ్

**సూర్య హుజురాబాద్**

గృహ నిర్మాణ పనులు ఊపందుకోవడంతో నిర్మాణానికి అవసరమైన ఇసుక, కంకర ధరలు కొండెక్కాయి. నిర్మాణ పనులకు ముఖ్యమైన మేస్త్రీలకు, రోజువారీ కూలీలకు డిమాండ్ పెరిగింది. హుజురాబాద్ డివిజన్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు పలు గ్రామాల్లో జరుగుతుండడంతో నిర్మాణానికి అవసరమైన కంకర ఇసుక ధరలను వ్యాపారులు అధికంగా పెంచడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నిర్మాణ పనులు అధికంగా జరుగుతుండడంతో మేస్త్రీలు, రోజువారి కూలీలు దొరకక లబ్ధిదారులు ఇబ్బంది పడుతున్నారు. ఇదే ఆదనుగా కూలీల, మేస్త్రీల కూలి రేట్లు కూడా అధికంగా పెరిగాయి. ఇందిరమ్మ ఇండ్ల కోసం ప్రభుత్వం 5 లక్షల రూపాయలు అందజేస్తుంది. బేస్మెంట్ వరకు లబ్ధిదారులు నిర్మాణం చేస్తే మొదటి



విడతగా ఒక లక్ష రూపాయలు అందిస్తారు. ఇంటి నిర్మాణం కోసం ప్రభుత్వం అందించే ఐదు లక్షల రూపాయలను పెరిగిన ధరలను ప్రకారం చూస్తే సరిపోవని ఇంటి నిర్మాణం పూర్తి కావాలంటే తప్పనిసరిగా కొంత అప్పు తేవాల్సి ఉంటుందని లబ్ధిదారులు అంటున్నారు. నిర్మాణ పనులకు అవసరమైన ఇసుక మట్టి కంకర సలక సిమెంటు అమాంతం పెరిగిపోయాయి.

**- పెరిగిన ధరలు**

ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఆన్లైన్లో ఇసుక ఒక ట్రిప్పుకు 3450 రూపాయలు చెల్లించాలి. కానీ ఇసుక వ్యాపారులు లబ్ధిదారుల అవకాశాన్ని అవసరాన్ని గుర్తించి ఒక ట్రాక్టర్ ఇసుకను 4500కు అమ్ముతున్నారు. అది కూడా డిమాండ్‌గా అమ్ముతున్నారు. కంకర గతంలో 3 వేలకు రాగా ప్రస్తుతం సన్న కంకర 4500కు పెరిగింది. దొడ్డు కంకర 3500 రూపాయలకు పెరిగింది. మట్టి ట్రాక్టర్ కు 700 రూపాయలు చిన్న టిప్పర్ కైతే 1500 రూపాయలు పెద్ద టిప్పర్‌కు 2200 రూపాయలు వ్యాపారులు తీసుకుంటున్నారు. సిమెంటు సలాక ధరలు సైతం పెరగడంతో ఇండ్ల నిర్మాణం చేసే వారు తమ బడ్జెట్ పెరిగిపోయిందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇదే అదనుగా మేస్త్రీలు 1500 రూపాయలు మగ కూలీకి వెయ్యి రూపాయలు ఆడకూలికి 800 రూపాయలు ఇవ్వాల్సి వస్తుందని లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పెరిగిన ధరలు తో ఇండ్ల నిర్మాణం చేసుకోవడం లబ్ధిదారులకు పెద్ద సమస్యగా మారిందని చెప్పవచ్చు.

# కరీంనగర్‌లో ట్రాఫిక్ సమస్యలపై సమీక్ష నిర్వహించిన పోలీస్ కమిషనర్

## - 243 సైలెన్సర్లు ధ్వంసం

**సూర్య కరీంనగర్**

కరీంనగర్ పట్టణంలో ట్రాఫిక్ సమస్యల నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం కరీంనగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ నందు ట్రాఫిక్ అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సమీక్షలో డ్రంక్ అండ్ డ్రైవ్ అమలు చేసే విధానం, మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడిన వారి వాహనాలను సురక్షిత కస్టడీలోకి తీసుకోవడం, కోర్టులో హాజరుపరిచి నిందితులకు జరిమానాలు, శిక్షలు పడేలా తీసుకుంటున్న చర్యలపై ఆయన ఆరా తీశారు. అంతేకాకుండా, ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘించిన వారిని గుర్తించి ఫోటోల ద్వారా ఈ-చలాన్‌లు విధించడం వంటి అంశాలపై కూడా చర్చించారు.మోటార్ సైకిల్ సైలెన్సర్లను మార్చి అధిక శబ్దాన్నిచ్చే సైలెన్సర్లను బిగించి శబ్ద కాలుష్యానికి పాల్పడుతున్న వారిని గుర్తించి, శుక్రవారం నాడు పోలీస్ కమీషనర్ సమక్షంలో పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో రోడ్డు రోలర్ సహాయంతో 243 సైలెన్సర్లను ధ్వంసం చేసినట్లు తెలిపారు.నగరంలో పార్కింగ్ సమస్య ఉందని, దానిని అధిగమించేందుకు మున్సిపల్ అధికారులతో చర్చించి తగిన ప్రదేశాలను గుర్తించి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని కమీషనర్ వెల్లడిం చారు. కరీంనగర్‌లో నేటి నుండి సీసీటీవీ కెమెరాల ద్వారా ట్రాఫిక్ నిబంధనల పర్యవేక్షణ జరుగుతోందని ఆయన చెప్పారు. ముఖ్యమైన ట్రాఫిక్ ఉల్లంఘనలైన ట్రాఫిక్ సిగ్నల్ జంపింగ్, సీట్ బెల్ట్ లేకుండా





డ్రైవింగ్, రాంగ్-సైడ్ డ్రైవింగ్, డ్రైవింగ్ చేస్తున్నప్పుడు సెల్ ఫోన్ ఉప యోగించడం, ట్రిపుల్ రైడింగ్, అతివేగం/ర్యాష్ డ్రైవింగ్ వంటి నిబంధనలలో దేనినైనా ఉల్లంఘించిన వాహనదారులకు ట్రాఫిక్ చలాన్‌లు జారీ చేయబడతాయని కమీషనర్ హెచ్చరిం చారు. అందువల్ల, కరీంనగర్ నగర పౌరులు, వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను ఖచ్చితంగా పాటించి పోలీసులకు సహకరించాలని కరీంనగర్ పోలీస్ కమిషనర్ విజ్ఞప్తి చేశారు.

# సి.ఆర్.పి విధులను పకడ్బందీగా నిర్వహించాలి

## - జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

సి.ఆర్.పి విధులను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో సంబంధిత విద్యా శాఖ అధికారులు, సి.ఆర్.పిలతో విద్యా శాఖ వర్క్ అడ్జెస్ట్ మెంట్, పాఠశాలల నిర్వహణపై సమీక్షించారు. జిల్లా పరిధిలో ప్రభుత్వ పాఠశాలలకు ఉపాధ్యాయుల వర్క్ అడ్జెస్ట్ మెంట్ పారదర్శకంగా జరగాలని ఎటువంటి పైరవీలకు ఆస్కారం లేకుండా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. పాఠశాలలోని విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఉపాధ్యాయులు అందుబాటులో ఉండాలని, ఉన్నత పాఠశాలలో అన్ని సబ్జెక్టుల టీచర్లు అందుబాటులో ఉండాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో బడి బాట కార్యక్రమం ద్వారా పెరిగిన విద్యార్థుల సంఖ్య అనుగుణంగా అదనపు తరగతుల నిర్మాణం కోసం ప్రతిపాదనలు అందించాలని కలెక్టర్ సూచించారు.క్లస్టర్ రిసోర్స్ పర్సన్ (సి.ఆర్.పి). నిబంధనల ప్రకారం వారి విధులను పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి సి.ఆర్.పి మూమెంట్ రిజిస్టర్, టూర్ డైరీ మేయింటేన్ చేయాలని అన్నారు.



సి.ఆర్.పి లు ఇక నుంచి ప్రతి నెలా అడ్వాన్స్ టూర్ డైరీ తయారు చేసుకోవాలని అన్నారు. ప్రతి రోజు కాంప్లెక్స్ పరిధిలో ఏదైనా ఒక పాఠశాలలో ప్రేయర్ టైంలో పాల్గొన్నాలని అన్నారు.యూ.డి.ఐ.డి లలో ప్రభుత్వ పాఠశాలలకు సంబంధించి ఎటువంటి తప్పుడు సమాచారం ఉండకుండా ఎప్పటికప్పుడు వివరాలను 24 గంటల్లో అప్ డేట్ చేయాలని కలెక్టర్ సి.ఆర్.పి లను ఆదేశించారు. పాఠశాలలో జరుగుతున్న అభివృద్ధి పనులను సి.ఆర్.పి లు సంబంధిత ఏ.ఈ లను ఫాలో అప్ చేస్తూ త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. పాఠశాలకు 3 రోజుల కంటే వరుసగా హాజరు కాని విద్యార్థుల జాబితా పాఠశాలల నుంచి తీసుకుంటూ, వారి తల్లి తండ్రులను ఫాలో అప్ చేయాలని అన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలు, పంచాయతీ కార్యదర్శులతో సమయం చేస్తూ పేరెంట్ టీచర్స్ మీటింగ్ లో కనీసం 60 శాతం కంటే అధికంగా పేరెంట్స్ హాజరయ్యేలా చూడాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు ఎక్కడైనా పాఠ్యాంశాలు ఏకరూప దుస్తులు లోటు ఉంటే ఆ జాబితా అందించాలని అన్నారు. వారానికి ఒక రోజు విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసి, భోజన నాణ్యతను పరిశీలించాలని అన్నారు. మండల కేంద్రాల్లో ఉన్న భవిత కేంద్రాలను సైతం సి.ఆర్.పిలు తనిఖీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జి.సి.డి.ఓ కవిత, ఎస్.ఓ మల్లేష్, పి.ఎం.షేక్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రైతును రాజును చేయాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**- మేడిపల్లి సత్యం**

**సూర్య కొడిమ్యాల**



శుక్రవారం కొడిమ్యాలలో నిర్వహించిన తెలంగాణ ప్రజా ప్రభుత్వం రైతు భరోసా సంబరాల కార్యక్రమం ర్యాలీతో కొడిమ్యాల అంబేద్కర్ చౌరస్తా నుండి అంగడి బజార్ చౌరస్తా వరకు చేరుకొని కార్యక్రమం లో మేడిపల్లి సత్యం మాట్లాడుతు. రైతు భరోసా పథకం కింద కేవలం 9 రోజుల్లో 9,000 కోట్ల రూపాయలను రైతుల ఖాతాలలో జమ చేసినందుకు చొప్పదండి నియోజకవర్గ రైతుల పక్షాన రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలియజేస్తున్నారు.రైతులకు రెండు లక్షల రుణ మాఫీ అయిన గృహలక్ష్మి పథకం, సన్నబియ్యం,అయిన కాంగ్రెస్ తోనే సాధ్యం అయిందని పేర్కొన్నారు అనంతరం డా. వి నరేందర్ రెడ్డి మాట్లాడుతు పూర్వ ప్రభుత్వ పాలనలో తీసుకున్న కొన్ని తప్పుదోవల నిర్ణయాల కారణంగా రాష్ట్ర అభివృద్ధి అడ్డంకులకు గురైందని అన్నారు. ప్రస్తుతం ఆయా పొరపాట్లను సరిదిద్దే పనిలో ప్రభుత్వం నిమగ్నమై ఉందన్నారు. ప్రస్తుత అధికారాన్ని కోల్పోయిన నేతలు చేస్తున్న విమర్శలకు అర్థం లేదని చెప్పారు. ప్రజలు ఇప్పుడు నిజ మైన అభివృద్ధి ఎంత ముఖ్యమో తెలుసుకున్నారని, కేవలం రాజకీయ ప్రయోజనాల కోసం విమర్శలు చేయడం సమంజసం కాదని ఆయన వ్యాఖ్యానించారు.రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని. ప్రజల మద్దతు, విశ్వాసంతో ప్రభుత్వం బాధ్యతగా పని చేస్తుందని, శాశ్వత అభివృద్ధికి కృషి కొనసాగుతుందని తెలియజేశారు. కార్యక్రమంలో కొడిమ్యాల కాంగ్రెస్ నాయకులు, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అన్న ప్రసాద వితరణ

**సూర్య వీణవంక**



వీణవంక మండలం మల్లారెడ్డి పల్లి గ్రామంలో గల పెద్దమ్మ తల్లి దేవాలయంలో ప్రతి శుక్రవారం దాతల సహకారంతో అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ వారం 19వ శుక్రవారం అన్న ప్రసాద వితరణ మల్లారెడ్డిపల్లి గ్రామానికి చెందిన సింగతి సరోజన భర్త శ్రీనివాస్ అన్న ప్రసాదాన్ని వితరణ చేశారు.ఈ సందర్బంగా ఆలయ కమిటీ చైర్మన్ గోనెల సమ్మన్న ముదిరాజ్ మాట్లాడుతూ ఇక్కడ స్వయంభూ వెలసిన శ్రీ పెద్దమ్మ తల్లి భక్తుల కోరిన కోరికలు తీర్చే ఇలవేల్పుగా కొలువబడుతుందని, పర్యావరణాన్ని రక్షించే దిశగా ఇక్కడ ఎలాంటి పేపర్ ప్లేట్లు గాని, డిస్పోజల్ గ్లాసులు గాని వాడకుండా మోదుగాకుల ఇస్తార్లలో భోజనం వడ్డిస్తూ పర్యావరణాన్ని రక్షి స్తున్నామని అన్నారు. ఈ చక్కటి కార్యక్రమానికి దాతలు ముందుకు వచ్చి మాకు సహకరించాలని కోరారు. అనంతరం గణేష్ కళాబృందం వారి ఆధ్వర్యంలో రాత్రి 8 గంటల నుండి 10 గంటల వరకు భజన కార్యక్రమం నిర్వహిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఫౌండేషన్ మల్లా రెడ్డిపల్లి వ్యవస్థాపక అధ్యక్షులు గోనెల సమ్మన్న ముదిరాజ్, గణేష్ కళాబృం దం అధ్యక్షులు గోనెల పెద్దన్న ముదిరాజ్, అమ్మ ఫౌండేషన్ గౌరవ అధ్య క్షులు కొలిపాక రామస్వామి, సభ్యులు బండారి సందీప్, కొలిపాక ఎల్లయ్య, యక్షగాన కళాకారుడు కర్రె స్వామి యాదవ్, కర్రె లచ్చయ్య, పూదరి సంపూర్ణ,గోనెల స్వరూప, సింగతి స్వరూప పాల్గొన్నారు.

## హాస్టళ్లను తనిఖీ చేసిన అధికారులు

**సూర్య ఇబ్రహీంపట్నం**



ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం,బీసీ బాలుర హాస్టల్ మోడల్ స్కూల్ హాస్టల్‌లను అధికారులు ఆక స్మికంగా తనిఖీ చేశారు.శుక్రవారం కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో తహసిల్దార్ వరప్రసాద్ తనిఖీ చేసి స్టాకు రిజిస్టర్లను స్టోర్ గది బియ్యం పప్పు నూనెలను పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో భోజనాన్ని పరిశీలించి విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనాన్ని చేశారు. బీసీ బాలుర హాస్టల్లో ఎంపీడీవో చంద్రశేఖర్ తనిఖీలు చేసి విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. మోడల్ స్కూల్ హాస్టల్ ను ఆర్ఐ రేవంత్ రెడ్డి తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ బాలుర వార్డెన్ నరేందర్ రెడ్డి, కేజీబీవీఎస్ఓ రజిత పాల్గొన్నారు.

# కవితకు చంద్రబాబును విమర్శించే స్థాయి లేదు

## - టీడీపీ మాజీ జిల్లా అధ్యక్షుడు అక్కపాక తిరుపతి

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

ఎమ్మెల్సీ కవితకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడుని విమర్శించే స్థాయి లేదని తెలుగుదేశం పార్టీ పెద్దపల్లి జిల్లా మాజీ అధ్యక్షుడు అక్కపాక తిరుపతి తీవ్రంగా ఖండించారు.బనకచర్ల వ్యవహారంపై కవిత చేసిన వ్యాఖ్యలపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.శుక్రవారం జిల్లా కేంద్రంలోని టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో టీడీపీ మాజీ అధ్యక్షుడు అక్కపాక తిరుపతి మాట్లాడుతూ లిక్కర్ కుంభకోణంలో తీహార్ జైలులో చిప్పకూడు తిన్న కవిత,చంద్రబాబు నాయుడుపై విమర్శలు చేయడం అవివేకమని అన్నారు. సముద్రంలోకి వృథాగా పోతున్న గోదావరి వరద నీటిని రాయలసీమ, పల్నాడు ప్రాంతాలకు అందించే లక్ష్యంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పోలవరం-బనకచర్ల లింక్ ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టిందని, దీనిపై అర్థవంతమైన చర్చ జరగాలని ఆయన



కోరారు.బిర్యానీ,రొయ్యల పులుసుల గురించి కవిత మాట్లాడటం హాస్యాస్పదమని విమర్శించారు.చంద్రబాబు నాయుడుని విమర్శించే ముందు కవిత ఆత్మవిమర్శ చేసుకోవాలని సూచించారు.తెలంగాణ సమాజంలో లిక్కర్ చిచ్చు పెట్టిన కవిత సొంత కుటుంబాన్ని కూడా వదలకుండా చిచ్చుపెట్టి రాజకీయ పబ్బం గడుపుకునే ప్రయత్నం చేస్తున్నారని ఆయన ఘాటుగా వ్యాఖ్యానించారు.రాయలసీమను రతనాలసీమగా మారుస్తామని చెప్పింది కవిత తండ్రి కేసీఆర్ కాదా అని ప్రశ్నించారు.రోజా ఇంటికి వెళ్లి చేపల పులుసు తిన్న ఆనాడు చేసిన వాగ్దానాలు మరిచిపోయారా అని నిలదీశారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పాలన విధ్వంసం, కాళేశ్వరం అక్రమాలు,అలాగే కేటీఆర్ ఫార్ములా రేస్,డ్రగ్స్ దందా,ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై కవిత స్పందిస్తే బాగుంటుందని డిమాండ్ చేశారు.తెలుగుదేశం పార్టీ ఇచ్చిన పాఠాలు నేర్చుకునే కేసీఆర్ ముఖ్యమంత్రి అయ్యారని, రేవంత్ రెడ్డి కూడా ఈ పార్టీ నుండే వచ్చారని ఆయన గుర్తు చేశారు. తెలంగాణ సెంటిమెంట్ పేరిట అధికారంలోకి వచ్చి అనేక కుంభకోణాలు చేసిన కుటుంబానికి అంతకు మించి ఏం తెలుస్తుందని కవితను ఉద్దేశించి విమర్శించారు. చంద్రబాబు నాయుడుపై కవిత చేసిన వాక్యాలను ఉపసంహరించుకొని క్షమాపణ చెప్పాలని లేదంటే తగిన గుణపాఠం చెప్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో పెద్దపల్లి మున్సిపల్ అధ్యక్షుడు కొప్పుల మురళి, ప్రధాన కార్యదర్శి పెర్క శ్రీనివాస్ పాల్గొన్నారు.

# కొత్తగా కట్టుకున్న దుకాణాలను కూల్చివేయడం సరికాదు

## - బాధితులకు నష్టపరిహారం చెల్లించాలి - మాజీ శాసనసభ్యులు కోరుకంటి చందర్

**సూర్య-గోదావరిఖని**

పట్టణ ప్రధాన చౌరస్తాలో ఇటీవల దుకాణాలు కోల్పోయిన కొంతమంది చిరు వ్యాపారులు కొత్తగా ఏర్పాటు చేసుకున్న నిర్మాణాలను మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు కూల్చి వేయడం పట్ల రామగుండం మాజీ శాసనసభ్యులు కోరుకంటి చందర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు శుక్రవారం ప్రధాన చౌరస్తాలో కూల్చి వేసిన నిర్మాణాలను చందర్ పరిశీలించారు. ఈ కూల్చివేతల ద్వారా నష్టపోయిన బాధితులతో మాట్లాడి వారికి నేనున్నానంటూ భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా చందర్ మాట్లాడుతూ రామగుండం పారిశ్రామిక ప్రాంతంలోని చిరు వ్యాపారులంతా తమ దుకాణాలు మున్సిపల్ అధికారులు ఎప్పుడు వచ్చి కూలుస్తారో అనే భయాందోళనలో ఉన్నారని అన్నారు. దుకాణాలు కూల్చడం, ప్రత్యామ్నాయంగా కొత్తగా నిర్మించుకున్న



నిర్మాణాలను సైతం మళ్ళీ కూల్చడం పై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. కొత్తగా నిర్మించుకున్న చిరు వ్యాపారుల చిరు షెడ్లను కూల్చిన విషయంలో ఎవ్వరు బాధ్యత వహిస్తారని, వీరికి ఎవ్వరు న్యాయం చేస్తారని ప్రశ్నించారు. నెల రోజుల పాటు చిరు వ్యాపారులు కొత్తగా నిర్మాణాలను ఏర్పాటు చేసుకుంటున్న విషయం తెలిసిన మున్సిపల్ అధికారులు నిర్మాణాలు పూర్తి అయ్యే వరకు చూసి కూల్చడంలో అంతర్యం ఏమిటని ప్రశ్నించారు. నిరాశ్రయులైన చిరు వ్యాపారులకు షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం పూర్తి అయ్యేంత వరకు తాత్కాలికంగా వారికి మరొకచోట వ్యాపారాలు చేసుకునే విధంగా అవకాశం కల్పించడంతో పాటు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ కమిషనర్ కు బాధితులతో కలిసి చందర్ వినతి పత్రం అందజేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు గోపు ఐలయ్య యాదవ్, నారాయణదాసు మారుతి, జె.వి.రాజు, కల్వచర్ల కృష్ణవేణి, ఐత శివ కుమార్, బొడ్డుపల్లి శ్రీనివాస్, అచ్చె వేణు, తోట వేణు, బొబ్బిలి సతీష్, దొమ్మేటి వాసు, సట్టు శ్రీనివాస్, బుర్ర వెంకన్న, కొడి రామకృష్ణ, కుమార్ నాయక్, ఆవునూరి వెంకటేష్, కిరణ్ జీ, తిమోతి, ఆడెపు శ్రీనివాస్, చింటూ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ జెండా గద్దెల నిర్మాణానికి భూమి పూజ

**సూర్య. ఇల్లంతకుంట**



మండలంలోని గ్రామాల్లో ఎమ్మార్పిఎస్ జెండా గద్దేల నిర్మాణానికి మండల ఏమ్మార్పిఎస్ అధ్యక్షులు మంద రాజు మాదిగ ఆధ్వర్యంలో శుక్రవారం భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించి పనులు ప్రారంభించారు.ఏమ్మార్పిఎస్ వ్యవస్థాపకులు,జాతీయ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు జూలై 07 తేదీన నిర్వహించబోయే 31వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొనిఅన్నీ గ్రామాల్లో జెండా గద్దెలు నిర్మించి,పండగ వాతావరణం కలిగించేలా ఎమ్మార్పీఎస్ జిల్లా ఇంచార్జి పుట్ట రవి మాదిగ సూచనలతో రామోజీపేటలో ప్రారంభించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు బెజ్జెంకి రవి, మండల సావనపెల్లి నాంపల్లి, కాసుపాక సురేష్, బొడ్డు వెంకటేశం, సీనియర్ నాయకులు పసుల వెంకన్న, గ్రామ కమిటీ సభ్యులు. బుత్కూరి ఆంజనేయులు, మధు, రవి,తిరుపతి, మల్లయ్య,మాదిగ కుల బాంధవులు పాల్గొన్నారు.

# నూతన ఎస్సైగా రమాకాంత్ బాధ్యతల స్వీకరణ

**సూర్య గంభీరావుపేట**

గంభీరావుపేట మండల పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్‌గా నేరెళ్ల రమాకాంత్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ, మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తామన్నారు. అసాంఘిక కార్యక్రమాలు జూదం, అక్రమ మద్యం తదితర వాటిపై ప్రత్యేక దృష్టి



సారిస్తామన్నారు. పోలీస్ సిబ్బంది నూతన ఎస్సైకి శుభాకాంక్షలు తెలిపారు. ఇక్కడ ఇదివరకు పనిచేసిన ఎస్ఐ ప్రేమానందం డిసిఅర్బీకి బదిలీపై వెళ్లారు.

# డాక్టర్ చెన్నాడి రవీందర్ రావు కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్సీ కవిత

**సూర్య బోయినపల్లి**



డాక్టర్ చెన్నాడి రవీందర్ రావు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా ఎమ్మెల్సీ కవిత శుక్రవారం బోయినపల్లి మండలం కోరెం గ్రామానికి వెళ్లి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వైద్య రంగంలో వారు చేసిన సేవలను కొనియాడరు. వారి వెంట మాజీ ఎంపీ వినోద్ కుమార్,మాజీ ఎమ్మెల్సీ సుధాకర్ రావు, డాక్టర్ అమిత్ రావు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులున్నారు.

# నిరుపేదల సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యం

**సూర్య. ఇల్లంతకుంట**



నిరుపేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని మండల కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు వెలిచాల జ్యోతి అన్నాది.శుక్రవారం మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులతో కాంగ్రెస్ మహిళలు, నాయకులు కలిసి గత ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పది సంవత్సరాలు బి ఆర్ ఏస్ అధికారం వుండి ఏ ఒక్క ఊరిలోనైనా డబుల్ బెడ్ రూమ్ ఇచ్చిన దాఖాలాలు వున్నాయా ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక అర్హులైన లబ్ధిదారులందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చిన చరిత్ర అన్నారు. పది సంవత్సరాలు బీఆర్ఎస్ పార్టీ జెండా మోసిన కొన్ని గ్రామ శాఖ అధ్యక్షుడికి కూడా ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చినట్లు గుర్తు చేశారు.ఎమ్మెల్యే డా.కవ్వంపల్లి సత్యనారాయణ నియోజకవర్గంలో కుల, మతం చూడట్లేదని, పార్టీలకతీతంగా అర్హులైన లబ్ధిదారులందరికీ ఇస్తామని ఇచ్చిన మాటకు కట్టుబడి ఘనత వుందన్నారు. మాజీ ఎమ్మెల్యే డా.రసమయి బాలకిషన్ విమర్శలు మానుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల మహిళా కార్యవర్గ సభ్యులు చిక్కుడు పద్మ,జ్యోతి, కావ్య, ముత్తవ్వ, మాజీ ఎంపీటీసీ పుష్పలత తదితరులున్నారు.

# ఇందిరా మహిళా శక్తి యూనిట్లతో మహిళల ఆర్థికభివృద్ధి

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల రూరల్ మండలంలోని తాటిపల్లి, చల్‌గల్, అంతర్గం గ్రామాల్లో మహిళ సంఘాల సభ్యులు ఏర్పాటు చేసుకున్న వివిధ యూనిట్లను జిల్లా సెర్ప్ ఎపిడీ సునీత శుక్రవారం పరిశీలించారు. చలగల్ గ్రామంలో పి.యం.ఎఫ్. యం.ఇ. ద్వారా ఏర్పాటు చేసిన పిండి గిర్నీ, అల్లం, వెల్లుల్లి, కారం, పసుపు యూనిట్లను,డైరీ యూనిట్ ని,అంతర్గం గ్రామ సభ్యురాలు డి-మార్ట్ వద్ద ఏర్పాటు చేసిన టీ, టిఫిన్, బిర్యానీ హోటల్ తదితర యూనిట్ల ను సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు మహిళ సంఘాల సభ్యులు ఆదాయభివృద్ధి కార్యక్రమాలు ఏర్పాటు చేసుకోవాలని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు అందజేస్తున్న పలు సంక్షేమ పథకాలకు సంబందించి జిల్లా గ్రామీణభివృద్ధి శాఖ అధికారి పర్యవేక్షణ లో మహిళ శక్తి కార్యక్రమాల ద్వారా అభివృద్ధి చెందెల సెర్ప్ సిబ్బంది తో ప్రణాళికలు రూపొందించి బ్యాంక్ లింకేజి, స్త్రీనిధి, గ్రామ సంఘం రుణాలు, ఇతర సబ్సిడీ రుణాల ద్వారా అందించి యూనిట్స్ ఏర్పాటు చేయించి మహిళల ఆర్థికాభివృద్ధి కి పాటు పడేలా చేయడం జరుగుతుందని అన్నారు. అలాగే వి.ఓ.ఏ.ల ద్వారా ఉల్లాస్, టాస్ ఆన్లైన్ లో నమోదు ప్రక్రియను పరిశీలించడం జరిగింది.వారితో నాన్ ఫామ్ డి.పి.యం. వెంకటేశం, మండల ఎపియం వి. గంగాధర్, సీ. సీ. పి. గంగారాం, వి.ఓ.ఏ.లు లౌక్య, విజయ, యూనిట్ సభ్యులు ఉన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేయాలి

## - కోరుట్లలో ప్రభుత్వ ఉర్దూ మీడియం పాఠశాలను పరిశీలించిన ఎంపీడీవో

**సూర్య కోరుట్ల ప్రతినిధి**



కోరుట్ల పట్టణంలోని ప్రభుత్వ మీడియం పాఠశాలలో విద్యార్థుల సౌకర్యార్థం మెరుగైన మౌలిక వసతుల కల్పనకు కృషి చేయాలని పట్టణ అధ్యక్షుడు అబ్దుల్ రఫీ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శుక్రవారం కోరుట్ల పట్టణంలోని ఉర్దూ మీడియం పాఠశాలను స్థానిక ఎంపీడీవో రామకృష్ణతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా అబ్దుల్ రఫీ మాట్లాడు తూ ఈ పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు టాయిలెట్స్ సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని మధ్యాహ్న భోజనం చేసేందుకు కిచెన్ తోపాటు హాల్ నువ్వు నిర్మాణం చేయించాలని ఎంపీడీవో దృష్టికి తీసుకెళ్లారు. విద్యార్థులకు ఈ పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేయాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో స్థానిక పాఠశాల ఉపాధ్యాయులు, ఎంఐఎం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# టీబి చాంపియన్ శిక్షణ కార్యక్రమం

**సూర్య ఎండపల్లి**

మండలంలోని అంబారీపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో టీవీ చాంపియన్ శిక్షణ కార్యక్రమం జరిగినది,శిక్షణ కార్యక్రమం లో భాగంగా డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ శ్రీనివాస్ పాల్గొని,టీబి చాంపియన్స్ గ్రామాల్లో ఇవ్వవలసిన శిక్షణ శిక్షణలో భాగంగా టీబి రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు టీబితో బాధింపబడుతున్నటువంటి వారు తీసుకోవాల్సిన జాగ్రత్తలు,మందుల గురించి, చేసుకోవాల్సిన పరీక్షల గురించి విలువైన




సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ లవన్ కుమార్, సూపర్వైజర్, ఏఎన్ఎంలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# జీలుగ, పచ్చి రొట్ట ఎరువుతో లాభాలు

**సూర్య, హుజురాబాద్**



జీలుగ, పచ్చి రొట్ట ఎరువుల ద్వారా రైతులకు అనేక లాభాలు ఉన్నాయని హుజురాబాద్ ఏడిఏ జి. సునీత అన్నారు. హుజురాబాద్ మున్సిపాలిటి పరిధి ఇప్పలనర్సింగాపూర్‌లో పలు పంట క్షేత్రాలను శుక్రవారం ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా జీలుగ సాగు చేసి వరిలో కలియ దున్నుట వలన కలుగు లాభాలు గురించి ఆమె రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పచ్చి రొట్టె ప్రాథమికంగా నేలకు పోషకాలను అందిస్తుందని, అంతే కాకుండా సేంద్రియ పదార్థాన్ని పెంపొందిస్తుందని అన్నారు. పచ్చిరొట్టె పంటను 30 నుండి 40 రోజులప్పుడు పూత దశలో నేలలో కలియ దున్నడం వలన నెలలో పోషకాలు, సేంద్రియ పదార్థం పెంపొంది నీటిని నిలుపుకొనే శక్తి పెరుగుతుందని, మొక్కల వేర్లు బాగా వృద్ధి చెందుతాయని అన్నారు. ఒక ఎకరం భూమిలో పచ్చి రొట్టె ఎరువుల పంటలను సాగు చేసి భూమిలో కలియదున్నడం వలన ఎకరాకు సిఫారసు చేసిన యూరియాలో ఒక బ్యాగ్ యూరియాను తగ్గిచ్చుకోవచ్చునని అన్నారు. వరిలో సమగ్ర ఎరువుల వాడకంలో కాంప్లెక్స్ ఎరువులు పై పాటుగా వాడకూడదని అధిక ధర వుందని పొటాష్ ని వాడడం తగ్గించారని, నాటు వేసిన 30 రోజులు లోపు పొటాష్ వేయాలని తెలియజేశారు. వరిలో కాండం తొలుచు పురుగు ఉధృతి ఎక్కువగా ఉంటుందని, నివారణకు ఒకసారి కార్టాఫ్ హైడ్రోక్లోరైడ్ 2 గ్రాములు లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలని అన్నారు. వరి సాగు చేయు రైతులు వానాకాలం వరి పంటను నెలకు దగ్గరగా కోసి యాసంగిలో తప్పకుండా విత్తన శుద్ధి చేయాలని అన్నారు. నాటువేసే ముందు నారు ఆకు కోనలు కత్తిరించి నాటలన్నారు. పంటలకు కావలిసిన వివిధ పోషకాలలో భాస్వరం చాలా ముఖ్యమైనదని, ఈ పోషకం వేర్ల పెంపకం, మొక్క ఎదుగుదలకు చాలా అవసరం అని అన్నారు. రైతులు ఈ పోషకాన్ని డిఏపి, భాస్వరం కలిగిన కాంప్లెక్స్ ల ద్వారా పంటలకు అందిస్తున్నారని అన్నారు. భాస్వరం భూమిలో వేసినప్పుడు త్వరగా పంటకు లభ్యము కానీ రూపములోకి మారిపోతుందని, ఈ కారణం చేత, పలు దశాబ్దాలుగా రైతులు విచక్షణారహితంగా వాడుతున్న భాస్వరపు ఎరువుల వినియోగ నిల్వలు మన నేలల్లో ఉన్నాయని, పరిశోధనలలో ఈ భాస్వరాన్ని కరిగించే జీవన ఎరువులను వాడినప్పుడు కనీసం ఒక బస్తా డిఏపి హెక్టారుకు తగ్గించి ఏ మాత్రం తక్కువ కాకుండా దిగుబడులు పొందవచ్చని అన్నారు. భాస్వరపు జీవన ఎరువులు అన్ని పంటలల్లో వాడవచ్చని, వాడినప్పుడు వాటి ఫలితాలను పొందడానికి భూమిలో అనువైన సేంద్రియ పదార్థ లభ్యత, భూమిలో తేమ చాలా అవసరం అని, భాస్వరపు జీవన ఎరువులను ఒకటి భూమిలో వేసే పద్దతి, రెండు విత్తనానికి పట్టించే పద్ధతిల గురించి తెలుసుకోవాలని అన్నారు. మెదటగా భూమిలో వేయు పద్దతిలో ఎకరానికి 2 కిలోల పొడి ఎరువు లేదా 200 మీ.లి. ద్రవ జీవన ఎరువును సుమారుగా 100 నుండి 200 కిలోల పశువుల ఎరువుతో గాని, వానపాముల ఎరువుతో గాని కలిపి పంట పొలాల్లో వేయాలని, వరిలో నాటు వేసిన తర్వాత 3 నుండి 7 రోజుల వ్యవధిలో వేదజల్లవచ్చునని అన్నారు. మరొక పద్ధతి విత్తనానికి పట్టించే పద్ధతి ఒక ఎకరానికి సరిపడే విత్తనాన్ని 200 గ్రా. పొడి జీవన ఎరువు లేదా 200 మీ.లి. ద్రవ జీవన ఎరువును సమ మోతాదులో 10 శాతము చక్కర లేదా బెల్లం ద్రావణాన్ని కలిపి విత్తనానికి పట్టించి 30 నిమిషాల పాటు నీడలో ఆరబెట్టి విత్తుకోవాలని అన్నారు. జీవన ఎరువులను విత్తనాలను విత్తే ముందే మాత్రమే విత్తనాలకి పట్టించాలని తెలిపారు. వరి కోత తరువాత వరి గడ్డిని కల్చవద్దని, కాలబెడితే పర్యావరణ ముప్పుకు దారి తీస్తుందని, వరి గడ్డిని కాల్చడం వల్ల పోషకాలు నాశనమై భూసారం తగ్గిపోతుందని, నేలలో సేంద్రియ పదార్థం తగ్గుతుందని, వాతావరణ కాలుష్యం కూడా ఎక్కువవుతుందని తెలిపారు. రైతులకు ఆరోగ్య సమస్యలు కూడా వస్తాయని, కాల్చడం వల్ల అగ్ని ప్రమాదాలు కూడా జరగడం మనం చూస్తుంటామని తెలిపారు. గడ్డి అవసరమగు పశుగ్రాసానికి సేకరించేందుకు ట్రాక్టర్ తో నడిచే బేలర్ లాంటివి అందుబాటులో ఉన్నాయన్నారు. గడ్డిని ముక్కలు ముక్కలు గా చేయుటకు మల్చర్ యంత్రంలు అందుబాటులో ఉన్నాయన్నారు. గడ్డి అవసరము లేనిచో దమ్ము సమయములో వెస్ట్ డికంపోజర్ ద్రవంను వాడి భూమిలో మురుగు పెట్టాలన్నారు. ఇలా మురుగపెడితే నేలకు సేంద్రియ కర్బనం తయారై నేల సంరక్షణ కు దోహదపడునని అన్నారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి నిఖిల్, జీకే రైతు మిత్ర సమన్వయ సమితి రాష్ట్ర అధ్యక్షులు గూడూరు స్వామి రెడ్డి, రైతులు చైతన్య రెడ్డి, కాటిపెల్లి సంజీవ రెడ్డి, కాటిపెల్లి కిషన్ రెడ్డి, మెరుగు కనకయ్య, ఆరె రామచంద్రం, బొరగాల రాజయ్య పాల్గొన్నారు.

# మాదిగల ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయండి

**- మాదిగ అఫిషియల్స్ అండ్ ప్రొఫేషనల్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు రాజగోపాల్, దేవేందర్‌లు**

**సూర్య ధర్మపురి**



మాదిగ అఫిషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సౌజన్యంతో ఉమ్మడి కరీంనగర్ జిల్లా సమస్త మాదిగల ఆద్వర్యంలో ఈ నెల 29న నిర్వహించే మాదిగల ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని మాదిగ అఫిషియల్స్ అండ్ ప్రొఫేషనల్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు రాజగోపాల్, దేవేందర్‌లు కోరారు. అంబేద్కర్ చౌక్ వద్ద కార్యక్రమ గోడ పత్రికను ఆవిష్కరించారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలోని అల్గునూర్ ఏఎంఆర్ ఉన్నతి కన్వె న్షన్‌లో నిర్వహించే ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా రాష్ట్ర సాంఘిక, మైనారిటీ, గిరిజన సంక్షేమశాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ హాజరవుతున్నారనీ తెలిపారు. ఈ సందర్భంగా వారిని ఘనంగా సన్మానించుకోవడం జరుగుతుందన్నారు. ఇటీవల వెలువడిన రాష్ట్ర మంత్రివర్గ విస్తరణ లో మాదిగ జాతి గర్వపడే విధంగా సామాజిక న్యాయంలో భాగంగా ధర్మపురి నియోజకవర్గ శాసనసభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌కు రాష్ట్ర క్యాబినెట్లో మంత్రిగా అవకాశం ఇవ్వడం చాలా సంతోషమని అన్నారు. ఈ సందర్భంగా మంత్రి కావడానికి సహకరించినటువంటి ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ పెద్దలందరికీ కూడా ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామని అన్నారు. ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో అత్యధిక సంఖ్యలో మాదిగ సోదరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు చిలుముల లక్ష్మణ్, అరికెల్ల సతీష్, రాయిల్ల రవి, బొల్లారపు పోషన్న, చిట్యాల నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ జండా గద్దె నిర్మాణానికి శంఖు స్థాపన

**సూర్య ఎండపల్లి**



ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రతి మండల కేంద్రం లో ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరించాలనే లక్ష్యం తో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మ శ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు, మండల కేంద్రం లో,ఎమ్మార్పీఎస్ జగిత్యాల జిల్లా ఇన్చార్జ్ చెన్నూరు శ్రీనివాస్, ఉమ్మడి వెల్గ టూర్ మండల అధ్యక్షులు చేన్న కుమారస్వామిల ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ జెండా గద్దె నిర్మాణానికి శంఖు స్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి వడ్కాపురం అశోక్, మండల కార్యదర్శి ఎనగందుల సంతోష్, సోషల్ మీడియా కన్వీనర్ బచ్చల వినయ్, గ్రామ శాఖ అధ్యక్షులు కనుకుట్ల రఘు అరెల్లి అనిల్, చిలుక అనిల్, ఎమ్మార్పీఎస్ నాయకులు మహేష్, అజయ్, బన్ను ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## రోడ్ల పై కేజీ వీల్స్ ట్రాక్టర్‌లను నడుపుతే కఠిన చర్యలు

**సూర్య ఎలిగేడు**



రహదారులపై కేజీ వీల్స్ వాహను నడుపుతే కఠిన చర్యలు తప్పవని తహసీల్దార్ యాకన్నా, ఎస్ఐ సత్య నారాయణలు అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు స్థానిక ఎంపిడివో కార్యలయం రెండవ సారి ట్రాక్టర్స్, ఎక్స కవేటర్ యజమానులతో అత్యవసరంగా సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ట్రాక్టర్స్ రహ దారులపై తిరిగి పట్టుబడితే మొదటిసారి 5 వేలు, 2వ సారి 10 వేలు, 3వ సారి 20 వేలతో పాటు సంబందిత చట్టాల ప్రకారం జరిమానా విధిస్తామన్నారు.ఎవరు కూడా కేజీ వీల్స్‌తో నడుప వద్దన్నారు. వాటితో రోడ్లు శాశ్వతంగా పాడవుతున్నాయని, గుంతలు అధికంగా ఏర్పడి ప్రమాదాలు సైతం జరుగుతున్నాయని వారు తెలిపారు. ఈ సమావేశంలో ఎంపిడివో భాస్కర్ రావు,ఆర్ఐ చంద్రశేఖర్, హెచ్‌సి శ్రవణ్ కుమార్‌తో పాటు 12 గ్రామాల ట్రాక్టర్స్ యజమానులు పాల్గొన్నారు.

## పట్టణంలో పారిశుద్ధ్య పనులు నిర్వహించాలి

**సూర్య,రాయికల్**



సీజనల్ వ్యాధులు ప్రబల కుండా పట్టణంలో పకద్బందీగా పారిశుద్ధ్య పనులు నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్, పురపాలక సంఘం ప్రత్యేక అధికారిని బి.ఎస్.లత సంబంధిత అధికారులకు సూచించారు. రాయికల్ పట్టణంలోని వివిధ వార్డులలో నిర్వహిస్తున్న పారిశుద్ధ్య పనులను,సిడిఎం.ఏ.కి ప్రతిపాదించిన అభివృద్ధి పనులను,మంచి నీటి బావులను అడిషనల్ కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా వర్షాకాలం సందర్భంగా తీసుకోవాల్సిన పలు చర్యల గురించి అధికారులతో చర్చించి, పట్టణంలో పారిశుద్ధ్య పనులు పకద్బందీగా నిర్వహించాలని,క్లోరినేషన్ చేసిన నీటిని సరఫరా చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ టి.మనోహర్,తహసీల్దార్ నాగార్జున,మున్సిపల్ మేనేజర్ బి.వెంకటి, ఏ.ఈ.లక్ష్మి, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## అనారోగ్య సమస్యతో వ్యక్తి ఆత్మహత్య


**సూర్య ధర్మపురి**



అనారోగ్య సమస్యతో జీవితంపై విరక్తి చెంది వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన ధర్మపురి మండలంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం మండలంలోని దోనూరు గ్రామానికి చెందిన జంగం మల్లేష్‌కు మూడు సంవత్సరాల క్రితం భయాంద్రం అనే వ్యాధి సోకింది. ఈ మూడు సంవత్సరాలలో నాలుగు సార్లు సర్జరీ చేయించుకున్నా జబ్బు నయం కాకపోవడంతో జీవితంపై విరక్తి చెంది ఈనెల 17న మూత్రవిసర్జనకు వెళ్తానని ఇంటి నుండి బయటకు వెళ్లి తనతో పాటు తీసుకెళ్లిన గడ్డి మందును తాగుతుండగా తన కొడుకు రోహిత్ చూసి నాన్న గడ్డి మందు తాగాడని అరవడంతో మృతుని భార్య గంగవ్వ వెళ్లి తన భర్త చేతిలో ఉన్న గడ్డి మందును లాక్కొని విసిరేసింది. ఆ తర్వాత అక్కడున్న వారికి విషయం తెలపడంతో హుటాహుటిన 108కి ఫోన్ చేసి జగిత్యాలలోని శ్రద్ధ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌లోని నిమ్స్ హాస్పత్రికి తరలించగా 6 రోజుల చికిత్స తర్వాత ఈనెల 26న మృతి చెందినట్లు తెలిపారు. మృతుని భార్య గంగవ్వ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఉదయ్ కుమార్ తెలిపారు.

## అంగవైకల్యాన్ని దాటి నృత్యంలో రాణిస్తున్న అంజనశ్రీకి ఘన సన్మానం

**సూర్య,రాయికల్**




అంగవైకల్యాన్ని అధిగమించి శాస్త్రీయ నాట్యంలో ఉత్తమ ప్రతిభ కనబరుస్తున్న కుమారి అంజనశ్రీకి లింగమ్మ రాజేశ్వర్ రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రగతి హైస్కూల్ లో ఘనంగా సన్మానం చేశారు.స్కూల్ యాజమాన్యం,అధ్యాపకులు, విద్యార్థులు అంజనశ్రీ ప్రతిభకు మన్ననలు తెలిపారు.ఆమెను చూసి 'జూనియర్ సుధా చంద్రన్' అంటూ పలువురు అభినందించారు.అంగవైకల్యంతోనూ తన కలలను వదలకుండా, నృత్యంలో నైపుణ్యాన్ని పెంపొందించుకుంటూ అందరి గుండెల్లో స్థానం సంపాదించుకున్న అంజనశ్రీ ప్రయాణం ప్రతి విద్యార్థికి,ప్రతి కళాభిమానికి ప్రేరణగా నిలుస్తుందని చైర్మన్ ఎ. మచేందర్ రెడ్డి పేర్కొన్నారు.సంప్రదాయ నాట్యాన్ని ప్రతిష్టాత్మకంగా కొనసాగిస్తున్న అంజనశ్రీకి వేదికపై సన్మానంతో పాటు ప్రత్యేక అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రగతి ప్రిన్సిపాల్ బాలె శేఖర్,యోగ గురువు రాజారెడ్డి,మచ్చ దేవదాస్,బొమ్మకంటి గౌతమి,ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

## సింగరేణి లో 39 ఏళ్లు గణేశం సేవలు గణనీయం

**- టీబీజీకేఎస్ యూనియన్ అధ్యక్షులు మిర్యాల**

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థలో 39 ఏళ్లు కామెర గణేశం సేవలు గణనీయమని టీబీజీకేఎస్ యూనియన్ అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి అన్నారు. సెంటినరీ కాలనీలో కామెర గణేశం పదవి విరమణ కార్యక్రమం, 41వ వివాహ దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టిబిజికెఎస్ అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి హాజరై వారిని శాలువాతో సన్మానించారు. పదవీ విరమణ అనంతరం శేష జీవితం గడపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాగెల్లి సాంబయ్య, పింగళి సంపత్ రెడ్డి, ప్రదీప్ రావు, చెలుకల జవహర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆడబిడ్డల కాన్పు కష్టాలు తీర్చిన చరిత్ర

# మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుదే

**- మంథనిలో మాతాశిశు ఆస్పత్రి నిర్మాణం పేదలకు వరం - బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఏగోళపు శంకర్ గౌడ్**

**సూర్య మంథని**



గ్రామీణ ప్రాంతాల్లోని పేదింటి ఆడబిడ్డల కాన్పు కష్టాలను తీర్చిన చరిత్ర మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్‌కే దక్కుతుందని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు ఏగోళపు శంకర్ గౌడ్, బహు జన సేన రాష్ట్ర ఉపాధ్యక్షులు తగరం శంకర్‌లాల్ అన్నారు. శుక్రవారం మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూ కర్ ఆదేశాల మేరకు మంథని పట్టణంలోని మాతా శిశు ఆస్పత్రిని సందర్శించి ఆడబిడ్డలకు అందుతున్న సేవలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలో ప్రసవించిన ఆడబిడ్డలకు పండ్లు అందజేశారు. అలాగే వైద్యసేవలు అంది స్తున్న డాక్టర్, నర్స్‌లను ఘనంగా సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ గతంలో ఆడబిడ్డ లు కాన్పుల కోసం వందల కిలోమీటర్లు వెళ్లాల్సి వచ్చేదని, లక్షలాది రూపాయలు వైద్యం కోసం ఖర్చు చేసేవారని తెలిపారు. మంథని ఎమ్మెల్యేగా పుట్ట మధూకర్ ఎన్నికైన తర్వాత పేదింటి ఆడబిడ్డల కాన్పు కష్టాలను చూసి అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్‌తో మాట్లాడి మంథనిలో మాతాశిశు ఆస్పత్రి నిర్మించి వైద్యులను నియ మించారని తెలిపారు. మూడేళ్ల పాటు ఎంతో మంది పేద ఆడబిడ్డలకు ఉపయోగకరంగా మారిన వైద్యశాల కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తర్వాత వైద్యులు లేక మళ్లీ ఆడబిడ్డలకు కష్టాలు మొదలయ్యాయని అన్నారు. ఈ క్రమంలో మళ్లీ ప్రతిపక్ష నేతగా పుట్ట మధూ కర్ ప్రభుత్వం దృష్టికి సమస్యను తీసుకెళ్లగా వైద్యుల నియామకం జరిగిందని,తిరిగి మళ్లీ ఆడబిడ్డలు ఈ ఆస్పత్రిలోనే కాన్పులు చేయించు కుంటున్నారని తెలిపారు. అధికారంలో ఉన్నా లేకున్నా పుట్ట మధూకర్ పేద ప్రజల గురించే ఆలోచన చేస్తారనే విషయాన్ని ప్రతి ఒక్కరు గమనించాలని అన్నారు. నియోజకవర్గం లోని పేదలు మాతాశిశు ఆస్పత్రి సేవలను సద్వినియో గం చేసుకోవాలని, అలాగే ఆస్పత్రికి వచ్చే పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ తండ్రి మృతి...

**- పలువురు నాయకుల పరామర్శ**

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం రత్నాపూర్ మాజీ సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు తండ్రి కొండు సత్యనారాయణ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఈ కార్యక్రమంలో రత్నాపూర్ మాజీ ఉపసర్పంచ్ దుబ్బాక సత్య రెడ్డి, మాజీ ఎంపీటీసీ ధర్మల రాజా సంపత్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పూదరి సత్యనారాయణ, మాజీ కో ఆప్షన్ సభ్యులు వేగోళపు మల్లయ్య, తహసీల్దార్ బి.దత్తు ప్రసాద్ రావు,కొండు రవీందర్ రావు హెచ్.డీ కంపెనీ ఇంచార్జ్ లు హిరన్,భరత్, స్థానిక నాయకులు ఉనుగొండ శ్రీనివాస రావు, ఒడ్నాల.రాధా కృష్ణ, తన్నీరు ప్రదీప్,మైలారం శ్రీనివాస్, కల్వచెర్ల శ్రీనివాస్ తదితరులు కరీంనగర్‌లో వారి కుటుంబాన్ని పరామర్శించారు. అదేవిధంగా స్థానిక నాయకులు కొండు అంజన్న, ముదుసు నర్సయ్య,అంగూరి రమేష్,గుమ్మడి ప్రసాద్, పబ్బా వెంకటేష్, కనవేన కుమార్, విష్ణు భక్తుల వీర స్వామి, సోమారపు కనకయ్య, కూన నగేష్, కట్ట సంతోష్ పాల్గొన్నారు.



## బి ఆర్ ఎస్ పాలనలో ఒక్క రేషన్ కార్డుకు నోచుకోని ప్రజలు

**- కళ్యాణ లక్ష్మి, సీఎం ఆర్ ఎఫ్ చెక్కుల పంపిణీలో ఎమ్మెల్యే**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**





పది సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో ఏ ఒక్క కుటుంబానికి రేషన్ కార్డు లు ఇచ్చిన దాఖలాలు లేవని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు అన్నారు. శుక్రవారం కాల్వశ్రీరాంపూర్ మండల కేంద్రంలోని కే జి ఎన్ ఫంక్షన్ హాల్లో కొత్త రేషన్ కార్డ్స్, కళ్యాణ లక్ష్మి, సీఎంఆర్ఎఫ్ చెక్కు లను లబ్ధిదారులకు ఎమ్మెల్యే విజయ రమణారావు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు మాట్లాడుతూ పది సంవత్సరాలు బి.ఆర్.ఎస్ ప్రభుత్వం నిర్వీర్యం చేసిన రేషన్ కార్డులను మన ప్రజా ప్రభుత్వం అధికారంలోని వచ్చాక కొత్త రేషన్ కార్డులు మంజూరు చేస్తున్నామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రజా పాలన అనే కార్యక్రమంతో పేద ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు . కొత్త రేషన్ కార్డులకు త్వరలోనే సన్న బియ్యం పంపిణీ చేస్తామన్నారు .కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత నేను శాసనసభ్యుడిగా ఎన్నికైన తర్వాత మన నియోజకవర్గంలో ఎలాంటి తరుగు లేకుండా ధాన్యం కొనుగోలు చేసి రైతన్నల మొహంలో చిరునవ్వు చూశా మని తెలిపారు. మన పెద్దపల్లి నియోజకవర్గంలో వడ్ల బోనస్ ఘననీ యంగా జమ చేయడం మనకు గర్వకారణం అన్నారు. కాంగ్రెస్ ప్రభు త్వానికి అన్ని వేళల ప్రజల మద్దతు ఉండాలని ఎమ్మెల్యే విజయరమణ రావు కోరారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, జిల్లా, మండల, గ్రామ స్థాయి నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



## మాదిగల ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయండి

**- ఈనెల 29న కరీంనగర్‌లో జరిగే ఆత్మీయ సన్మానానికి అధిక సంఖ్యలో మాదిగలు తరలి రావాలి**

**సూర్య మంథని**

మాదిగల ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని మాదిగ నాయకులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మంథని అంబేద్కర్ చౌరస్తాలో మాదిగల ఆత్మీయ సమ్మేళనం పోస్ట్ ర్ ను నాయకులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం మాదిగ జాతి ని గుర్తించి ఏ, బి, సి, డి వర్గీకరణ చేసి జిఓ నుకూడా జారీ చేయడం జరిగిందన్నారు. అదే విధంగా మాదిగలను గుర్తించి మంత్రి పదవి కూడా ఇవ్వడం సంతోషకరంగా ఉందని అన్నారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వానికి, సీఎం రేవంత్ రెడ్డి కి,రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కి ప్రత్యేకంగా ధన్యవాదములు తెలిపారు.ఈ నెల 29 న కరీంనగర్ లో మన మాదిగ జాతి బిడ్డ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు ఇటీవల మంత్రి పదవి వచ్చిన సందర్భంగా మాదిగల ఆధ్వర్యంలో ఆత్మీయ సన్మాన మహోత్సవ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింద న్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని మాదిగలు అందరూ రాష్ట్ర ప్రభుత్వ నికి కృతజ్ఞతగా అధిక సంఖ్యలో తరలి వచ్చి ఈ ఆత్మీయ సన్మాన మహో త్సవ కార్యక్రమాన్ని విజవంతం చేయాలనీ కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సి సెల్ డివిజన్ అధ్యక్షులు మంథని సత్యం, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ బూడిద శంకర్, బ్లాక్ కాంగ్రెస్ అధికార ప్రతినిధి వేల్పుల రాజు, ఎస్సి సెల్ మండల అధ్యక్షులు మంథని రాకేష్, ఎంఆర్పిఎస్ జిల్లా నాయకులు బాణయ్య,ఏబిసిడి ఉద్యమ మాదిగ నాయకులు అడ్డురి సంపత్,మాదిగ నాయకులు పాల్గొన్నారు.



## రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ జాయింట్ కన్వీనర్ బండ మాధురికి మంథని కోర్ట్ కాంప్లెక్స్‌లో సన్మానం

**సూర్య మంథని**



రాష్ట్ర ఐటీ, పరిశ్రమ లశాఖ మంత్రి దుద్దిల శ్రీధర్ బాబు ఆశీస్సు లతో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ జాయింట్ కన్వీనర్‌గా నియమించబడిన న్యాయవాది బండ మాధురిని మంథని కోర్ట్ కాంప్లెక్స్‌లో న్యాయవాదులు శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానించా రు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ మంథని ఉప అధ్యక్షుడు రగోత్తం రెడ్డి, సింగరేణి అడిషనల్ స్టాండింగ్ కౌన్సిల్ సభ్యులు చందుపట్ల రమణ కుమార్ రెడ్డి, మంథని బార్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ విజయ్ కుమార్, ట్రెజరర్, వైశ్య సంఘ న్యాయ సలహాదారు రాజేందర్, ప్రభుత్వ న్యాయవాది ఆంజనేయులు, సీనియర్ న్యాయవాది లోకే రాధా కిషన్ రావు, లైబ్రరీ సెక్రటరీ మరియు అంబేద్కర్ సంఘ నాయకుడు ఆర్ల నాగరాజు, న్యాయవాది భాగ్య, మచ్చుపెటకు చెందిన న్యాయవాది సతీష్ తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా బార్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శు లు కెవిఎల్ఎన్ హరి బాబు, మరియు సహేందర్ రెడ్డిలు శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఆర్జీ-2 ఏరియాను సందర్శించిన మాజీ డైరెక్టర్ నైవేలి లిగ్నెట్ కె.మోహన్ రెడ్డి

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఆర్జీ-2ను ఏరియా మాజీ డైరెక్టర్ నైవేలి లిగ్నెట్ కె.మోహన్ రెడ్డి సందర్శించారు. వారు ఏరియా జనరల్ మేనేజర్ బండి వెంకటయ్య తో, ఏరియా ముఖ్య అధికారులతో సమావేశమై మాట్లాడారు. నాయక త్వ లక్షణాలు ప్రతి ఒక్క అధికారి అలవర్చుకొని వారి యొక్క విధులను నిర్వర్తిస్తూ ఉండాలని, ఒక సంస్థ అభివృద్ధి చెందాలంటే అధికారులు తప్పనిసరిగా ముందుచూపు నాయకత్వ లక్షణాలు అత్యంత ముఖ్యమైనవని అన్నారు. సంస్థ అభివృద్ధికి అధికారుల పాత్ర అమోఘమైనదని, సంస్థలో ఒడిదుడుకులు సర్వసాధారణమని, వాటిని అధిగమించడానికి అధికారులు ముందు చూపుతో ముందుకు వెళ్లాలని సూచించారు.భవిష్యత్ కార్యాచర ణను ముందే ప్రణాళిక వేసుకుని ఉండాలని, అలాగే భారతదేశ అవసరాల దృశ్య గ్రీన్ ఎనర్జీ, గ్లోబలైజేషన్ వంటి అంశాలపై ఎప్పటికప్పుడు పరిశీ లిస్తూ, నూతన సాంకేతిక విధానాన్ని తీసుకురావాలని సూచించారు. ఈ సందర్భంగా వారిని ఏరియా జనరల్ మేనేజర్ బండి వెంకటయ్య, ముఖ్య అధికారులు వారిని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్వోటు జీఎం రాముడు, సివిల్ డిజిఎం ధనంజయ, డిజిఎం (పర్సనల్ %డ% అధికార ప్రతినిధి) పి.అరవింద్ రావు, ఐఇ డీజీఎం మురళీకృష్ణ, ఫైనాన్స్ డిజిఎం వెంకట రామచంద్ర, ఏరియా సర్వే అధికారి ఉజ్వల్ బందోపాధ్యాయ, పర్చేజ్ ఎస్ఇ పండరీనాథ్, సీనియర్ ఎస్టేట్స్ అధికారి జె.సునీత, ఐటీ ప్రోగ్రామర్ ట్రైనీ అశ్వనీ, తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సేవలు మరువలేనివి

**- ఈద జనసేన జిల్లా అధ్యక్షుడు కూస సతీష్**

**సూర్య,కాల్వ శ్రీరాంపూర్**



నిరంతరం ప్రజా సమస్యల కోసం శ్రమించే జర్నలి స్టుల సేవలు మరువలేనివని ఈద జనసేన జిల్లా అధ్యక్షుడు కూస సతీష్ అన్నారు. శుక్రవారం కాల్వ శ్రీరాంపూర్ మండలం గంగారం గ్రామపంచాయతీ పరిధిలోని ఊశన్నపల్లి ఆంజనేయ స్వామి ఆలయం వద్ద జర్నలిస్టు యూనియన్ సంఘం జిల్లా ఉపాధ్యక్షులుగా ఎన్నికైన బాలే శివప్రసాద్ ను స్థానిక నాయకులతో కలిసి శాలువాలతో సన్మానించి స్వీట్లు తినిపించి సత్కరించారు. ఈ సందర్భంగా సతీష్‌తో పాటు పలువురు మాట్లాడుతూ జర్నలిస్టు వృత్తి సమాజంలో ప్రభుత్వ వ్యతి రేక విధానాలను ఎండకడుతూ సామాన్యులకు సంక్షేమ పథకాలు అందేం దుకు కృషి చేసే వృత్తి జర్నలిజం అని పేర్కొన్నారు. జర్నలిస్టు శివప్రసాద్ సూర్య దినపత్రికలో పనిచేస్తూ మండలంలోని సమస్యలను ఎప్పటికప్పుడు అధికారులకు, ప్రభుత్వానికి తెలియజేస్తూ వార్త కథనాలు రాయడం సంతో షదాయకం అన్నారు. బాలే శివప్రసాద్ మా గ్రామానికి చెందినవారు కావడం మాకెంతో గర్వకారణమని, శివప్రసాద్ మరెన్నో ఉన్నత పదవులు పొంది ప్రజలకు సేవలు అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు అనుముల రాజిరెడ్డి, ఆవుల తిరుపతి, అనుముల చంద్ర య్య, మాజీ మార్కెట్ డైరెక్టర్ ముస్కు కొండాల్, లక్కమారి కాపు సంఘం నాయకులు ఆవుల రామన్న, మంద తిరుపతి, ఆవుల సాయి, ముస్కు రామన్న, మేడిద వేణు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల్లో లబ్ధి పొందదానికి కాంగ్రెస్,బీఆర్ఎస్ నాటకాలు

## - కేంద్ర ఫిలిం సెన్సార్ సభ్యులు రంగు భాస్కరాచారి

**సూర్య - మానకొండూర్**




వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో లబ్ధి పొందదానికి గురువారం బీఆర్ఎస్,కాంగ్రెస్ పార్టీ నాయకులు పోటా పోటీగా ధర్నాలు చేశారని ,మానకొండూరులో భయానక పరిస్థితులను సృష్టించి ప్రజలను భయపెట్టే విధంగా ఉన్నాయని బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు, కేంద్ర ఫిలిం సెన్సార్ సభ్యులు రంగు భాస్కరాచారి అన్నారు. శుక్రవారం మానకొండూరు మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షులు కంది రాజిరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 18 నెలలు గడిచిన ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు అమలు కాలేదన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రభుత్వం పది సంవత్సరాలలో డబుల్ బెడ్ రూములు ఇస్తామని ప్రజలను మోసం చేశారని తెలిపారు. అదే తోవలో కాంగ్రెస్ పార్టీ ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని చెబుతూ సరైన లబ్ధిదారులను ఎంపిక చేయకుండా వారి పార్టీకి చెందిన నాయకులతోపాటు కాంగ్రెస్ పార్టీ మద్దతు పలికే వారికే ఇల్లు ఇస్తున్నారని రంగు భాస్కరాచారి ఆరోపించారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన దాని ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ అదే పద్ధతిని అవలంబిస్తుందన్నారు. ప్రజల సంక్షేమాన్ని మరిచి ఒకరిపై ఒకరు విమర్శలు చేయడం మాని మండలాన్ని అభివృద్ధి చేసే దిశగా నడవాలి వారికి సూచించారు. ప్రజల శ్రేయస్సును కోరేది బిజెపి పార్టీ అని ప్రజలకు అందించే సంక్షేమ కార్యక్రమాలను బిజెపి నేరుగా అందిస్తుందని చెప్పారు. పార్టీలకతీతంగా జన్ దాన్ ఖాతా, ముద్ర లోన్లు అందించిన ఘనత బిజెపిదే అన్నారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా పీఎం ఆవాస్ యోజనలో మంజూరైన ఇండ్లను గత బిఆర్ఎస్ ప్రభుత్వం నిర్మించలేదన్నారు. భారతదేశవ్యాప్తంగా ఉచిత బియ్యాన్ని పంపిణీ చేస్తుంది బిజెపి పార్టీ అని కానీ కాంగ్రెస్ నాయకులు మేము ఇస్తున్నామని తప్పుడు ప్రచారం చేయడం సిగ్గుచేటు అన్నారు. ఇకనైనా ఒకరిపై ఒకరు విమర్శలు మానుకొని మండల అభివృద్ధికి కృషి చేయాలని కాంగ్రెస్ బీఆర్ఎస్ నాయకులకు రంగు భాస్కరాచారి హితవు పలికారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల ఇంచార్జ్ పోలు సత్యనారాయణ, నాయకులు మియాపురం లక్ష్మణ చారి, మాచర్ల కోటేశ్వర్, రంగు సంపత్ గౌడ్,కత్తి ప్రభాకర గౌడ్, పోచంపల్లి శ్రీనివాస్ శీలం కుమార్, మీసా రమణయ్య, సాయి తదితరులు పాల్గొన్నారు

## ఆర్జీ-2 ఏరియా పిఏటు జీఎం గదిని ప్రారంభించిన జిఎం వెంకటయ్య

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఆర్జీ-2 ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో ఆధునీకరించిన పిఏటు జీఎం గదిని ఏరియా జనరల్ మేనేజర్ బండి వెంకటయ్య పూజా కార్యక్రమాలు నిర్వహించి ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో మాజీ డైరెక్టర్ నైవేలి లిగ్నైట్ కె.మోహన్ రెడ్డి, ఏఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ జిగురు రవీందర్, ఎస్ఓటు జీఎం రాముడు, సివిల్ డిజిఎం ధనంజయ, డిజిఎం (పర్సనల్ , అధికార ప్రతినిధి) పి.అరవింద్ రావ్, డీజీఎం ఐఇ మురళీకృష్ణ, డిజిఎం ఫైనాన్స్ వెంకట రామచంద్ర, ఏరియా సర్వే అధికారి ఉజ్వల్ బందోపాధ్యాయ, పర్చేజ్ ఎస్ఇ పండరీనాథ్, సీనియర్ ఎస్టేట్స్ అధికారి జె.సునీత, ఐటీ ప్రోగ్రాం ట్రైనీ అశ్వనీ, జీఎం ఆఫీస్ ఫిట్ సెక్రటరీ మహేందర్, జీఎం పీఏ లు కృష్ణ మూర్తి, చిరాగ్ పటేల్, చారి తదితరులు పాల్గొన్నారు.

## బొమ్మెన పాఠశాలకు వాటర్ ప్లాంటు అందజేత

**సూర్య కథలాపూర్**



మండలంలోని బొమ్మెన ఉన్నత, ప్రాథమిక పాఠశాలలకు వాటర్ ప్లాంటు, స్టడీ చైర్స్ లను శుక్రవారం తాటికొండ రంజిత్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ నా పుట్టిన రోజు ను పురస్కరించుకొని దుంపేట గ్రామానికి చెందిన తోట ప్రసాద్ జ్ఞాపకార్థం విద్యార్థుల అవసర నిమిత్తం మినరల్ వాటర్ ప్లాంటు, వారు కూర్చొని చదువుకునేందుకు వీలుగా ఉండే స్టడి చైర్స్ లను గ్రామ తాజా మాజీ సర్పంచు పిడుగు లావణ్య - తిరుపతి రెడ్డి ఆద్వర్యంలో అందజేయడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు భోగ శ్రీధర్, అంబటి రవి,గ్ గ్రామస్తుల కోన్ రెడ్డి శ్రీనివాస రెడ్డి,తాటికొండ హన్మంతు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపించండి.

### - బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేకల ప్రభాకర్ యాదవ్.

**సూర్య రామడుగు**



రామడుగు మండలం వెంకట్రావుపల్లి లక్ష్మీపూర్ గ్రామాలలో బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో వికసిత భారత్ రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేకల ప్రభాకర్ యాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేకల ప్రభాకర్ యాదవ్ మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్రమోదీ బీజేపీ ప్రభుత్వం తోనే గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని రాష్ట్రంలో ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా విఫలం అయిందని,రెండున్నర సంవత్సరాలు పూర్తి కాకముందే కాంగ్రెస్ పాలనను ప్రజలు చీకొడుతున్నారని అన్నారు.తెలంగాణ లో త్వరలో జరుగబోయే స్థానిక ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థుల ను గెలిపించాలని కోరారు.తెలంగాణ వచ్చే ప్రభుత్వం బీజేపీ ప్రభుత్వమేనని జోస్యం చెప్పారు. బీజేపీ పాలనలో ప్రజలు సురక్షితంగా ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల శాఖ అధ్యక్షులు మోడీ రవీందర్ ప్రధాన కార్యదర్శి పోచంపెల్లి నరేష్, శక్తి కేంద్ర ఇన్చార్జి బద్దం లక్ష్మారెడ్డి పురేళ్ల శ్రీకాంత్ గౌడ్,బూత్ కమిటీ అధ్యక్షులు గుర్రం శ్రీనివాస్ గౌడ్,దైవల తిరుపతి గౌడ్,మడికంటి శేఖర్,యువ మోర్చా మండల అధికార ప్రతినిధి వంచ మనోజ్,మల్లయ్య,గోపు అనంత రెడ్డి,నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాకతీయ కాలనీలో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ మున్సిపల్ పరిధిలోని ఏడో వార్డులో గల కాకతీయ కాలనీలో శుక్రవారం మున్సిపల్ ఆధ్వర్యంలో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కాలనీలో రోడ్లకు ఇరువైపులా పెరిగిన గడ్డి మొక్కలను, చెత్తా చెదారమును తొలగించారు. వర్షాల వలన వరదనీరు మురికి కాలువల నుండి రోడ్ల పైకి చేరకుండా, మురికి కాలువలలో పేరుకుపోయిన సిల్టును, మట్టిని కూడా తొలగించారు. అనంతరం మాంటిస్సోరి స్కూల్ విద్యార్థిని, విద్యార్థులకు తడి, పొడి చెత్తలను వేరు చేసి పురపాలక సంఘ పారిశుద్ధ్య వాహనాలకు అందించాలని, వారివారి తల్లిదండ్రులకు తెలుపుటకు, తడి, పొడి చెత్తను వేరు చేయడం వలన కలిగే ప్రయోజనాలను గురించి విద్యార్థిని, విద్యార్థు లకు అవగాహన కల్పించారు. ఉత్తమ ప్రతిభ కనబరచిన విద్యార్థిని, విద్యా ర్థులకు ప్రశంసా పత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో మాంటిస్సోరి స్కూల్ ప్రధానోపాధ్యాయులు గీత షాజూ థామస్, మేనేజర్ ఆర్. భూపాల్ రెడ్డి, సీనియర్ సహాయకులు జె. శ్రీకాంత్, జూనియర్ సహాయకులు రాజయ్య, ప్రతాప రాజు, ఆరెల్లి రమేష్, టి. కుమారస్వామి, పి. అనిల్ కుమార్ పాల్గొన్నారు.

## కాల్వ శ్రీరాంపూర్ లో లారీ బీభత్సం.

### - వెంబడించి పట్టుకున్న ఎస్సై వెంకటేష్.

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో శుక్రవారం రాత్రి లారీ బీభత్సం సృష్టించింది. లారీ బీభత్సంలో కాల్వ శ్రీరాంపూర్ మండలం మోట్లపల్లి గ్రామానికి చెందిన గాధర్ల శ్రీధర్ ఆటో నుజ్జునుజ్జయింది. ఎవరికి ప్రాణ నష్టం కాలేదు. ఎస్ఐ వెంకటేష్ లారీని పట్టుకుని డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్నారు. లారీ డ్రైవర్ మద్యం సేవించినట్లు స్థానికులు చెబుతున్నారు. ఎస్సై వెంబడించి లారీని పట్టుకోవడంతో ప్రమాదం తప్పిందని గ్రామస్తులు పేర్కొన్నారు.

## రైతు భరోసా డబ్బులు ఇప్పించండి

### - 9వ ప్యాకేజీ పైప్ లైన్ బాధిత రైతుల ఆందోళన

### - నైన్త్ ప్యాకేజ్ బాధిత రైతులతో వీర్నపల్లి తాసిల్దార్ కార్యాలయం ముందు ఆందోళన

**సూర్య వీర్నపల్లి**



వీర్నపల్లి తమకు రైతు భరోసా డబ్బులు ఇప్పించాలని పైపులైన్ బాధిత రైతులు వీర్నపల్లి మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం ముందు ఆందోళన నిర్వహించా రు. కాళేశ్వరం 9వ ప్యాకేజీలో భాగంగా పైప్ లైన్ వేసేందుకు భూములు ఇచ్చామని. వాటి తోపాటు సాగులో ఉన్న భూములకు కూడా రైతు భరోసా డబ్బులు రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా తమకు న్యాయం చేయాలని బాధిత రైతులు అధికారులను కోరారు. అలాగే నైట్ ప్యాకేజ్ పైప్ లైన్ లో ఉన్న నష్టపోయిన భూమితో పాటు రైతులకు ఉన్న మొత్తం పట్టాలు గల్లంతు ప్రభుత్వం వెంటనే పట్టాలు కోల్పోయిన రైతులకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ సోమవారం నైన్త్ ప్యాకేజ్ బాధిత రైతులతో కలిసి సోమవారం చలో కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమానికి పిలుపునిచ్చిన నైట్ ప్యాకేజ్ బాధితులు. ఈ కార్యక్రమంలో బాధిత రైతులు, పిట్ల నాగరాజు, మల్లారపు అరుణ్ కుమార్ , లింబాద్రి ,ప్రకాష్, లింబయ్య, రాజేశం ,లింబయ్య ,అన్నారం జనార్ధన్, లక్ష్మణ్,శేఖర్, ప్రవీణ్,దేవయ్య, నర్సయ్య,శంకర్ అంజయ్య , బాధిత రైతులు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే చేస్తున్న ఆరోపణలు అర్ధరహితం

### యూత్ కాంగ్రెస్ మండల్ జనరల్ సెక్రెటరీ తిమ్మాపూర్ దొనపాటి మధుసూదన్ రెడ్డి

**సూర్య తిమ్మాపూర్**



తిమ్మాపూర్ మండలంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ పారదర్శ కంగా జరుగలేదని బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ చేస్తున్న ఆరోపణలు అర్ధరహితమని యువజన కాంగ్రెస్ మండల్ జనరల్ సెక్రెటరీ దొనపాటి మధుసూదన్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక ప్రక్రియలో అక్రమాలు జరిగాయని అంటూ ఆరోపిస్తున్న మాజీ ఎమ్మెల్యే ఏ ఒక్క లబ్దిదారుడి వద్ద నుంచి డబ్బులు తీసుకున్నట్లు నిరూపిస్తే కాంగ్రెస్ పార్టీకి, పదవులకు రాజీనామా చేస్తామని చెప్పారు. బీఆర్ ఎస్ నాయకులు ఎక్కడైతే ధర్నా నిర్వహి స్తున్నారో అక్కడికి మండలంలోని లబ్ధిదా రులను తీసుకొని వస్తామని, వారినే స్వయంగా అడిగి తెలుసుకోవాలని హితవు పలికారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో తమకు ఒక్క ఇల్లు కూడా మంజూరు కాలేదని, ఏళ్లుగా ఎదురుచూస్తున్న సొంతింటి కలను కాంగ్రెస్ ప్రభుత్వం సాకారం చేస్తుంటే, బీఆర్ఎస్ పార్టీ నాయకులు తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలుతో కాంగ్రెస్ ప్రభుత్వానికి మంచి పేరు రావడం బీఆర్ఎస్ పార్టీ నేతలు జీర్ణించుకోలేకపోతున్నారని విమర్శించారు.

## కాంగ్రెస్‌పై తప్పుడు ఆరోపణలు చేస్తే సహించేది లేదు..

### - చక్రధర్ రెడ్డి

**సూర్య సిరిసిల్ల టౌన్**




సిరిసిల్ల కేంద్రంగా వార్ రూమ్ ఏర్పాటు చేసి ఇక్కడి కాంగ్రెస్ నాయకుల ఫోన్ టాపరింగ్ చేసి కేటీఆర్ మహేందర్ రెడ్డి పై విజయం సాధించారని కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ కోకన్వీనర్ కానమనేని చక్రధర్ రెడ్డి ఆరోపించారు. సిరిసిల్ల ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చక్రధర్ రెడ్డి మాట్లాడుతూ గత బిఆర్ఎస్ పార్టీ అధికారంలో సిరిసిల్ల కేంద్రంగా వార్ రూమ్ ఏర్పాటు చేసి ఇక్కడి కాంగ్రెస్ నాయకుల వ్యూహాలను పసిగట్టి విజయం సాధించారని ఆరోపించారు. చిల్లర మాటలు మాట్లాడుతున్న ఎమ్మెల్యే జీవన్ రెడ్డి నోరు అదుపులో పెట్టుకోవాల ని హితవు పలికారు. కాంగ్రెస్ పార్టీ అన్ని రంగాల లో అవినీతికి పాల్పడిందని మాట్లాడడం సిగ్గుచేటు అన్నారు. గత బిఆర్ఎస్ హయంలో జరిగిన అవినీతిని నెమరు వేసుకుంటూ ఈ ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ఇంకొకసారి కాంగ్రెస్ పార్టీపై తప్పుడు ఆరోపణలు చేస్తే సహించేది లేదని చక్రధర్ రెడ్డి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్, ముస్తాబాద్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అంజన్ రెడ్డి,కిషన్ రావు,లక్ష్మణ్ గౌడ్,అన్నల్దాస్ భాను,ఎడ్ల తిరుపతి, యూత్ కాంగ్రెస్ జిల్లా జనరల్ సెక్రెటరీ అంజిరెడ్డి, ఆకుల పరుశురాం,విట్టల్ రెడ్డి,శ్రీనివాస్, సూర్య,ప్రసాద్ పాల్గొన్నారు.

## విద్యాశాఖ మంత్రిని నియమించి ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలి

### బిఆర్ఎస్వి శాతవాహన యూనివర్సిటీ ఇంచార్జ్ చుక్క శ్రీనివాస్

**సూర్య కరీంనగర్ టౌన్**



బీఆర్ఎస్వీ బడి బాట కార్యక్రమంలో భాగంగా శాతవాహన యూనివర్సిటీ పరిధిలోని 22 వ డివిజన్ ఆరేపల్లి లోని జిల్లా పరిషత్ హై స్కూల్, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలను సందర్శించి మౌలిక సదుపాయాలను పరిశీలించారు. ఈ సందర్భంగా శాతవాహన యూనివర్సిటీ బీఆర్ఎస్వీ ఇంచార్జ్ చుక్క శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ అప్పటినుండి ఇప్పటివరకు రేవంత్ రెడ్డి విద్యాశాఖ మంత్రి నియమించకపోవడం రాష్ట్రంలోని విద్యార్థులు చాలా సమస్యలను ఎదుర్కొంటున్నారు ప్రభుత్వ పాఠశాలలో కనీసం మౌలిక వసతులు కూడా ఉండడం లేదు అని అన్నారు. విద్యాశాఖ మంత్రిని నియమించకుండా రాష్ట్రంలో విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్న రేవంత్ రెడ్డి వెంటనే విద్యాశాఖ మంత్రి నియమించి విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని లేని పక్షాన బిఆర్ఎస్వి విద్యార్థుల పక్షాన సమస్యల పరిష్కారం కొరకై పోరాటం చేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వి కరీంనగర్ పట్టణ అధ్యక్షుడు బొంకూరి మోహన్ ఎస్ ఆర్ ఆర్ కళాశాల బిఆర్ఎస్వి అధ్యక్షుడు నాయిని అన్వేష్ తదితర విద్యార్థి నాయకులు పాల్గొన్నారు

# పార్టీలకతీతంగా ఇందిరమ్మ ఇండ్ల మంజూరు

## - మండలానికి 833 ఇండ్ల మంజూరు - రసమయి ఆరోపణలు అవాస్తవం
## - మీడియా సమావేశంలో వెల్లడించిన కాంగ్రెస్ నాయకులు

**సూర్య మానకొండూర్**



మండలంలో బీఆర్ఎస్,బిజెపి పార్టీలకు అతీతంగా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులను ఎంపిక చేసి ఇండ్లు ఇచ్చిన చరిత్ర కాంగ్రెస్ పార్టీ దాని డిసిసి ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి సంపత్ గౌడ్ అన్నారు.శుక్రవారం మానకొండూరు మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నందగిరి రవీంద్ర చారి ఆధ్వర్యంలో వివిధ పార్టీలకు చెందిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులతో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తాళ్లపల్లి సంపత్ గౌడ్ మాట్లాడుతూ మానకొండూరు మండలంలో 833 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసిన చరిత్ర కాంగ్రెస్ పార్టీది అన్నారు 10 సంవత్సరాల కాలంలో బీఆర్ఎస్ పార్టీ మండలంలో ఒక ఇల్లు కూడా కట్టి ఇవ్వలేని దౌర్భాగ్య చరిత్ర బీఆర్ఎస్ పార్టీ దన్నారు. ఇందిరమ్మ ఇండ్ల జాబితాలో ఏ ఒక్కరి దగ్గరైనా 10 రూపాయలు తీసుకున్నట్లు నిరూపిస్తే మానకొండూరు చౌరస్తాలో ముక్కుకు నేలకు రాస్తామని నిరూపించకుంటే బిఆర్ఎస్ నేతలు ముక్కు నేలకు రాస్తారా అని మండల అధ్యక్షులు రవీంద్ర చారి భారత రాష్ట్ర సమితి పార్టీ నాయకులకు సవాల్ విసిరారు. గత పది సంవత్సరాల్లో ఇసుక దోపిడీ చేసిన చరిత్ర రసమయి బాలకిషన్ కే దక్కుతుందని, గోసి, గొంగడి తో వచ్చిన రసమయికి ఫామ్ హౌస్ 60 ఎకరాల భూములు ఎలా వచ్చాయంటూ వారు ప్రశ్నించారు. మండలంలోని ఈదులగట్టపల్లి గ్రామాన్ని దత్తకు తీసుకున్నా మాజీ ఎమ్మెల్యే రసమయి 10 రూపాయల అభివృద్ధి పనులు కూడా గ్రామంలో చేయని రసమయికి మాట్లాడే అర్హతనే లేదన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఆడపడుచులతో మండల కేంద్రంలో సంబరాలు చేసుకుంటుంటే బిఆర్ఎస్ నేతలపై దాడికి యత్నించారు అనడం సిగ్గుచేటు అన్నారు. బడుగు బలహీన వర్గాలను ఆదుకున్న పార్టీ కాంగ్రెస్ పార్టీ అని 10 సంవత్సరాల క్రితం ఇచ్చిన ఇందిరమ్మ ఇండ్లు తప్ప బీఆర్ఎస్ ఏ ఒక్కరికి కూడా ఇల్లు ఇచ్చిన దాఖలాలు లేవన్నారు. అనర్హులకు ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చారు అని ఆరోపిస్తున్న బిఆర్ఎస్ నేతలు జాబితాను తీసుకొని చర్చకు రావాలని సవాల్ విసిరారు. ఈ పత్రిక సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్మన్ వైస్ చైర్మన్ మర్రి ఓదెలు, రామిడి తిరుమల్ రెడ్డి, మానకొండూరు గ్రామ శాఖ అధ్యక్షులు తాళ్లపల్లి నరేష్ గౌడ్, మహిళ మహిళ నాయకులు దూలం దేవేంద్ర, ఎర్రెల్ల కవిత,నాయకులు రామిడి తిరుపతి, సాయి దేవయ్య, చలిగంటి సంపత్, రేమిడి శ్రీనివాస్ రెడ్డి, బుర్ర శ్రీకాంత్ గౌడ్, ద్యావ శ్రీనివాస్ రెడ్డి, కొండ్ర సురేష్ కనకం అశోక్,ఏగొలపు శ్రీనివాస్, మడుపు ప్రేమ్ కుమార్,జీడి శ్యాం కుమార్, గుడాల మహేందర్, ఎరవేణి రామాంజనేయులు, కనకం కుమార్, రామగిరి సంతోష్, బందెల మహేందర్, తాళ్లపల్లి సంపత్, రావుల రవి తదితరులు ఉన్నారు.

---

## మినీ స్టేడియం ఏర్పాటుపై కమిషనర్‌తో
## చర్చించిన బిజెపి జిల్లా అధ్యక్షుడు కృష్ణారెడ్డి

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ పట్టణంలో కేంద్ర ప్రభుత్వ నిధులతో మినీ స్టేడియం ఏర్పాటుపై హుజురాబాద్ మున్సిపల్ కే. సమ్మయ్యతో బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి శుక్రవారం చర్చించారు. ఇటీవల కేంద్రమంత్రి, కరీంనగర్ ఎంపి బండి సంజయ్ కుమార్ కు జిల్లా అధ్యక్షుడి కృష్ణారెడ్డి, హుజురాబాద్ బిజెపి శ్రేణుల ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం నిధులతో స్టేడియం ఏర్పాటు చేయాలని వినతి పత్రం సమర్పించారు. ఈ మేరకు గంగాడి కృష్ణారెడ్డి హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్ ను కలిసి స్టేడియం నిర్మాణానికి అవసరమైన డిపిఆర్, ప్రతిపాదనలు, పరిపాలన అనుమతుల విషయాలపై చర్చించారు. ఈ సందర్భంగా స్టేడియం ఏర్పాటు కోసం జిల్లా అధికారులు, ప్రభుత్వానికి అవసరమైన డిపిఆర్, ప్రతిపాదనలు పంపించినట్లు మున్సిపల్ కమిషనర్ గంగాడి కృష్ణారెడ్డికి తెలిపారు. స్టేడియం ఏర్పాటు వల్ల స్థానిక క్రీడాకారులకు ప్రయోజనం అని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు తూర్పాటి రాజు, జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు, జిల్లా కౌన్సిల్ మెంబర్ రావుల వేణు, నాయకులు నల్ల సుమన్, కొలిపాక శ్రీనివాస్, యాంసాని శశిధర్, యాళ్ళ సంజీవ రెడ్డి, అంకతి వాసు, బొరగాల సారయ్య, కొలిపాక వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళా రెస్క్యూ శిక్షణను పరిశీలించిన డైరెక్టర్

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఆర్జీ 2 ఏరియా రెస్క్యూ స్టేషన్ నందు ఇనిషియల్ రెస్క్యూలో శిక్షణ తీసుకుంటున్న మహిళా ఉద్యోగులను సంస్థ డైరెక్టర్ (ప్రాజెక్ట్ ,ప్లానింగ్) కొప్పుల వెంకటేశ్వర్లు కలిసి మాట్లాడారు. సంస్థ చరిత్రలో మొట్టమొదటిసారిగా సింగరేణిలో పని చేస్తున్న మహిళా అండర్ మేనేజర్ ఉద్యోగులకు రెస్క్యూ లో శిక్షణ అందించడం జరుగుతుందని సంస్థ డైరెక్టర్ కొప్పుల వెంకటేశ్వర్లు అన్నారు. ఈ శిక్షణతో నవంబర్ లో జరుగనున్న ఆల్ ఇండియా మైన్స్ రెస్క్యూ పోటీలలో సింగరేణి మహిళా టీం పంపించడం జరుగుతోందని వారు తెలిపారు. అందుకు తగిన విధంగా శిక్షణ అందించడం జరుగుతుందని, అత్యవసర పరిస్థితులను సమర్థంగా ఎదుర్కోగలిగే నైపుణ్యం పెంపొందించుకోవాలని వారు అన్నారు. శిక్షణ ఏర్పాట్లు, విధి విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా జనరల్ మేనేజర్ బండి వెంకటయ్య, ఆర్జీ-1 జీఎం లలిత్ కుమార్, రెస్క్యూ జీఎం శ్రీనివాస్ రెడ్డి, రెస్క్యూ సూపరింటెండెంట్ రాజేందర్ రెడ్డి, ఏరియా సెక్యూరిటీ అధికారి షరీఫ్ మహమ్మద్, ఇన్స్పెక్టర్ తిరుపతి, మోహన్, ట్రైనర్స్ కిషన్ రావు, రెస్క్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాలతో జీవితం నాశనం

### - విద్యార్థి దశ నుండే చట్టాలపై అవగాహన పెంచుకోవాలి
### - జిల్లా లీగల్ సర్వీసెస్ సెక్రటరీ,సీనియర్ సివిల్ జడ్జ్ స్వప్నారాణి

**సూర్య జూలపల్లి**



మాదకద్రవ్యాలైన మద్యం, పొగాకు, గుట్కా, గంజాయి తదితరాలను వినియోగిస్తే జీవితం నాశనమవుతుందని, ప్రతిఒక్కరూ వాటికి దూరంగా ఉండాలని పెద్దపల్లి జిల్లా లీగల్ సర్వీసెస్ సెక్రటరీ,సీనియర్ సివిల్ జడ్జ్ శ్రీమతి స్వప్నారాణి అన్నారు.అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవాన్ని పెద్దాపూర్ మోడల్ స్కూల్, జూనియర్ కాలేజీలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె విద్యార్థులతో మాట్లాడుతూ.. మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని,చెడు అలవాట్లకు బానిసలై జీవితాన్ని పాడుచేసుకోవద్దని,తల్లిదండ్రులు మీపై ఎన్నో ఆశలు పెట్టుకుని చదువులకు పంపిస్తుంటారని, వారి నమ్మకాన్ని వమ్ము చేయరాదని, ఎవరూ చెడు అలవాట్ల జోలికి పోకుండా చదువుపై దృష్టి సారించాలని అప్పుడే భవిష్యత్తు బాగుంటుందని మాదకద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలను వివరించారు. విద్యార్థి దశ నుంచే చట్టాలపై అవగాహన కలిగి ఉండాలనిఅమ్మాయిలకు రక్షణ కల్పించే ఫోక్సో చట్టం,గృహహింస నిరోధక చట్టం, బాల్య వివాహ నిరోధక చట్టం మొదలైనవాటిపై అవగాహన కల్పించారు. మైనర్లు డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనం నడపవద్దని చదువులపై శ్రద్ధ వహించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని సూచించారు. అనంతరం మండల కేంద్రంలోని అంబేద్కర్ కూడలిలో మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవ పోస్టర్ ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో కాలేజి ప్రిన్సిపాల్ శ్రీ యుం.డి షాదుల్, ఎస్సై సనత్ రెడ్డి, న్యాయవాదులు ఉద్దండ నవీన్ కుమార్,బర్ల రమేష్ ,ర్యాకం జాన్సీ రాణి, సంకీర్తన, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇల్లంతకుంట ప్యాక్స్ ఇంచార్జి చైర్మన్‌కు సన్మానం

**సూర్య. ఇల్లంతకుంట.**



ఇల్లంతకుంట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (ప్యాక్స్) ఇంచార్జి చైర్మన్ గా గొడుగు తిరుపతి బాధ్యతలు చేపట్టిన సందర్భంగా మర్యాద పూర్వకంగా రాజన్న సిరిసిల్ల జిల్లా మత్స్య శాఖ చైర్మన్ చొప్పరి రామచంద్రం కలిసి శాలువ కప్పి సన్మానం చేశారు.శుక్రవారం ప్యాక్స్ కార్యాలయంలో ఇంచార్జి చైర్మన్ ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన తో పాటు వివిధ గ్రామాలకు చెందిన మత్స్య సహాకర సంఘ సభ్యులు వున్నారు.

## ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారుకు మిత్రబృందం సాయం

**సూర్య రామడుగు**



కరీంనగర్ జిల్లా రామడుగు మండలం చిప్పకుర్తి గ్రామానికి చెందిన సిరిపురం అనంతలక్ష్మి, ఆమె కుమారుడు రాజమల్లుకు.... రామడుగు జడ్పీహెచ్ఎస్ పదో తరగతి 2002-2003 సంవత్సరం మిత్ర బృందం ఆసరాగా నిలిచింది. రూ.15వేలు ఆర్థిక సాయం అందించి ఆదర్శంగా నిలిచింది. వివరాల్లోకి వెళ్తే... చిప్పకుర్తికి చెందిన అనంతలక్ష్మి పాత ఇల్లు శిథిలావస్థకు చేరింది. ఆమె కుమారుడితో కలిసి కూలీ పని చేసుకుంటూ జీవనం సాగిస్తోంది. ఇటీవల ఇందిరమ్మ ఇంటి కోసం దరఖాస్తు చెసుకోగా.... ఆమెకు ఇల్లు మంజూరైంది. ప్రస్తుతం ఉంటున్న ఇల్లు పూర్తిగా శిథిలావస్థకు చేరుకుంది. ప్రస్తుతం... ఇందిరమ్మ ఇల్లు మంజూరు కావడం, ఇంటి నిర్మాణం ప్రారంభించేందుకు చేతిలో డబ్బులు లేకపోవడంతో.... అనంతలక్ష్మి, ఆమె కుమారుడు రాజమల్లు.... ఆపన్న హస్తం కోసం ఎదురుచూశారు. ఈ విషయం.... చిప్పకుర్తికి చెందిన ఎన్ఆర్ఐ బాలసాని మహేశ్ ద్వారా తెలుసుకున్న తన పదోతరగతి మిత్రులు.... తలా ఇంత మొత్తం జమ చేయాలని నిర్ణయించుకున్నారు. ఈ మేరకు రూ.15 జమ చేసి... అనంతలక్ష్మికి అందచేశారు. గతంలోనూ ఈ మిత్రబృందం.... పలువురికి ఆసరాగా నిలిచింది. మిత్రులు జమచేసిన మొత్తాన్ని శుక్రవారం చిప్పకుర్తికి వెళ్లి అందజేశారు. ఈ కార్యక్రమంలో గోనె హరిప్రసాద్, దుర్శేటి రమేశ్, కచ్చు వేణు, గోపు శ్రీనివాస్ రెడ్డి, కటుకోజ్వల నాగరాజు పాల్గొన్నారు.

## వృద్ధ మహిళ చోరీ కేసులో నిందితుడి అరెస్ట్

**సూర్య గంగాధర**



గంగధర బస్టాండ్ సమీపంలో నమిలి గుండపల్లి గ్రామం వేములవాడ మండలానికి చెందిన గోలి వజ్రమ్మ అనే 80 సంవత్సరాల వయసుగల వృద్ధురాలి వద్ద మాయ మాటలు చెప్పి నమ్మించి ఆమె దగ్గర నుండి బంగారం చోరీ చేసిన నిందితుడి ఆచూకీని పోలీసులు సీసీ కెమెరాల సహాయంతో, అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి నిందితుడు మళ్ళీ గంగాధర బస్టాండ్ లో మరొక మహిళా దగ్గర బంగారం చోరీ చేసే ప్రయత్నం చేస్తుండగా పోలీసులు పట్టుకొని అరెస్టు చేయడం జరిగిందని చొప్పదండి వలయ అధికారి ప్రదీప్ కుమార్ తెలిపారు.. నిందితుడునీ విచారించగా అతను గంగధరలో మాత్రమే కాకుండా బాన్సువాడ, నర్సంపేట లలో రాష్ట్రవ్యాప్తంగా 86 కేసులలో నిందితుడి గా ఉన్నట్లు గుర్తించడం జరిగిందన్నారు .నిందితుని దగ్గర నుండి సుమారు నాలుగు తులాల బంగారం రికవరీ చేయడం జరిగిందని. ఈ కేసు దర్యాప్తులో చొప్పదండి సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రదీప్ కుమార్, సీసీస్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, గంగాధర ఎస్సై వంశీకృష్ణ, సీసీస్ సబ్ ఇన్స్పెక్టర్ నాగరాజు,సిబ్బంది పాల్గొన్నారు.

## పంచాయతీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

### పంచాయతీ కార్మికుల ముందస్తు అరెస్ట్ శోచనీయం

**సూర్య జూలపల్లి**



తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని తలపెట్టిన చలో హైద్రాబాద్ కమిషనరేట్ కార్యక్రమానికి తరలి వెళ్లడానికి సిద్ధంగా ఉన్న మండలంలోని అన్ని గ్రామపంచాయతీల మల్టీ వర్కర్ల ను పోలీసులు శుక్రవారం ముందస్తు అరెస్ట్‌చేశారు.గత కొన్ని నెలలుగా న్యాయమైన డిమాండ్ లను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామని కార్మికులు వాపోయారు. ప్రతి నెల వేతనాలు రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.అర్హత ఉన్న వారిని జేపీవోగా ఉద్యోగం కల్పించాలని కోరారు.ఈ సందర్భంగా పంచాయతీ కార్మికులు మాట్లాడుతూ.. కార్మికుల ఉద్యోగ క్రమబద్ధీకరణ చేస్తానని ఇచ్చిన హామీని ఎట్లా మర్చిపోయావని సీఎం రేవంత్ రెడ్డిపై మండిపడ్డారు. మూడు నెలల నుంచి కార్మికులకు జీతాల్లేకుండా కడు పేదరికంలో బతుకుతున్నామని, కనీసం కుటుంబ అవసరాలు కూడా తీర్చుకోలేని స్థితిలో ఉన్నామని ఆవేదన వ్యక్తం చేశారు.కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనం18 వేల రూపాయలు ఇవ్వాలని, పెండింగ్లో ఉన్నవేతనాలు చెల్లించాలని, పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యంతో పాటు ఆరోగ్య కార్డులుఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్మికుల ముందస్తు అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరని ఇప్పటికైనా కార్మికుల పట్ల సానుభూతితో న్యాయమైన డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలన్నారు.

### ప్రమాదాలలో మరణించిన వ్యక్తుల వారసులకు

# విధ్యార్హతల ప్రకారం తగిన ఉద్యోగం కల్పించాలి

**- (ఏఐటియూసి) యూనియన్ తో 51వ నిర్మాణాత్మక సమీక్షా సమావేశం**

**- డైరెక్టర్(పా) గౌతమ్ పోట్రు**



**సూర్య, సెంటినరీ కాలనీ 04 :** సింగరేణి సంస్థలో ప్రమాదాలలో మరణించిన వ్యక్తుల వారసులకు విద్యార్హతల ప్రకారం తగిన ఉద్యోగం కల్పించాలని గుర్తింపు కార్మిక సంఘం (ఏఐటియూసి) రాష్ట్ర అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, జనరల్ సెక్రెటరీ కె. రాజ్ కుమార్ లు సింగరేణి డైరెక్టర్(పా) గౌతమ్ పోట్రు ను కోరారు. సింగరేణి సంస్థలో పనిచేసే కార్మికుల పలు సమస్యలపై డైరెక్టర్(పా) గౌతమ్ పోట్రు అధ్యక్షతన కొత్తగూడెం ఇల్లందు క్లబ్ నందు శుక్రవారం గుర్తింపు కార్మిక సంఘం (ఏఐటియూసి) రాష్ట్ర అధ్యక్షులు వాసిరెడ్డి సీతా రామయ్య, జనరల్ సెక్రెటరీ కె. రాజ్ కుమార్, అన్ని ఏరియాల నాయకులతో 51 వ నిర్మా ణాత్మక సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సంస్థ డైరెక్టర్ (పా) గౌతమ్ పోట్రు ఈ సమావేశాన్ని ఉద్దేశించి గుర్తింపు సంఘం నాయకులతో మాట్లాడుతూ సంస్థ అభివృద్ధిలో ఉత్పత్తి, ఉత్పాదకత లో కార్మిక సంఘాల పాత్ర చాలా కీలకమైనదని, సింగరేణి సంస్థ ఉత్పత్తి, ఉత్పాదకత లోనే కాకుండా ఉద్యోగుల సంక్షేమానికి కూడా ఎక్కువ ప్రాధాన్యతను ఇస్తుందని తెలిపారు. ఈ నిర్మాణాత్మక సమావేశం లో చర్చించిన అంశాల గురించి చర్చించారు. యాక్టింగ్ క్లర్కులను క్రమబద్ధీకరణ చేయాలని, సెక్యూరిటీ గార్డుల ఖాళీలను అంతర్గత అభ్యర్థులచే భర్తీ చేయాలని, పెండింగ్‌లో ఉన్న ఎన్ఓసి లను వెంటనే క్లియర్ చేయాలని, ఉద్యోగులు తక్కువ గ్రేడ్ నుండి ఉన్నత స్థాయి గ్రేడ్ కు మారినప్పుడు వారికి ప్రమోషన్ ఇంక్రిమెంట్లు ఇవ్వాలని, రాష్ట్ర లేబర్ ట్రిబ్యునల్‌లో పెండింగ్‌లో ఉన్న డ్రిల్ ఆపరేటర్ల కేడర్ స్కీమ్ కేసును (కేసు నెం. 109/2014) పరిష్కరించాలని, బొగ్గు ఉత్పత్తి ని సింగరేణి ఉద్యోగులు మాత్రమే నిర్వహించాలని, గని ప్రమాదాల్లో మరణించిన వ్యక్తుల వారసులకు సర్క్యులర్ నెం. CRP/PER/IR/S/554/2579, తేదీ. 11.12.2009 ప్రకారం వారికి గల విధ్యార్హతల ప్రకారం తగిన ఉద్యోగం కల్పించా లని, డిగ్రీ అర్హతలో ఎటువంటి వ్యత్యాసం లేకుండా చేర్చాలని, కుమారులు, కుమార్తెలతో సమానంగా, అల్లుడికి కూడా కారుణ్య నియమా కాన్ని సంవత్సరం లోపు దరఖాస్తు చేసుకొని పెండింగ్ కేసులను సత్వరం పరిష్కరించాలని తదితర డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. త్వరలో సానుకూలముగా నిర్ణయం తీసుకుం టామని డైరెక్టర్ (పా) గౌతమ్ తెలిపారు. ఈ సమావేశంలో యాజమాన్యం తరపున డైరెక్ట ర్(పా)గౌతమ్ పోట్రు, జిఎం( పర్సనల్, ఐఆర్ & పిఎం) కవితా నాయుడు, జిఎం(సిపిపి) ఏ.మనోహర్, జిఎం(ఫైనాన్స్) ఎం.సుబ్బా రావు, జిఎం(యూజి మైన్స్) వై. రఘు రామి రెడ్డి, జిఎం(పర్సనల్) వెల్ఫేర్ & సిఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్, హెచ్ఓడి(ఎంఎస్) బి.రవి, హెచ్ఓడి (సివిల్) డి.వెంకటేశ్వర్లు, డిజిఎం(హెచ్ఆర్డి) రఘు కుమార్, ఏజిఎం(పర్సనల్) జి.రాజేంద్ర ప్రసాద్, ఏజిఎం(ఎంఎస్) వెంకయ్య, డిజిఎం (పర్సనల్) లు కే.అజయ్ కుమార్, వైవిఎల్ వరప్రసాద్, బి.రాజగోపాల్, కేసా నారాయణ రావు, ముకుంద సత్యనారాయణ, మరియు ఇతర అధికారులు గుర్తింపు సంఘం తరపున (ఏఐటియుసి) అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారా మయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్, అదనపు ప్రధాన కార్యదర్శి మిర్యాల రంగయ్య, కేంద్ర ఉపాధ్యక్షులు వంగ వెంకట్, ఎండి.అక్బర్ అలీ, ఉప ప్రధాన కార్యదర్శులు కే.సారయ్య, వై.వి.రావు, కందికట్ల వీరభద్రం, ముస్కె సమ్మయ్య, బ్రాంచ్ సెక్రటరీ వై.రామ్ గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

## ఓసీపీ-1 నూతన మేనేజర్‌ను సన్మానించిన ఐఎన్టీయూసీ నాయకులు

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఆర్జీ-3 ఏరియా ఓసీపీ-1 ప్రాజెక్ట్ మేనేజర్‌గా నూతనం గా బాధ్యతలు స్వీక రించిన మేనేజర్ రావుల పాపయ్య ని ఐఎన్టీయూసీ కేంద్ర కమిటీ కార్యదర్శి గడ్డం తిరుపతి యాదవ్ ఆధ్వర్యంలో మర్యాద పూర్వకంగా స్వాగతించి శుభాకాంక్షలు తెలుపుతూ కాటన్ టవల్ తో ఘనంగా సన్మానించారు. ఆర్జీ-2 డివిజన్ ఓసీపీ-3 ఉపరితల గని రక్షణాధికారి గా పనిచేస్తూ పదోన్నతితో ఆర్జీ-3 ఓసీ-1 గని మేనేజరుగా విచ్చేసిన రావుల పాపయ్యను కలిసిన ఐఎన్టీయూ సీ యూనియన్ నాయకులు మాట్లాడుతూ పారదర్శకతతో, సహకార ధోరణి తో కార్మికుల సమస్యల పరిష్కరించడానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ ఆఫీసర్ జంగేటి రాజశేఖర్, ఆర్జీ-3 ఏరియా ఉపా ధ్యక్షులు కోట రవీందర్ రెడ్డి, గని పిట్ కార్యదర్శి వెంకటస్వామి, నాయకులు జక్కుల దామోదర్ రావు, సాంబయ్య, సదానందం, శైలజ పాల్గొన్నారు.

## విధులలో చేరిన ప్రాజెక్ట్ ఆఫీసర్ దుర్శెట్టి రమేష్

**సూర్య, సెంటినరీ కాలనీ**




సింగరేణి సంస్థ ఆర్జీ-1 డివిజన్ జీడీకే ఓసీపీ-5 ప్రాజెక్ట్ ఆఫీసర్ దుర్శెట్టి రమేష్ శుక్రవారం విధు లలో చేరారు. ఈ సందర్భంగా ఓసీపీ-5 అధికారులు ఆయనకు స్వాగతం పలికి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ అనిల్ గబాలే, సీఎంఓఏఐ సింగరేణి సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్, సేఫ్టీ ఆఫీసర్ పొనుగోటి శ్రీనివాస్, ప్రాజెక్ట్ ఇంజనీర్ పి.రమేష్, సిఎంఓఏఐ ఆర్జీ-1 వైస్ ప్రెసిడెంట్ పెరుమాళ్ళ శ్రీనివాస్, అధికారులు గంధం రాములు, దీటి చంద్రమౌళి, రవీందర్, మహేష్, వెల్ఫేర్ ఆఫీసర్, దాసరి నాగరాజు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణి...

**- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భూత శ్రీనివాస్**

**సూర్య వీర్నపల్లి**



వీర్నపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భూత శ్రీనివాస్ ఆధ్వర్యం లో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు ల పంపిణీ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. లబ్ధిదారులైనటువంటి విజయకు 34.000,అన్నారం రాజేశంకు 60.000, అన్నారం జనార్దన్‌కు 25.000,మొగులోజి పుష్పలతకు 6,0000 చెక్కులను పార్టీ కార్యకర్తలతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భూత శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభు త్వం విద్యా వైద్య రంగానికి పెద్దపీట వేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు జోగుల కాంతయ్య, దేశరాజు కుమార్, ఏఎంసీ వైస్ చైర్మన్ లక్ష్మణ్ గ్రామ శాఖ అధ్యక్షుడు చంద్రమౌళి, దార్ల తిరుపతి, గుమ్మడి రాజేష్, మల్లారం దేవయ్య,పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగ విరమణ అనంతరం శేష జీవితం ఆయురారోగ్యాలతో గడపాలి

**- జిఎంలు నరేంద్ర, కొలిపాక**

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఉద్యోగ విరమణ అనంతరం శేష జీవితం ఆయురారో గ్యాలతో గడపాలని రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకర రావు, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావులు అన్నారు. శుక్రవారం జీఎం కార్యాల యంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమంలో భాగంగా ఈ నెలాఖరున ఉద్యోగ విరమణ పొందుతున్న కార్పొరేట్ రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ విభాగం జనరల్ మేనేజర్ ఆర్.నారా యణ రావును రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధా కర రావు, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వ రరావు ఏరియాలోని వివిధ గనులు, విభాగాధిపతులతో కలిసి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నారాయణరావు సింగ రేణి సంస్థలో సుమారు 42 సంవత్సరాలకు పైగా వివిధ ఏరియాలలో, వివిధ గనులు, విభాగాలలో, వివిధ హెూదాలలో విధేయతతో, అంకితభావంతో అందిం చిన సేవలు అందరికీ ఆదర్శమన్నారు. భూగర్భ, ఉపరితల గనుల్లో మైనింగ్ విభాగంలో పలు సంస్కరణలు చేపట్టి ఉన్నతాధికారుల మన్ననలు పొందారన్నారు.

## ఆర్జీ-2 లో క్వార్టర్ల కౌన్సిలింగ్

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఆర్జీ-2 ఏరియా 8వ కాలనీలోని సిఇఆర్ క్లబ్ నందు ఆర్జీ-2 ఏరియా, జీడీకే-11 ఇంక్లైన్, ఓసీపీ-1 ఉద్యోగులలో ఇంతవ రకు క్వార్టర్ లేని ఉద్యోగులకు, చేంజ్ ఆఫ్ క్వార్టర్స్ కౌన్సిలిం గ్ ఎస్ఓటు జీఎం ఏం.రాముడు క్వార్టర్స్ కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ కౌన్సిలింగ్ లో 540 క్వార్టర్లకు గాను 200 మంది ఉద్యోగులు దరఖాస్తు చేసుకోగా కౌన్సిలింగ్ కి 105 మంది హాజరైనారు. అందులో 69 మంది ఉద్యోగులు క్వార్టర్లను తీసుకున్నారు. ఈ క్వార్టర్స్ కౌన్సిలింగ్ సింగరేణి లో ఎక్కడ లేని విధంగా కంప్యూటరైజ్డ్ ద్వారా ఉద్యోగులు ఎంపిక చేసుకున్న క్వార్టర్ ను కంప్యూటర్ లో చూసి ఎంపిక చేసుకుని అక్కడే అలాట్మెంట్ లెటర్ ఇచ్చే విధంగా చేయడం జరిగిందని ఎస్ఓటు జీఎం ఏం.రాముడు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ జిగురు రవీం దర్, డిజిఎం (పర్సనల్) & అధికార ప్రతినిధి అరవింద్ రావ్, ఇఇ సివిల్ ప్రతాపగిరి రాజు, డివైపిఎం వేణుగోపాల్, సంక్షేమాధికారులు అజీజ్, నరేష్, ఏరియా సెక్యూరిటి అధికారి షరీఫ్ మహమ్మద్, క్వార్టర్ సెక్షన్ ఇంచార్జ్ క్లర్క్ మమత, స్పోర్ట్స్ సూపర్వైజర్ నరేందర్ రెడ్డి, సమత, తదిత రులు పాల్గొన్నారు.

## మత్తు పదార్థాలతో ఆరోగ్యం, జీవితం నాశనం

**- డాక్టర్ కూరపాటి రమేష్**

**సూర్య, హుజురాబాద్**




నేటి యువత మత్తు పదార్థాలకు వ్యసనాలకు దూరంగా ఉండాలని, మత్తు కు బానిసైతే ఆరోగ్యంతో పాటు జీవి తం కూడా నాశనం అవుతుందని డాక్టర్ కూరపాటి రమేష్ అన్నారు. కూరపాటి హాస్పిటల్, హుజురాబాద్ జమ్మికుంట ఐఎంఏ ల ఆధ్వర్యంలో అంతర్జాతీయ మత్తుపదార్థాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని ర్యాలీ నిర్వహించారు. అనంతరం పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవితాలను నాశనం చేసే మత్తు పదార్థాలకు యువత బానిస కారాదని, వాటికి దూరంగా ఉండాలని అన్నారు. మత్తు పదార్థాల వాడకాన్ని వ్యతిరేకంగా మనం అందరం ఒకవైపు నిలబడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ సుధాకర్, డాక్టర్ పి. శ్రీకాంత్ రెడ్డి, డాక్టర్ రామలింగారెడ్డి, డాక్టర్ విద్యాసాగర్, డాక్టర్ సురేష్, కూరపాటి హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## డెంగ్యూ, మలేరియా లపై అవగాహన అవసరం

**- డాక్టర్ చందు**

**సూర్య, హుజురాబాద్**



ప్రజల ఆరోగ్యంపై ప్రభావం చూపే డెంగ్యూ, మలేరియా వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన అవసరమని హుజురాబాద్ డిప్యూటి డిఎం, హెచ్ ఓ డాక్టర్ చందు అన్నా రు. శుక్రవారం హుజురాబాద్ మండలం చెల్పూర్ లో డ్రై డే ఫ్రైడే కార్యక్ర మంలో భాగంగా ఆకస్మికంగా చెల్పూర్ పి.హెచ్.సి ని ఆయన సందర్శిం చారు. అనంతరం గ్రామంలోని పలు వీధుల్లో పర్యటించి వారికి వ్యాధుల వ్యాప్తి గురించి వివరించారు. పలు గృహాలను సందర్శించి నిర్లక్ష్యంగా ఇంటి ఆవరణలో వదిలేసిన టైర్లను, కొబ్బరి చిప్పలను వాటిలో నిలువ ఉన్న నీటిని, పెరుగుతున్న దోమల లార్వాలను గృహాలకు సంబంధించిన యజమానులకు చూపించి అటువంటి నీటిని పార వేయించి కొబ్బరి చిప్పలను, టైర్లను తీసి పారవేశారు. నీరు నిల్వ ఉండడం వల్ల వచ్చే వ్యాధుల గురించి వాటి వలన నష్టాల గురించి ప్రజలకు వివరించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పి.హెచ్.సి వైద్యాధికారి డాక్టర్ మధు, జిల్లా హెల్త్ ఎడ్యుకేటర్ పంజాల ప్రతాప, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.